ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 266, పేజీలు : 10+4 వెల : 6.50


**నేడు, రేపు ఢిల్లీలో హోంమంత్రుల సదస్సు** 5లో

**ఉక్రెయిన్ డర్టీ బాంబు ప్రయోగంపై రష్యా కలవరం**

# కుప్పం, టెక్కలిలోనూ పాగా!



## కలిసికట్టుగా మనం పనిచేస్తే నూరు శాతం అసెంబ్లీ సీట్లు సాధిస్తాం

## వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు లక్ష్యంగా సాగుతున్నాం: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవ్వరెన్ని కుట్రలు చేసినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో మనం విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.టెక్కలి నియోజకవర్గంలోను మనం గెలుస్తామని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175స్థానాలను గెలుపు లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. టిడిపి ప్రాతినిధ్యంలో వున్న 18 అసెంబ్లీ నియోజకవర్గాలపై పార్టీ పట్టుసాధించడానికి వీలుగా ఆయా నియోజకవర్గాల కార్యకర్తలను సిఎం జగన్ క్రీయాశీలకం చేస్తున్నారు.అందులో భాగంగా బుధవారం కుప్పం, అద్దంకి, టెక్కలి నియోజకవర్గాల నేతలు,కార్యకర్తలతో సిఎం జగన్ ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో కుప్పం, టెక్కలి నియోజకవర్గాల్లో విజయం సాధించాలన్నారు. ఇప్పటి నుంచే ఆయా నియోజక వర్గాల్లో వ్యూహాలు అమలు చేయాలని సూచించారు.మరో 18 నెలల్లో రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటి నుంచి అడుగులు కరెక్ట్‌గా పడితేనే, మనం క్లీన్ స్వీప్ చేయగలుగుతామన్నారు. చాలా నియోజక వర్గాలకు సంబంధించిన ఇలాంటి సమీక్ష సమావేశాలు జరుగుతుంటాయన్నారు. గతానికి భిన్నంగా పరిపాలన కొనసాగుతుందన్నారు.మంచి చేసామని సగర్వంగా తలెత్తుకునేలా మన పరిపాలన జరుగుతోందని తెలిపారు.ఒక్క టెక్కలి నియోజక వర్గంలోనే మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో అక్షరాల రూ.1026 కోట్లను గడపగడపకు చేర్చగలిగామన్నారు. ఎవరెవరికి ఇచ్చామో, ఆధార్ కార్డు వివరాలతో సహా అక్కచెల్లెమ్మలకు పేరుతో సహా చెప్పగలిగేలా ప్రతి ఇంటికి చేర్చామన్నారు. అవినీతి లేకుండా, పక్షపాతం లేకుండా, ఎవ్వరు మిస్ కాకుండా, సంతృప్త స్థాయిలో,ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ద్వారా ప్రతి రెండు వేల జనభాకు ఒక సచివాలయం ద్వారా వీటిని చేర్చామన్నారు. అర్హత ఉన్న వారికి మిస్ కాకూడదనే తపన, తాపత్రయంతో అడుగులు వేసామన్నారు.

గతానికిభిన్నంగా ప్రతి కుటుం బానికి తమ ప్రభుత్వం మేలు చేసిందన్నారు.ఇలాంటి అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో మనం ఎందుకు విజయం సాధించలేమని జగన్ ప్రశ్నించారు.ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకోగలిగితే, 87శాతం ఇళ్లకు మంచిచేసామన్నారు. ప్రతిగ్రామంలో ఇంగ్లీషు, మీడియం స్కూళ్లు, ≫2



బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున్ ఖర్గేను అభినందిస్తున్న పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. చిత్రంలో సోనియాగాంధీ ఉన్నారు.

## కాంగ్రెస్ సారథి
# ఇక ఖర్గే

### సోనియా నుంచి బాధ్యతలు స్వీకరణ

ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు సాగనివ్వబోమన్న ఖర్గే

47 మందితో పార్టీ స్టీరింగ్ కమిటి

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడుగా మల్లికాదర్జున్ ఖర్గే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ అధ్యక్షురాలుగా వ్యవహరించిన సోనియా గాంధీనుంచి ఆయన లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్లు, పార్టీ ముఖ్యుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఎన్నికలఅధికారి మధుసూధన్ మిస్త్రీ ఖర్గే ఎన్నికైనట్లుగా ధృవీకరణ పత్రం ≫2

## డిసెంబర్ చివరికి
# టిడ్కో ఇళ్లు

### మొదటివిడతలో 1,10,672 మందికి రెడీ

### ఇప్పటికే 40 వేలు పైగా అప్పగింత: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్దిదారులకు టిడ్కో ఇళ్ల అప్పగిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇప్పటికే 40,576 మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్లను అప్పగించినట్లు వివరించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్లను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు, మొదటి విడతలో ఇళ్లనుఅందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలన్నారు. టిడ్కో ఇళ్లను పట్టించుకోక పోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు.అందువలన ఏరకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణశాఖ, టిడ్కో ఇళ్లు,జగనన్న కాలనీపై అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో గృహనిర్మాణం కోసం రూ.5,005కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగనన్న కాలనీలకు సంబంధించి ఇంకా ఎక్కడైనా అవసరాలు ఉంటే అవి సమకూరుస్తున్నామని అధికారులు సిఎం జగన్‌తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణపనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్త మవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24లక్షల ఇళ్ల నిర్మాణం ≫2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు దుర్మరణం

### ఒకరు కడియపులంక, ఇద్దరు తెలంగాణ వాసులు



మృతిచెందిన యువకుడు (ఫైల్)

**కడియం, అక్టోబరు 26, ప్రభాతవార్త :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ముగ్గురు మృతి చెందారు. వారిలో ఒకరు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన సాయి, వరంగల్‌కు చెందిన పావని, హైదరాబాద్‌వాసి ప్రేమ్‌కుమార్ రెడ్డిలు ఉన్నారు. అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో మినీ వ్యాను, ట్రక్కు ఢీకొన్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మినీ వ్యానులో ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు మృతి చెందారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం కడియపులంక గ్రామానికి చెందిన నర్సరీ రైతు పాటంశెట్టి శ్రీనివాస్ కుమారుడు సాయినర్సింహా (23) అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో స్నేహితులు అందరూ కలిసి మినీ వ్యాన్‌లో ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారు జాము కావడంతో దట్టమైన పొగమంచు కారణంగా ట్రక్కును ఢీకొన్నారు. ఈప్రమాదంలో నర్సింహాతో పాటు వరంగల్‌కు చెందిన పావని అనే యువతి, హైదరాబాద్‌కు చెందిన ప్రేమ్ కుమార్‌రెడ్డిలు మృతి చెందారు. మిగిలిన ఐదుగురికి తీవ్రగా యాలుకావడంతో వారిని హుటాహుటిన ≫2

# బిసిలు రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

## ఆత్మీయ సమ్మేళనంలో విజయసాయి

**విజయవాడ, అక్టోబరు26, ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల జీవితాల్లో వెలుగులు నింపే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమని పలువురు మంత్రులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు.జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సిఎం జగన్ ఉద్దేశమన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు, ఐపాక్ సహకారంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బిసిలకు జనభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి సూచించినట్లు తెలిపారు.అప్పుడే బిసిలకు న్యాయం జరుతుందన్నారు.ఇది ఏపీలో అమలవుతుందన్నారు.జాతీయ స్థాయిలో బిసిలకు న్యాయం చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలతో పార్లమెంటులో పోరాడుతున్నామన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అంశాన్ని తాము తీవ్రంగానేతీసుకుని కేంద్రాన్ని ఒప్పించేప్రయత్నం సాగిస్తున్నా మన్నారు. బీసీలంటే బ్లాక్ బోను క్లాసెస్ అని సీఎం జగన్ అభిప్రాయమన్నారు.బీసీ సంఘం ఆతీయ అధ్యక్షుడు ఆర్,కృష్ణయ్య మాట్లాడుతూ .ఏపీ సీఎం జగన్ బిసిల అభ్యున్నతి పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిదన్నారు. దేశంలో బిసి ముఖ్యమంత్రులు సైతం బిసిల కోసం ఇన్ని పనులు చేయలేదన్నారు.56 కార్పోరేషన్లు తెచ్చి అందరికి గుర్తింపు ఇచ్చారన్నారు. జగన్ బిసిల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న విజయసాయిరెడ్డి

జగన్ వలనే దేశవ్యాప్తంగా బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు.జగన్ మాత్రమే బిసిల బిల్లు పెట్టించా రన్నారు. బిసిల మీద జగన్‌కి ఉన్న నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు. జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సీఎం జగన్ ఉద్దేశమన్నారు స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బిసిలను అక్కున ≫2



## సిఎంతో ఆర్జీవీ భేటీ

పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం 2లో






బుధవారం రాజస్థాన్‌లోని నాధ్వారాలోగల శ్రీనాథ్‌జీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఎంతో ఆర్జీవీ భేటీ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ సీఎం జగన్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.తాడేపల్లిలోని సిఎం వ్యక్తిగత కార్యాలయంలో దర్శకుడు వర్మ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే రాంగోపాల్ వర్మ పలు రాజకీయనేపథ్య చిత్రాలను నిర్మించారు. ఆయన తాజాగా సమకాలీన రాజకీయాంశాలు ఆధారంగా ఒక చలనచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం అందులో భాగంగానే వర్మ కొన్ని కీలకాంశాలను సిఎం జగన్ దృష్టిలోకి తీసుకుని వెళ్లినట్లు సమాచారం. ఇంచుమించు రాజకీయంగానూ, ఇతరత్రా అంశాల్లో రాష్ట్రంలో గుర్తింపు పొందిన వ్యక్తుల నేపథ్యంగా ఆయన చిత్రాలను నిర్మించారు. పరిటాల రవి, మద్దెలచెర్వు సూరి,వంగవీటి రాధా, రంగా, కొండాసురేఖ, మురళీ, లక్ష్మీస్ ఎన్టీఆర్, చంద్రబాబుపైన ఆయన రాజకీయచిత్రాలు నిర్మించారు. వీటిలో కొన్ని వివాదస్పదంగా మారాయి. అంతేకాకుండా సంచలనం సృష్టించిన కొన్ని ఘటనలను ఆయన తెరకు ఎక్కించారు.మితిమీరిన శృంగారంతో కూడిన బి అండ్ సీ గ్రేడ్ సినిమాలను నిర్మించారు. ఆయన ఓటిటిలన్ని కొత్తగా నిర్మిస్తున్నారంటే దానిపై సుదీర్ఘ చర్చ జరగడం పరిపాటి. ఈ క్రమంలో వర్మ సీఎం జగన్‌ను కలవడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన ఏ అంశంపై చిత్రాన్ని నిర్మిస్తున్నారనే విషయం ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది.అయితే వర్మమాత్రం తాను సీఎంను కేవలంమర్యాదపూర్వకంగా కలిసినట్లువ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చలనచిత్ర రంగానికి చెందిన కొన్ని అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

≫ చేర్చుకున్న నేత సీఎం జగన్ అన్నారు.అనేక సంక్షేమ పథకాలను ఆయన అమలులోకి తీసుకుని వచ్చారన్నారు.డెహ్రాడూన్,చత్తీస్‌ఘఢ్, గుజరాత్‌లల్లో జరిగిన స్పీకర్ల మీటింగ్‌లోనూ సీఎం జగన్ గురించే చర్చ జరిగిందన్నారు.బీసిల కోసం అన్ని పథకాలను ఎలా అమలు చేస్తున్నారని మిగతా రాష్ట్రాల వారు తనను అడిగారన్నారు.దేశంలో ఒక ట్రెండ్‌ను సీఎం జగన్ సెట్ చేసారన్నారు.అలాంటి వ్యక్తికి మనం ఎప్పుడూ అండగా ఉండాలన్నారు.ఆయన వలనే మన పిల్లల భవిష్యత్తు తరాల బాగుంటాయన్నారు.జగన్‌కి వ్యతిరేకంగా ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా,బీసీలంతా జగన్‌తోనే పొత్తు పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిసి మంత్రులు బొత్స సత్యనారాయణ,సీదిరి అప్పలరాజు,జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్,చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలు మాట్లాడుతూ ఏలూరులో నిర్వహించిన బిసి గర్జనతో సభలో ఎపిరాజకీయ ముఖచిత్రం మారిపోయిందన్నారు. టిడిపి హయంలో బిసిలను బానిసలుగా వాడుకున్నారని ఆరోపించారు. సిఎం జగన్ బిసిలను మన రాష్ట్రాభ్యున్నతి దోహదం చేసే వెన్నుమూక తరగతులుగా భావిస్తున్నారన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో బిసిల పరిస్థితిని మార్చారన్నారు. బిసిలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 136 బిసి కులాలున్నాయని సిఎం జగన్ గుర్తించి వారికి అన్ని విధాలూ న్యాయం చేస్తున్నారన్నారు.

# ఇక ఖర్గే

≫ కూడా ఆయనకు అందచేసారు. 24 ఏళ్లతర్వాత గాంధీ కుటుంబేతర నేత పార్టీ అధ్యక్ష పగ్గాలుచేపట్టారు. ఆయనపై పోటీచేసి ఓటమి పాలయిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్‌కూడా ఖర్గేకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ క్షణాలు ఎంతో ఉద్వేగభరితమైనవని పార్టీలోని అన్ని వర్గాలకు ఎంతో రుణపడి ఉన్నానని అన్నారు. ఒక కార్మికుడి కుమారుడు సాధారణ పార్టీ కార్యకర్తగాపనిచేసిన తాను ఇప్పుడు పార్టీకి అధ్యక్షుడిగా బాధ్యతలుచేపట్టానని ఖర్గే పేర్కొన్నారు. ఇది ఎంతో క్లిష్టమైన సమయం అని తాను తెలుసునని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నంచేసే కుట్రలు జరుగుతున్నాయని ఖర్గే ఆరోపించారు. అబద్ధాలు, విద్వేషం, మతపరమైన కుట్రలను పార్టీ కూకటివేళ్లతో పెకలించి వేసేందుకు కృషిచేస్తుందని ఈ వ్యవస్థను కట్టడిచేసే కృషిచేస్తామని ఖర్గే అన్నారు. రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రతో పార్టీ కేడర్ లక్షలాదిగా తరలివస్తున్నారని ఆయన అన్నారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారు. 50శాతం పార్టీ పదవులన్నింటినీ 50ఏళ్లలోపు యువతకే ఇస్తామని సంస్థాగత ఖాళీలను తక్షణమే భర్తీచేస్తామన్నారు. అలాగే రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా రాష్ట్రాల్లో ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుత నవీనభారతంలో నిరుద్యోగ యువతకు ఉపాధిలేదని, రైతులందరిని జీవచ్ఛవాలకింద తొక్కేస్తున్నారని, మహిళలపై అరాచకాలుపెరిగిపోయాయని ఆయన ధ్వజమెత్తారు. ధరల పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కళ్లుమూసుకుని అధికార పక్షం కొనసాగుతుందని ఆయన ధ్వజమెత్తారు. కొందరు పెట్టుబడిదారులకే ఈప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రస్తుత నవీనభారతవనిలో ఆకలివ్యథలు పెరుగుతున్నాయని, విద్యపై వ్యయం భారీగాపెరిగిందని, వాతావరణ కాలుష్యం మితిమీరిపోయిందన్నారు. ప్రభుత్వం నిద్రపోతోందని, కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్; సిబిఐలు మాత్రం 24 గంటలు పనిచేస్తూ ప్రతిపక్షాన్ని తొక్కేసేందుకు పనిచేస్తున్నాయన్నారు. దళితులు, మైనార్టీలను మోసంచేస్తున్నారని, వారికున్న అవకాశాలన్నీ లాగేసుకుంటున్నారన్నారు. గాడ్సేను దేశభక్తుడుగాను, మహాత్మను దేశద్రోహిగాను అభివర్ణిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని మార్చి సంఘ్‌పరివార్‌రాజ్యాంగం అమలుకు కుట్రలుజరుగుతోందని ఎంతమాత్రం కొనసాగనీయబోమని ఖర్గే పేర్కొన్నారు. అంతకు ముందు ఖర్గే రాజ్‌ఘాట్‌వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మాజీప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, మాజీ డిప్యూటీపిఎం జగ్జీవన్‌రామ్‌ల సమాధులను సందర్శించి నివాళులర్పించారు.

**కొత్త కాంగ్రెస్ చీఫ్ మొట్టమొదటి ఎంపిక**

కాంగ్రెస్ కొత్తచీఫ్ మల్లికార్జున్‌ఖర్గే పార్టీకి ప్రత్యేకించి ఒక స్టీరింగ్‌కమిటీనిఏర్పాటుచేసారు. మొత్తం 47 మంది సభ్యుల్ని నామినేటేచేసిన ఈ కమిటీలో పలువురు సీనియర్లున్నారు. మాజీప్రధాని మన్మోహన్‌సింగ్; మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కూడా ఈ కమిటీలో నియమించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలోనే ఈ స్టీరింగ్‌కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు. ఇకపై పార్టీలో అత్యున్నతస్థాయిలో నిర్ణాయక కమిటీగా ఈస్టీరింగ్‌కమిటీపనిచేస్తుంది. పార్టీ ప్లీనరీసమావేశాలు జరిగేంతవరకూ ఈ కమిటీ కొనసాగుతుందని అన్నారు. వచ్చే కాంగ్రెస్ సమావేశాల తర్వాతనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయమే వర్కింగ్ కమిటీ సభ్యులందరూ రాజీనామాలు చేసారు. కొత్త చీఫ్ ఎన్నిక కావడంతో కొత్తకమిటీలు ఏర్పాటుకు అనుగుణంగా రాజీనామాలుచేసారని తెలిపారు. వర్కింగ్‌కమిటీ సభ్యులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్చార్జిలు అందరూ రాజీనామాలుచేసినట్లు సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. వీరందరిని కూడా స్టీరింగ్‌కమిటీలో చేర్చినట్లు ఆయన తెలిపారు. సమిష్టి నాయకత్వమే పార్టీని ముందుకు నడిపిస్తుందని, అవసరమైతే సోనియా, రాహుల్ లనుకూడా సంప్రదించి పార్టీని ముందుకు నడిపిస్తామన్నారు. వారు దేశం కోసం ఎంతోసేవచేసారని, వారి సలహా పార్టీ శ్రేయస్సుకు మంచిదని అన్నారు. వారి సలహా మద్దతును పొందగలుగుతామన్నారు. అందుకు ఎలాంటి భేషజాలు అవసరం లేదని ఖర్గే అన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను అమలు చేస్తానని, పార్టీ పదవుల్లో 50శాతం 50 ఏళ్లలోపు వారితో భర్తీచేస్తామని అన్నారు. యువత, రైతులు, మహిళలు చిన్నవ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతామని ప్రకటించారు.



బుధవారం ఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద గాంధీజీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డబ్బు ఎర!

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నిన ఘటన వెలుగు చూసింది. మరో వారం రోజుల్లో మునుగోడు ఎన్నికలు జరగనున్న సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం రేపే అవకాశాలు వున్నాయి. అధికార పార్టీ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేం దుకు వంద కోట్ల రూపాయల డీల్ జరిగిందని తెలుస్తోంది. ఒక్కో ఎంఎల్ఎకు 25 కోట్ల రూపాయల నగదు ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన కొందరు ప్రయత్నించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శివార్లలోని మొయినాబాద్‌లో గల అజీజ్‌నగర్ వద్ద వున్న పీవీఆర్ ఫాం హౌస్‌పై సైబరాబాద్ పోలీసులు బుధవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించగా లెక్కలో లేని 15కోట్ల రూపాయల నగదు లభ్యమవగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఒక ప్రధాన పార్టీ ప్రయత్నిస్తుందని అధికార టిఆర్ఎస్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్రభారతి, సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందగోపాల్ పోలీసులకు పది కోట్ల రూపాయల నగదుతో దొరికపోయారు. టిఆర్ఎస్ ఎంఎల్ఎలు రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డిలతో రామచంద్ర భారతి, సింహ యాజులు, నందగోపాల్‌లు బేరసారాలు చేస్తున్న సమయంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల రాకతో ఎంఎల్ఎలతో పాటు వారితో మాట్లాడుతున్న ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోలీసుల దాడుల సమయంలో ఈ నగదు ఎక్కడిదనే దానిపై రామచంద్ర భారతి, సింహయాజులు, నందగోపాల్ సరైన సమాధానం చెప్పక పోవడంతో నగదును జప్తు చేయడంతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అమెరికా నుంచి సమాచారాన్ని కుటుంబసభ్యులకు అందించారు. సాయి నర్సింహా చెన్నయ్‌లోని హిందుస్థాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. క్యాంపస్ సెలక్షన్స్‌లో ద్వారా ఉద్యోగం లభించింది. అయితే ఎంఎస్ చేయాలన్న కోరికతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అమెరికాలో సీటు రావడంతో ఆగస్టు 5వ తేదీన అమెరికాకు వెళ్లాడు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు శ్రీనివాస్, సుశీలలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి సోదరి నందిని చెన్నయ్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన సిద్దిరెడ్డి ఐశ్వర్య కూడా ప్రమాదానికి గురైన వ్యానులోనే ఉండగా ఆమె స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**27-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
విదియ మ.01-38; విశాఖ మ.01-55
వర్జ్యం సా. 04-45 ల 07-17
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# టెక్కలిలోనూ పాగా

≫ గ్రామ సచివాలయాలు, విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా ఆదుకునే రైతు భరోసా కేంద్రాలు,విలేజీ క్లినిక్స్ కనిపిస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభమందన్నారు. వచ్చే ఉగాది నుంచి పూర్తి స్థాయిలో అమలువుందన్నారు.ఇలాంటి మార్పులు కనిపిస్తున్నప్పుడు ప్రతి కార్యకర్త,నాయకుడు కుడా 175కి 175 స్థానాలు ఎందుకు సాధించలేమన్నారు.ప్రతి గ్రామంలోను, నియోజకవర్గంలో కార్యకర్తలుగా.నాయకులుగా ఎవ్వరు చేసే వాళ్ల చేయాలన్నారు.టెక్కలి,కుప్పం నియోజకవర్గంలో కుడా మంచి విజయాలు నమోదు చేసామన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులు వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృషభం:** ప్రతికూలతలు ఎదురవుతాయి. సమయస్ఫూర్తితో పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. సాహితీ సభలకు హాజరు.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**తుల:** జీవిత భాగస్వామి ద్వారా స్థిరాస్తి కలిసొస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** భూమి తగాదాలు తీరి లబ్ధి పొందుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** సాహస కృత్యాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# డిసెంబర్ చివరికి టిడ్కో ఇళ్లు

≫ ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇళ్ల పట్టాల కోసం చేసిన ఖర్చుకాకుండా కేవలం నిర్మాణం కోసమే గడిచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3,600కోట్లు ఖర్చు చేసినట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,105 కోట్లు నిర్మాణాల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ల పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్య, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గతదారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిఎం జగన్ అన్నారు..ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు,కాలనీలంటే ఇళ్ళ సుమహంగా ఉండటం కాదన్నారు,అవసరాన్ని బట్టి వీటిని ఊళ్ళగా అభివృద్ధి చేయాలన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి ముమ్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందేదిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ.విలేజీ క్లినిక్,బస్‌బేలు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు.

ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటోమేటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ప్రతి గ్రామం.పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్దను చేపట్టాలన్నారు.ఎక్కడా మంచినీటి తలెత్తకూడదన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు,బీచ్ కారిడార్ ప్రాజెక్టు, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయా లన్నారు.నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు. విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధమన్నారు.విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సివుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖా మంత్రి మంత్రి జోగి రమేష్,పురపాలన పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్. ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ డి.దొర బాబు, సిఎస్ కె.విజయానంద్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ,సపీపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్,సీసీఎల్ ఎండీ ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే,గృహనిర్మాణ ఆర్థిక సంస్థ ఎండీ డాక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.39కోట్లు
మరణాలు-65.86 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 829
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 79
మృతులు -0

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 774396
2nd Prize Rs.7000/- 02128
3rd Prize Rs.3500/-
01423 09511 14523 18369 27656
59833 86099 97532 99409 99818
4th Prize Rs.200/-
0733 2026 2362 4491 5451 7004 7390
8990 9928 9938
5th Prize Rs.100/-
0071 0127 1386 3276 3481 8262 8450
8625 9287 9829
6th Prize Rs.50/-
0044 1912 3088 4076 5149 6608 8300
0471 1933 3102 4100 5263 6681 8417
0583 1982 3188 4162 5350 7393 8463
0759 2120 3319 4278 5421 7396 8614
0888 2297 3325 4286 5723 7594 8714
1111 2299 3350 4316 5754 7670 8941
1145 2337 3416 4389 6015 7728 9130
1294 2376 3465 4471 6191 7793 9724
1441 2566 3603 4537 6202 7832 9727
1489 2615 3701 4564 6251 7965 9880
1545 2625 3768 4615 6274 8107
1595 2641 3799 4795 6294 8115
1603 2652 3879 4807 6384 8175
1824 3004 3974 4952 6407 8194
1839 3037 4005 5043 6562 8249

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 435972
2nd Prize Rs.7000/- 41814
3rd Prize Rs.3500/-
04652 11951 20718 26950 33910
34784 45757 57225 59705 66858
4th Prize Rs.200/-
0028 1332 2194 2304 2360 4254 4679
6154 6859 7853
5th Prize Rs.100/-
0451 1364 3715 3904 4808 6008 7014
8184 8419 9167
6th Prize Rs.50/-
0328 1464 3009 5026 6389 8340 9516
0345 1473 3075 5038 6449 8348 9546
0348 1481 3242 5124 6519 8379 9608
0364 1506 3281 5203 6542 8455 9628
0455 1638 3350 5286 6547 8560 9647
0559 1956 3423 5323 6653 8604 9763
0702 2019 3478 5406 6905 8711 9782
0719 2423 3784 5532 7232 8721 9786
0826 2516 4371 5559 7243 8735 9835
0974 2561 4503 5679 7523 8794 9907
1015 2571 4567 5756 7659 8850
1253 2647 4803 6113 7769 8972
1344 2653 4901 6259 7819 9151
1366 2713 4961 6291 7832 9237
1380 2792 4986 6382 8182 9383

## ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 629638
2nd Prize Rs.7000/- 28695
3rd Prize Rs.3500/-
06248 24420 33285 36440 40578
42434 46241 46768 47879 71059
4th Prize Rs.200/-
0359 2305 2444 3882 4589 7486 8035
9277 9727 9784
5th Prize Rs.100/-
0778 2660 4108 4793 4828 5151 7090
7186 8464 8974
6th Prize Rs.50/-
0004 1210 2184 4482 6217 7916 9555
0044 1219 2270 4498 6251 8216 9557
0057 1221 2293 4742 6263 8409 9560
0167 1291 2323 4781 6443 8557 9573
0210 1472 2396 5109 6620 8671 9602
0376 1562 2461 5184 6786 8700 9618
0468 1577 2570 5384 6998 8764 9761
0502 1590 2788 5524 7150 8780 9926
0664 1627 2802 5539 7378 9048 9934
0842 1660 2821 5551 7414 9083 9996
1054 1735 2958 5788 7441 9104
1060 1935 2998 5969 7469 9169
1147 2000 3063 6032 7470 9251
1179 2039 3516 6061 7605 9353
1195 2076 4033 6152 7724 9391

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 164247
2nd Prize Rs.7000/- 13684
3rd Prize Rs.3500/-
07703 26041 33069 37045 39283
39759 44255 44623 55993 92623
4th Prize Rs.200/-
0324 0833 2352 3503 4300 5436 6797
7679 8551 9788
5th Prize Rs.100/-
0205 1871 1873 2348 2923 3168 4280
5081 6885 8932
6th Prize Rs.50/-
0079 1501 3003 4636 5898 7712 9005
0175 1538 3034 4641 6505 7811 9293
0240 1797 3073 4803 6519 7983 9319
0556 1841 3190 4849 6539 8089 9366
0643 1844 3407 4875 6674 8093 9395
0808 1860 3476 5252 6736 8110 9460
0916 1935 3689 5418 6737 8155 9530
0937 2184 3691 5541 6774 8182 9608
1021 2221 3705 5548 7241 8198 9642
1099 2245 4102 5559 7278 8302 9810
1163 2760 4149 5562 7479 8375
1177 2788 4199 5633 7483 8510
1197 2813 4467 5680 7506 8514
1319 2891 4495 5718 7529 8664
1366 2938 4562 5865 7585 8811

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 234784
2nd Prize Rs.7000/- 31441
3rd Prize Rs.3500/-
02228 05362 26702 34807 36529
49450 65481 83831 91175 98655
4th Prize Rs.200/-
0847 2400 3342 4143 4266 5261 6667
7304 7840 9493
5th Prize Rs.100/-
0032 0189 0914 5541 6439 8831 9114
9163 9746 9975
6th Prize Rs.50/-
0069 1469 3175 4884 5968 7186 8502
0316 1783 3344 4885 6322 7322 8979
0393 1809 3433 5016 6538 7421 8984
0439 1849 3704 5019 6557 7567 9241
0472 2028 3708 5203 6615 7585 9323
0535 2198 3932 5258 6674 7613 9649
0549 2252 3962 5322 6761 7627 9650
0597 2256 4211 5600 6977 7691 9651
0625 2436 4238 5608 6979 7812 9668
0694 2737 4335 5609 6981 7834 9939
0775 2881 4376 5660 7028 8232
0843 2927 4710 5742 7065 8289
0984 2964 4715 5884 7096 8290
0999 3101 4775 5940 7100 8407
1151 3174 4828 5954 7108 8458

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 856139
2nd Prize Rs.7000/- 05776
3rd Prize Rs.3500/-
28574 38639 43857 50466 52238
54878 55606 85449 92895 94033
4th Prize Rs.200/-
0021 0079 1081 3011 5167 5378 5855
6414 6688 8555
5th Prize Rs.100/-
2588 2999 3390 4506 5425 5843 6467
6678 7062 7645
6th Prize Rs.50/-
0216 1456 2631 4265 5761 7619 8804
0218 1494 2668 4292 5953 7765 8819
0422 1508 2763 4611 6357 7796 9005
0501 1524 3333 4688 6398 7827 9130
0621 1635 3338 4735 6404 7875 9146
0650 1694 3456 4763 6454 7878 9183
0728 1742 3480 4989 6520 7934 9534
0806 1796 3521 5008 6572 8043 9820
0839 1801 3763 5017 7084 8044 9941
0966 2030 3767 5022 7111 8179 9972
0998 2171 3866 5121 7331 8268
1112 2256 3998 5199 7382 8321
1131 2337 4049 5523 7426 8456
1169 2493 4057 5673 7477 8625
1409 2548 4175 5686 7525 8777

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 522946
2nd Prize Rs.7000/- 92582
3rd Prize Rs.3500/-
10395 18172 18821 52324 59140
63452 65316 67686 81931 97343
4th Prize Rs.200/-
1386 1740 2253 4058 4197 4960 5276
5897 6330 9411
5th Prize Rs.100/-
1798 1855 3864 4031 4148 5720 6205
6315 6483 6840
6th Prize Rs.50/-
0080 1610 3723 5109 6745 7672 9268
0082 1642 3726 5189 6951 8098 9387
0159 1840 3788 5190 6957 8178 9456
0198 1904 3806 5271 7028 8274 9531
0252 2111 3898 5568 7048 8298 9826
0284 2138 3952 5584 7182 8470 9841
0328 2208 4080 5695 7307 8538 9942
0352 2344 4124 5912 7412 8550 9950
0577 2516 4617 5994 7414 8775 9961
0623 2703 4688 6198 7493 8925 9976
0629 2756 4764 6219 7511 8940
0800 2918 4933 6446 7518 9185
0817 2979 4941 6454 7519 9186
1061 3203 5063 6475 7572 9235
1609 3336 5095 6573 7575 9252

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 229709
2nd Prize Rs.7000/- 84881
3rd Prize Rs.3500/-
13519 16498 21174 23017 30133
50266 62254 73560 80946 94853
4th Prize Rs.200/-
0237 0857 2280 2585 4263 4629 5158
5263 5781 8623
5th Prize Rs.100/-
1832 1970 2262 2752 5261 6310 6834
6997 7418 8963
6th Prize Rs.50/-
0079 1544 2852 5051 6020 6947 8614
0163 1644 2988 5089 6101 7230 8618
0374 1676 3102 5159 6187 7345 8794
0560 1862 3104 5211 6225 7383 8918
0722 1988 3464 5267 6288 7397 9209
0748 2113 3603 5268 6381 7785 9245
0844 2178 3613 5294 6621 7866 9286
0924 2183 3968 5443 6626 7867 9475
1109 2351 3992 5458 6734 7894 9492
1209 2457 4027 5506 6751 8007 9768
1271 2532 4284 5523 6813 8397
1285 2625 4389 5633 6820 8437
1287 2627 4473 5641 6869 8474
1466 2732 4539 5832 6890 8515
1508 2790 4543 5928 6940 8572

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 623219
2nd Prize Rs.7000/- 47514
3rd Prize Rs.3500/-
05322 16690 24969 28984 33884
50491 53983 75109 81780 91303
4th Prize Rs.200/-
0748 1401 2736 2937 3000 4606 5558
7086 8447 8468
5th Prize Rs.100/-
0744 1323 1967 2484 4367 5346 6447
6484 8261 8531
6th Prize Rs.50/-
0026 1264 2902 4358 6038 7436 9422
0164 1322 3170 4390 6083 7540 9446
0395 1464 3201 4413 6286 7934 9667
0400 1591 3510 4544 6299 7935 9769
0449 1696 3565 4675 6434 8236 9893
0478 1758 3656 4734 6457 8500 9895
0496 1840 3741 4995 6605 8627 9925
0512 2175 3746 5011 6668 8677 9927
0696 2475 3786 5056 6720 8686 9933
0731 2566 3855 5429 6736 8810 9980
0887 2632 3925 5482 6813 9010
0993 2633 3944 5601 6868 9026
0994 2709 4085 5664 6873 9038
1099 2808 4112 5845 6876 9057
1183 2876 4288 6034 7402 9218

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 958172
2nd Prize Rs.7000/- 36835
3rd Prize Rs.3500/-
08501 08586 20915 37024 46092
58322 70433 81602 83431 93777
4th Prize Rs.200/-
0486 4585 6575 6709 6720 7010 7402
7730 9169 9528
5th Prize Rs.100/-
0391 0928 1804 1924 2245 5041 6275
7969 8213 9013
6th Prize Rs.50/-
0150 0941 2390 4352 5767 7512 9372
0195 0976 2414 4353 5780 7670 9388
0264 1120 2556 4402 5939 7695 9486
0378 1153 2625 4404 6399 7996 9607
0442 1176 2970 4434 6462 8022 9628
0534 1230 2985 4438 6618 8204 9697
0585 1438 3016 4493 6679 8216 9710
0606 1441 3247 4836 6827 8221 9740
0679 1527 3291 5031 6980 8245 9963
0712 1693 3551 5243 6981 8547 9966
0852 1717 3610 5334 7029 8584
0877 1944 3711 5388 7248 8636
0888 1947 3744 5711 7337 8694
0923 2251 3767 5727 7453 8770
0935 2321 4278 5755 7481 8918

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 843613
2nd Prize Rs.7000/- 54601
3rd Prize Rs.3500/-
19435 21334 32506 43206 54128
54977 65816 76721 87638 98540
4th Prize Rs.200/-
0067 2882 3425 3836 4831 6202 8901
8945 9225 9580
5th Prize Rs.100/-
0635 1038 1105 1338 4459 4483 7120
7256 7754 9081
6th Prize Rs.50/-
0124 1898 3671 5057 5922 7328 8906
0135 2097 3722 5076 6089 7383 8959
0289 2334 3749 5084 6125 7400 8991
0427 2535 3869 5089 6183 7616 9131
0432 2536 3932 5115 6287 7752 9150
0440 2620 3948 5132 6568 7783 9174
0462 2638 4181 5247 6587 7804 9222
0657 2712 4231 5313 6635 7991 9290
0894 2798 4287 5315 6852 8469 9390
0912 2859 4289 5316 6888 8509 9940
1030 2948 4572 5338 6899 8539
1115 3118 4574 5580 6991 8645
1616 3394 4718 5712 7140 8737
1664 3514 4802 5761 7148 8751
1832 3516 5044 5905 7293 8899

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 218940
2nd Prize Rs.7000/- 31371
3rd Prize Rs.3500/-
18576 29617 31714 42960 53160
64342 64829 75263 86319 97927
4th Prize Rs.200/-
0608 2352 3348 4308 5224 5230 5818
9313 9377 9689
5th Prize Rs.100/-
0882 1738 2470 3388 3661 4122 4673
5576 5781 9789
6th Prize Rs.50/-
0039 2001 3025 4948 6301 7379 9342
0645 2034 3108 5082 6445 7481 9394
0670 2070 3268 5131 6454 7552 9490
0688 2106 3392 5144 6492 7764 9512
0736 2169 3458 5313 6609 7849 9614
0865 2224 3606 5365 6685 8016 9696
0937 2243 3671 5381 6712 8043 9766
1149 2268 4220 5457 6727 8061 9819
1193 2295 4500 5480 6744 8177 9839
1616 2367 4505 5572 6782 8729 9944
1697 2491 4517 5898 6816 9058
1729 2691 4521 5954 6878 9068
1742 2703 4630 6003 6886 9105
1904 2708 4721 6006 6971 9300
1995 2958 4806 6192 7372 9314

# కాన్పు చేశారు..కాటన్ మరిచారు

## బాధిత మహిళకు రాయవెల్లూరు సిఎంసి రూ. 15 లక్షలు చెల్లించాలంటూ తీర్పు


జింకారెడ్డి శేఖర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ఓ వైద్యుడి నిర్లక్ష్యంపై బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ సంచలన తీర్పునిచ్చారు. ఒరోగిపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంటూ...ఈ నేపధ్యంలో బాధిత మహిళకు రూ. 15 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ తమిళనాడు రాష్ట్రంలోని రాయవేలూరులోని క్రిస్టియన్ మెడికల్కాలేజ్ (సీఎంసీ) యాజమాన్యాన్ని ఆదేశించారు. వివరాల్లోకి వెలితే జిల్లాలోని ఏఎస్పేటకు చెందిన ఫాతీమ్ భార్య షేక్రశీలభాను కాన్పుకోసం సిఎంసిలో అడ్మిట్ అయింది.

ఆడబిడ్డను ప్రస వించిన రసీలను 2015 డిసెంబరు 3న హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత ఆమెకు కడుపునొప్పి రావడం ఆ నొప్పి తీవ్రం కావడం జరిగింది. సుమారు రెండేళ్ళపాటు రసీల హైదరాబాద్, విజయవాడ, రాయవేలూరు తదితర ప్రాంతాల్లోని తొమ్మిది ఆసుపత్రులు తిరిగి చికిత్స పొందినా ఫలితం లేకుండా పోయింది. చివరకు 2017 జూన్ 17న నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు పరీక్షించి రశీలభాను కడుపులో 18-17 సెంటీమీ టర్ల పరిమాణంగల దూది (కాటన్) ఉందని నిర్ధా రణ అయింది. కిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆమె కడుపులోని కాటన్ను తొలగించారు. తనకు జరిగిన ఈ అన్యాయంపై రశీలభాను 2017 నవం బరు 30న వినియోగదారుల ఫోరమ్ను ఆశ్రయించారు.

**కనువిప్పు కలిగేలా తీర్పు**

కేసు విచారణలో భాగంగా ఓ అడ్వకేట్ కమీషన్ను నియమించడం..అడ్వకేట్ కమీషన్ కిమ్స్ వైద్యులైన డాక్టర్ వంశీకృష్ణను విచారించడం జరిగింది. రశీలభాను కడుపులో దూది వున్న విషయం వాస్తవమేనని పేర్కొన్న ఆయన తాను శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. దీనితోపాటు రశీలభాను కాన్పుకు సంబంధించి సీఎంసీ స్పాంజ్ అకౌంట్రికార్డును వినియోగదారుల కమీషన్ పరిగణలోకి తీసుకుంది. శస్త్రచికిత్సకు 6 కాటన్ స్పాంజ్లు వినియోగించినట్లు స్పాంజ్ అకౌంట్ రికార్డులో నమోదైంది. అందులో ఒక కాటన్ స్పాంజ్ను రశీలభాను కడుపులో వదిలేసి కుట్లు వేశారు.

రికార్డులో నమోదుచేసిన 6 సంఖ్యను కొట్టివేసి 5గా చేతితో వ్రాయడం కమీషన్ గుర్తించింది. వాదప్రతివాదాలు విన్న తర్వాత వివిధ ఆసుపత్రులలో పొందిన చికిత్సకు.. శారీరిక.. మానసిక వేదనకు గురైన రశీలభానుకు రూ. 15 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని నెల్లూరు వినియోగదారుల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ తీర్పునివ్వడం గమనార్హం. 45 రోజుల్లో ఈ పరిహారం చెల్లించక పోతే తీర్పు వెలువడ్డ రోజు నుండి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆయన ఆదేశించారు.



# శ్రీవారి ఆలయంలో నవంబరు 1న పుష్పయాగం

**తిరుమల,అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నవంబర్ 1వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఆగమోక్తంగా పుష్పయాగం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి.

ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ నేపధ్యంలో నవంబర్ 1న శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణానక్షత్రం వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. ఆ రోజు ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.

## ధ్యానారామంలో నెలరోజులు
# రుద్రాభిషేకాలు



**తిరుమల, అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆవరణలోని ధ్యానారామంలో రుద్రాభిషేకం మొదలుపెట్టారు. తొలిరోజు బుధవారం ఉదయం ఈ రుద్రాభిషేకం వేడుకగా జరిగింది. ఉమామహేశ్వరస్వామివారికి, బృహదీశ్వరస్వామివారికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీకమాసం ముగిసేవరకు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు జరిగే రుద్రాభిషేకాన్ని ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి తదితరపదకొండు ద్రవ్యాలతో పదకొండు సార్లు రుద్రం, నమకచమక మంత్ర సహితంగా అభిషేకించారు.

# విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

## రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి


సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని నేలటూరు ఏపిజెన్‌కో ధర్మల్‌పవర్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్, పైలాన్, బహిరంగసభావేదికలను ఆయన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఏపిజెన్‌కో ఎండీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్‌స్టేషన్ మూడవయూనిట్‌కు స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా నేడు ఆయన తనయుడైన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణామమన్నారు.

రాష్ట్రంలో అన్నదాతలకు పగటిపూట 9 గంటలపాటు విద్యుత్ అందిస్తున్నామన్న మంత్రి విద్యుత్‌రంగంలో తమ ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రాజెక్టుల వల్ల ఖర్చుతో మనకు అవసరమైన విద్యుత్‌ను మనమే ఉత్పత్తి చేసుకొనే అవకాశం కలుగుతోందన్నారు. గురువారం ఏపిజెన్‌కో మూడవయూనిట్‌ను.. వచ్చే ఫిబ్రవరిలో విజయవాడ వద్దగల నార్ల తాతారావు ధర్మల్‌పవర్‌స్టేషన్‌లో ఏడవ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ రెండు యూనిట్ల ఏర్పాటుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత పూర్తిగా తగ్గిపోయి ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించే వీలు కలుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, ఏపిజెన్‌కో డైరక్టర్ చంద్రశేఖర్‌రాజు, చీఫ్ ఇంజనీర్ నాగరాజు, నెల్లూరు ఆర్డిలో మలోలాతోపాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు, జెన్‌కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ధాన్యం కొనుగోలుకు
# 13.50 లక్షలు గోనెసంచులు సేకరణ
## జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకు 13.50 లక్షల గోనెల సంచులను సేకరణ చేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి రైతు బరోసా కేంద్రంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నిబందనలు, యాప్‌లో అప్‌లోడ్ చేసే పద్దతులుపై రైతు సహాయకులు (వలంటీర్లు), టెక్నికల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం డియం గణేష్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 56 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి 172 మంది రైతు సహాయకులు, 56 మంది టెక్నీషియన్లు పనిచేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూర్పుగోదావరి, కాకినాడ, కొనసీమ జిల్లాలో గల రైస్‌మిల్లులకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిసిసి వద్ద ఉన్న 2 లక్షల గోనెసంచులను కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, రంపచోడవరం ఏయస్‌ఓ శ్రీహరి, డి.యస్.ఓ ఆర్.శివప్రసాద్,జెడ్డంగి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్, వై.అనూష పాల్గొన్నారు.

# అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించండి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని




**సచివాలయం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించాలని ఈనాడు అధినేత రామోజీరావు మానసిక పరిస్థితిపై జాలి వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని ఘాటుగా స్పందించారు. బుధవారం సచివాలయంలో పబ్లిసిటీ సెల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 75 ఏళ్లుగా ఉత్తరాంధ్రలోని ఉద్దాన ప్రాంతాల్లో కిడ్నీ బాధితులు ఉన్నారని అప్పటి నుంచే ఏ ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదని 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి సారిగా కిడ్నీ బాధితుల కోసం పలాసలో 200 పడకల వైద్యశాల నిర్మాణానికి రూ.50 కోట్లు కేటాయించి అన్ని సౌకర్యాలతో నిర్మించే కార్యక్రమం చేపట్టామన్నారు. అదే విధంగా ఉద్దాన ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.700 కోట్లుతో ప్రాజెక్టును ప్రారంభించి 80 శాతం చేశారని.. ఈ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఉద్దానంలోని కిడ్నీ బాధితుల కోసం 17 ల్యాబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు 67 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇదంతా వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగినప్పటికీ వీటిపై ప్రభుత్వానికి కితాబు ఇవ్వకపోగా ఉద్దానంలో ఏ ఉద్ధరించారంటూ తప్పుడు కథనాలు రాయించిన రామోజీరావు ఏం ఆశిస్తున్నారో అర్ధం కావట్లేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అధికారంలోకి తేవడమే ధ్యేయంగా అధికార పార్టీపై విమర్శలు చేసి అభాసుపాలుచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎందుకు ఉద్దానంలో వైద్య ఆరోగ్య చర్యలు తీసుకోలేకపోయిందో అప్పుడే ప్రశ్నించాల్సిందిపోయి ఇప్పుడు స్పందించడం ఎంతవరకు న్యాయం అన్నారు. ఇదంతా చూస్తుంటే ఉద్దానంపై ప్రేమ లేదని స్వార్ధం కోసమే కథనాలు రాస్తున్నారని విమర్శించారు. ఈ విధంగా వైద్య ఆరోగ్య శాఖను నీరుగార్చే విధంగా పత్రికలు పనిచేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని నీతిమాలిన రాతలు రాసినా జనం నమ్మే పరిస్థితి ప్రజలు కోసం పనిచేసే వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర ప్రజలు అండగా ఉంటారని తెలిపారు.

## 29న తిరుమలలో
# పెద్దశేష వాహనం



**తిరుమల, అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై 29వతేదీ శనివారం దేవదేవుడు ఏడుతలల పెద్దశేషునిపై విహరించనున్నాడు. దీపావళి పర్వదినం ముగిసిన నాల్గవరోజు చవితి ఘడియల్లో సాయంత్రం 7గంటలకు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామిపెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. దీపావళి ఆస్థానంవేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజ లందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూర్యులలో ఆద్యుడు.

# ఎఎన్‌యును వరించిన టైమ్స్ అంతర్జాతీయ ర్యాంకు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు26, ప్రభాతవార్త:** వర్సిటీకి మరోక అంతర్జాతీయర్యాంకు వచ్చింది. లండన్‌కు చెందిన ప్రముఖ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్‌సంస్థ ప్రపంచ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు నిర్వహించిన సర్వేల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది. టైమ్స్ సంస్థ ప్రకటించిన ర్యాంకుల్లో సబ్జెక్ట్ కేటగిరిలో సత్తాచాటింది. ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 801-1000వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు పొందింది. ఫిజికల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ స్థాయిలో 1001ప్లస్ వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 40, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తన దిశను మరొకసారి విశ్వవ్యాప్తం చేసుకుంది. ఈ

**సమష్టికృషితోనే ర్యాంకులు: వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్**

సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ మరోమారు అంతర్జాతీయ స్థాయిలో మెరవడం గొప్పవిషయమన్నారు.ఉన్నత స్థాయి విలువలతో కూడిన విద్య, పరిశోధనల ద్వారా ఇటువంటి విజయాలు సాధ్యమౌతాయనిఅన్నారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ వర్సిటీ కీర్తిప్రతిష్టలు పెరిగాయని, రానున్నరోజుల్లో విశ్వవిద్యాలయం మరిన్ని విశిష్ట ర్యాంకులు పొందాలని, అందుకు తగిన విషయం ప్రతీ ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు.

## శిఖాకాష్, సరికొండ నరసింహారాజులకు
# కలేకూరి ప్రసాద్ పురస్కారాలు


కలేకూరి స్మారక పురస్కారాలు అందుకుంటున్న శిఖాకాష్,సరికొండ ఇన్‌సెట్‌కలేకూరి ప్రసాద్

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత దళిత,బహుజన, సకలజన సంక్షేమ కవి కలేకూరి ప్రసాద్ స్మారక పురస్కారాలు ఈ ఏడాది నేటితరం అభ్యుదయ కవులుశిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహారాజు (జగ్గయ్యపేట) లభించాయి. తెలుగు సాహిత్యంలో ఈ తరం మహాకవిగా గుర్తింపు పొందిన రచయిత కలేకూరి ప్రసాద్. విప్లవ కవితోద్యమంతో ఆరంభమైన ఆ సాహిత్య ప్రయాణం దళిత.బహుజకవితా సౌధాల నిర్మాణం వరకు సాగింది.కారంచేడు ఉద్యమం సమయంలో తన కలం ద్వారా,ఉద్యమాల ద్వారా స్పందించిన కవి కలేకూరి.ఆయన కంచికచర్లలో దళిత కూలీ కోటేశును అప్పటి భూస్వాములు సజీవ దహనం సంఘటనతో ప్రేరిపితులయ్యారు. కళాశాల విద్యను అభ్యసిస్తునే ఆంగ్లపై మంచి పట్టుసాధించారు.కారంచేడు తదితర దళిత ఉద్యమాల ప్రభావం ఆయనపై ఉంది. నిర్భయంగా కవిత్వం రాసే కలేకూరి కవితలు అత్యంత జాగృతాన్ని కలిగించాయి.ఆయన రాసిన" కర్మభూమిలో పూసిన ఓ పువ్వా". భూమికి పచ్చని రంసేనట్లు పాటలు సినిమాల్లోను వచ్చి మంచి గుర్తింపు పొందాయి.దిక్కార కవిత్వంలో దిట్టగా పేరొందిన కలేకూరి మంచి అనువాదకుడు. పలు పత్రికల్లో ఆయన సబ్ ఎడిటర్‌గా, అనువాదకునిగా పని చేసారు. వరంగల్‌లో అభ్యుదయ, విప్లవ, దళిత, బహుజన సాహిత్యంపై ఒక సెమినార్‌కు వెళ్లిన ప్రసాద్ ఆర్‌ఈసీ భవనాలపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా ఆరోగ్యపరంగా దెబ్బతిన్నారు. అనంతర కాలంలో ఆయన మిత్రుల దగ్గర ఆశ్రయం తీసుకుంటూ అనారోగ్యంతో మరణించారు. 2013 అక్టోబరులో 25న మరణించిన కలేకూరి 60వ జయంతిని విజయవాడ ప్రెస్ క్లబ్బులో బహుజన రచయితల వేదిక(బరవే), దళిత చైతన్య స్రవంతి, సామాజిక న్యాయ పోరాట సమితి, ఎపి మేధావుల పోరం(ఎన్‌సిసి) విభాగం, క్రైస్తవ సాహిత్య అకాడమీ. సంయుక్త నిర్వహించాయి. బహుజన రచయిత తంగిరాల సోని అధ్యక్షతన జరిగిన ఈ సభలో అభ్యుదయ కవులు శిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహారాజులకు కలేకూరి స్మారక పురస్కారాలు లభించాయి.పలువు ప్రముఖ బహుజన,దళిత, అభ్యుదయ కవులు, విశ్లేషకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య,అనిత్ డ్యానీ, మట్టాప్రభాత్ వారికి కలేకూరి స్మారక అవార్డులు అందజేసారు.కలేకూరి స్మారక అవార్డు గ్రహీతలపై ఏపీ మేథావులఫోరం అధ్యక్షుడు జి. విజయ కుమార్,సంక్షిప్త సాహిత్య విశ్లేషణ చేసారు.

# వడ్డమానులో ఆక్రమణలపై రాజకీయ లొల్లి


చెరువు భూమిలో జొన్నకటి నాగేశ్వరరావు నిర్మించుకున్న ఇల్లు

## చెరువు ఆక్రమణలు తొలగించాలని నోటీసులు
## తీవ్ర మనోవేదనకు గురై నిరుపేద గుండెపోటుతో మృతి
## కొండ పోరంబోకు ఆక్రమణల జోలికి వెళ్లని అధికారులు
## అధికారులపై స్థానిక అధికార పార్టీ నేతల ఒత్తిడి!

**తుళ్లూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తుళ్లూరు మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో ఆక్రమణలపై తీవ్ర దుమారం రేగుతుంది. వడ్డమాను గ్రామ పరిధిలోని 123 సర్వే నంబరులో చెరువు భూములు ఉన్నాయి. 176 సర్వే నంబరులో కొండ పోరంబోకు భూములు ఉన్నాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో పేదలు చెరువు, కొండపోరంబోకు భూములను 120 కుటుంబాలు ఆవుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. అప్పట్లో అధికారులు తూతూమంత్రంగా హడావుడి చేశారే గానీ ఆక్రమణలు తొలగించలేదు. అయితే వైఎస్సార్ సిపి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం వాటిని స్వాధీన పరుచుకుంటుందేమో అనుకున్నారు.

కానీ అధికార పార్టీ నేతలు కేవలం చెరువు భూములలో జరిగిన ఆక్రమణలు మాత్రమే తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలో ఇళ్లు ఉన్నవారుకూడా కొండ పోరంబోకు భూములను అక్రమించుకున్నారు. అక్టోబరు 18వ తేదీన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఉమ్మడిగా చెరువు భూములను అక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చారు.

**అధికారుల నోటీసులు.. గుండెపోటుతో నిరుపేద మృతి**

అధికారులు అక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. జొన్నకూటి నాగేశ్వరరావు అనే పేద రైతుకు కూడా అక్టోబర్ 18వ తేదీన నోటీసులు ఇచ్చారు. అప్పు చేసి సదరు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్కసారిగా ఖాళీచేసి వెళ్లిపోమంటే ఎక్కడకు వెళ్లాలని.. మరోచోట ప్రత్యామ్నాయంగా చూపించాలని అధికారులను నాగేశ్వరరావు కోరారు. ఖాళీ చేయకపోతే ఇళ్లను కూల్చేస్తామని హెచ్చరించడంతో జొన్నకూటి నాగేశ్వరరావు మనో వేదనకు గురయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంటిపై ఉన్న కప్పును తొలగిస్తూ జొన్నకూటి నాగేశ్వరరావు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**అధికార పార్టీనేతల మధ్య కుమ్ములాటే కారణం**

గతంలో ఎవరైతే సదరు చెరువు స్థలాల్లో ఇళ్ల నిర్మించుకోమని చెప్పారో.. వారే ఇప్పుడు అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమణలు తొలగించాలని పట్టుబట్టినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం గ్రామంలోని అధికారపార్టీ నేతల మధ్య ఉన్న ఆదిపత్యపోరే అని తెలుస్తుంది. ఏదేమైనా అధికారులు కొండపోరంబోకు భూములు వదిలేసి చెరువు భూముల్లో ఉన్న పేదలను మాత్రమే ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలోని అధికార పార్టీ నేతల మధ్య ఉన్న వర్గపోరు పేదలకు గూడు లేకుండా చేస్తుందని గ్రామంలో చర్చనీయాశంగా మారింది. దీనిపై రెవెన్యూ, పంచాయతీ అధికారులను వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెబుతున్నారు.

# మా బిడ్డకు బెయిల్ వచ్చేందుకు సహకరించండి
## కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్మోహనరెడ్డిని ఆయనపై విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తితో హత్యాయత్నం చేసిన శ్రీను కుటుంబ సభ్యులు బుధవారం కలుసుకున్నారు. స్పందన కార్యక్రమంలోభాగంగా సిఎం జగన్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసారు.నాలుగేళ్ల కితం సార్వత్రిక ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి విపక్షనేత,ఇప్పటి సిఎం జగన్‌పై ఒక యువకుడు కోడి కత్తితో దాడి చేసారు. దీంతో ఆయన గాయపడ్డారు.ఈ ఘటనలో శ్రీనును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి శ్రీను ఈ కేసులో నాలుగేళ్లుగా రిమాండ్ ఖైదీగా ఉన్నారు.పలు పర్యాయాలు న్యాయస్థానం శ్రీను బెయిల్ పిటిషన్ తిరస్కరించింది.ఈ నేపథ్యంలో హత్నాయత్నం కేసులో నిందితునిగా ఉన్న శ్రీను కుటుంబం బుధవారం ఉదయం సిఎం జగన్ కార్యాలయానికి న్యాయవాది సలీమ్‌తో కలసి వచ్చారు.శ్రీను తల్లి సావిత్రి,తండ్రి సోదరుడు సుబ్బరాజులనే తనను కలుసుకునేందుకు సిఎం జగన్ అనుమతినికోరారు. మొదటఆయన అందుకు అనుమతినిచ్చినట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. న్యాయస్థానం పరిధిలోని ఈ కేసు విషయంలో సిఎం జగన్‌ను కలుసుకునేందుకు సిఎంవో అధికారులు అనుమతిని నిరాకరించినట్లు సమాచారం. సిఎం జగన్‌ను నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో శ్రీను కుటుంబ సభ్యులు అతని బెయిల్ లభించేందుకు వీలుగా నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసి)ని ఇవ్వాలని సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని ఆయన కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగంలో అందజేసారు. వయోభారంతో ఉన్న తమ పోషణ కష్టంగా మారిందని, జాలి చూపించాలని కోరుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి కార్యాలయంలో శ్రీను కుటుంబసభ్యులు వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం శ్రీను తల్లి సావిత్రి మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్‌ను తాము కలుసుకోలేదని,అందుకు అనుమతి లభించక పోవడంతో వినతి పత్రాన్ని ఫిర్యాదుల విభాగంలో అందజేసినట్లు తెలిపారు.

వార్త

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.

-శామ్యూల్ జాన్సన్

# ప్రశ్నార్థకంగా ఇంజినీరింగ్ విద్య!

కాలంతోపాటు మానవ అవసరాలు కూడా మారిపోతున్నాయి. మారిన కాలానుగుణంగా సమాజం కూడా మార్పు చెందాలి. విద్య విషయంలో గత శతాబ్దకాలంలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతకుముందు ఎన్నడూలేని విధంగా మూడు దశాబ్దాల క్రితం ఒక్కసారిగా ఇంజినీరింగ్ విద్యకు అత్యంత ప్రాధాన్యత లభించింది. అంతకుముందు ఇంజినీరింగ్ విద్య అనేది అత్యంత పరిమితంగా ఉండేది. కేవలం అతికొద్ది కాలేజీలే ఉండేవి. కానీ ఆ తర్వాత కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ ప్రవేశంతో ఇతర దేశాలతోపాటు భారతదేశంలో కూడా ఇంజినీరింగ్ విద్యకు ఎక్కడలేని ప్రాధాన్యత లభించింది. ఇంజినీరింగ్ చదువుపై ఉన్నతవర్గాల్లోనే కాదు సామాన్యులకు సైతం ఆసక్తి పెరిగిపోయింది. ఇంజినీరింగ్ చదవగానే అమెరికా లాంటి విదేశాల్లో ఉద్యోగం, డాలర్లలో జీతం, ఇక దేశంలో కూడా పెద్దపెద్ద మహానగరాల్లో అనేక సంస్థల్లో అత్యున్నత జీతం,హోదాలభిస్తుండడంతో ఇంజినీరింగ్ విద్య అభ్యాసనం పట్ల విపరీతంగా మోజు పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా పుట్టగొడుగుల్లా కాలేజీలు పుట్టుకువచ్చాయి. 1947లో భారత్‌లో 44 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే అందులో కేవలం మూడువేల రెండు వందల సీట్లుమాత్రమే ఉండేవి.ఇప్పుడు దాదాపు మూడు వేల ఐదువందల కాలేజీలకుపైగా పెరిగిపోయాయి. సీట్ల సంఖ్య దాదాపు పదిహేడున్నర లక్షలు దాటిపోయాయి. అయినా డిమాండ్ మొన్నటివరకు విపరీతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో సాఫ్ట్‌వేర్ రంగానికి కొంత ప్రాముఖ్యత తగ్గడంతో ఇప్పుడు ఇంజినీరింగ్ విద్య పట్ల మోజు తగ్గింది. కేవలం ఇంజినీరింగ్ డిగ్రీ సంపాదించినంత మాత్రాన ప్రతిష్టాకరమైన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగం సాధించడం అంత సులభం కాదనే విషయాన్ని విద్యార్థులు గ్రహిస్తున్నారు. అందుకే యేడాది యేడాదికి ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. ఈ విద్యాసంవత్సరంలో తెలంగాణలో దాదాపు పదిహేనువేల సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి.మరొకపక్క ఇప్పటికే మరెన్నో కాలేజీలు మూతపడ్డాయి.నిన్న ఎంసెట్ కౌన్సిలింగ్ చివరిదశ సీట్లకేటాయింపు కార్యక్రమం ముగిసిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 కాలేజీల్లో 79వేల 346 ఇంజినీరింగ్ సీట్లలో 63వేల900 మంది అభ్యర్థులకు మాత్రమే సీట్లు కేటాయించగలిగారు.మిగిలిన సీట్లభర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని కాలేజీల్లో మాత్రం ఇంజినీరింగ్ సీట్లకు ఇంకా డిమాండ్ ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న ఆ కాలేజీల్లో సీటు కోసం పోటీపడుతూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వపరంగా కూడా ఈసారి ఇంజినీరింగ్ విద్యకు ఫీజులు భారీగా పెంచారు. దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. అధికశాతం కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉత్తీర్ణులు అవుతున్న తొంభైశాతం మంది గ్రాడ్యుయేట్లలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో పనిచేసే నైపుణ్యం అంతగా లేదనే ఆయా కంపెనీలు అభిప్రాయపడుతున్నాయి. అందుకు అవసరం మేరకు సిబ్బంది,ఉన్నసిబ్బందిలో కూడా చాలా మందికి బోధనా సామర్థ్యం లేకపోవడం కారణాలుగా చెప్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలిలో నిబంధనల ప్రకారం ఎంతమంది విద్యార్థులకుఎంతమంది అధ్యాపకులు ఉండాలి? ఉన్న ఇంజినీరింగ్ సీట్ల ప్రకారం లెక్కచూస్తే లక్షకుపైగా అర్హులైన అధ్యాపకులు అవసరం. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. ఇంకొకపక్క కనీస వసతులు, లైబ్రరీ, వర్క్‌షాప్ లాంటి మౌలిక సౌకర్యాలు లేని కాలేజీలు కూడా ఎన్నోఉన్నాయి.దీనికితోడు కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో నిత్యం కొత్తకొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. యేడాదియేడాదికి అవసరాలు మారిపోతున్నాయి. దానికి అనుగుణంగా ఆ అవసరాలను తీర్చే విధంగా విద్యాబోధనలో మార్పులు చేయాలి. అది కొన్ని యాజమాన్యాలకు తలకుమించిన భారంగా తయారవుతున్నది. అందుకు తగిన అధ్యాపకులు దొరకడం కూడా కష్టతరమే. ఫలితంగా ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన అధికశాతం విద్యార్థులకు అదొక డిగ్రీ లాగానే ఉపయోగపడుతున్నది. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్, సరైన ఉపాధి కల్పించలేకపోతున్నది. కేవలం ఐదు, పది శాతం మాత్రమే ప్రైవేట్ కంపెనీల్లో అత్యున్నతమైన జీతభత్యాలతో చేరిఉపాధి పొందుతుంటే మిగిలిన తొంభైశాతంపైగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఏళ్లతరబడి ఉద్యోగాల వేటలో కాలం గడుపుతున్నారు. దొరికిన చిన్నచిన్న ఉద్యోగాలతో జీవనం గడుపుతున్నారు. ఏ ఉద్యోగం లభించక నిరాశతో కుమిలిపోతున్న ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. కళాశాలలో ప్రమాణాల పతనంవల్ల అంతిమంగా విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతున్నాయి. ఇతర విద్యాసంస్థలతోపాటు ఇంజినీరింగ్ కాలేజీలు కూడా వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ఆశ్రితపక్షపాతం, అవినీతి, కుల,మత ప్రాతిపదికలు చోటు చేసుకోవడంతో చదువుల నాణ్యతకు శాపంలా మారింది. ఉన్నత విద్యలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగాన్ని దళారులకు విడిచిపెట్టకుండా ప్రభుత్వమే నాణ్యతను కాపాడేందుకు నడుం కట్టాలి. నిధుల కొరత లేకుండా చూడాలి. ఇంజినీరింగ్ డిగ్రీ చేతికి వస్తే చాలు తమ పిల్లలు అత్యంత సుఖవంతమైన జీవితాన్ని గడుపుతారనే భ్రమను తల్లిదండ్రులు విడనాడాలి. విద్యను ఒక వ్యాపారంగా భావించే కోచింగ్ కేంద్రాలు, ఇంజినీరింగ్ కాలేజీలు యువతను మాయలో ముంచెత్తి వారి జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం న్యాయంకాదు.



అధికారయుతమైన సెన్సార్‌షిప్ ద్వారా పుస్తకాలను నిషేధించడం అవివేకం. అహేతుకం. ప్రజలు ఏం చదవాలో, ఏం చదవకూడదో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉండడం ప్రమాదకరం.

నెహ్రూ



దారిద్ర్య విమోచనానికి దివ్యమంత్రాలు దీర్ఘదృష్టి, స్పష్టమైన లక్ష్యం, కఠోరపరిశ్రమ, వజ్రసంకల్పం, చక్కని క్రమశిక్షణ.

ఇందిరాగాంధీ

## ప్రజావాక్కు

### ధాన్యం ఆరబోతతో ప్రమాదాలు

పంటలో తేమను తగ్గించుకొనేందుకు రైతులు రహదారుల ఇరుపక్కల ధాన్యం ఆరబెట్టడంవల్ల చాలామంది వాహనచోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అప్పుడప్పుడు వర్షాలు కూడా కురుస్తుండడం వల్ల పొలాల వద్ద ఆరబెట్టుకునేందుకు తగిన సదుపాయాలు లేక రహదారులపైనే ఆరబెడుతున్నారు. నవంబర్, డిసెంబర్‌లువస్తున్నాయంటే ధాన్యం చేతికొచ్చే సమయం.ధాన్యాన్నికల్లాల్లో ఆరబెట్టే ఆనవాయితీగతంలో ఉండేది. ప్రస్తుతం రోడ్డుమీదనే ఆరబోస్తున్నారు. రోడ్డుకు సగానికిపైగా ధాన్యం పోసి చుట్టూ రాళ్లుపెడుతున్నారు. దీంతోరోడ్డపై వెళ్లే వాహనదార్లకు ప్రమాదం పొంచి ఉంది. ఈ విధానాన్ని ఆర్ అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు. రద్దీ లేని రోడ్లపై పెద్దగా ఇబ్బందులు లేకపోయినా రద్దీఉన్నరోడ్లపై ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు వాహనదారుల రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

### మునుగోడుకు ఎందుకింత పోరాటం

తెలంగాణలో మునుగోడు శాసనభకు జరిగే ఉప ఎన్నిక అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోరు రసవత్తరంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడే మకాంవేసి గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నది. మంత్రులు అధికారులు రాక సచివాలయం బోసిపోతోంది. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధించినా అధికార పార్టీకి పోయేదిలేదు. ప్రతిపక్షాలకు ఒరిగిందీ లేదు. ఏడాది పాటు శాసనసభ్యత్వం కోసం ఇంత రాద్ధాంతం అవసరమా? అని మేధావులు తలలు పట్టుకుంటున్నారు.యూనిట్‌పరీక్షకే ఇంత హంగామా చేస్తుంటే పోలింగ్ రోజు ఎలాంటి విపత్కర పరిస్థితులు చవిచూడవలసి వస్తోందోనని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కమిషన్ ప్రశాంతంగా అధికశాతం పోలింగ్ జరిగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### స్పీకర్ పరిధి దాటుతున్నారు?

రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ పదవిరాజ్యాంగబద్ధమైనది. ఆ పదవిలో ఉన్నవారికి కొన్ని పరిధులు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర రాజధాని అమరావతేనని విస్పష్ట తీర్పు ఇవ్వగా,స్పీకర్ న్యాయమూర్తులను వాస్తవిక దృష్టితో ఆలోచించి విశాఖను రాజధానిగా సమర్థించుకుని పత్రికా ప్రకటనలు చేయడం విడ్డూరంగాఉంది. అసెంబ్లీ స్పీకర్ న్యాయమూర్తులకు సలహాఇవ్వడం వ్యవస్థలను కించపరచడమే!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వృద్ధుల వెతలు

సీనియర్ సిటిజన్లకు నేడు సంక్షేమచర్యలు,రాయితీలు మృగ్యమైపోతున్నాయి.ఆస్పత్రులలో వీరికి ప్రత్యేకపడకలు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని వృద్ధపౌరుల ఆలనాపాలన చట్టం నిర్దేశిస్తోంది. కానీ, ఎక్కడా ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. వైద్యం కోసం ఏ ఆస్పత్రికెళ్లినా ఇప్పుడు వీళ్ల గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో వృద్ధ రోగులు ముఖ్యంగా దీర్ఘవ్యాధిగ్రస్తులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వయసురీత్యా వీరికి ప్రత్యేక విభాగాలు, కౌంటర్లు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. అలాగే బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వెసులుబాటు కల్పించాలి. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. అలాగే రద్దైన వృద్ధుల రైళ్ల రాయితీని వెంటనే పునరుద్ధరించి వారికి ఆర్థిక చేయూత కల్పించాలి.

-పి.వి. ప్రసాద్, విజయవాడ

### భూముల ధరతో రాజధాని నిర్ణయం

అమరావతి రాజధాని అని కొందరు, కర్నూలు, విశాఖపట్నం అని మరికొందరు ఎవరిష్టమొచ్చినట్లు వారు అంటున్నారు. పదవుల్లో ఉన్న పెద్దలు కొందరు ఆస్తులు కొన్నారు. వాటి ధర పెరగాలంటే విశాఖపట్నంరాజధానిగా ప్రకటించాలి. అమరావతి రాజధాని అయితే భూమిధరలు పెరుగుతాయని పెట్టుబడిదారులు, రాజకీయనాయకులు భూములు కొన్నారు. అయితే వారి ఆశలు అడియాశలైనాయి. రెంటికిచెడ్డ రేవడిలా తయారైంది విషయం. విశాఖపట్నం రాజధాని అని ఎవ్వరూఊహించలేదు. ఎందుకంటే విశాఖపట్నం అభివృద్ధిచెందిన నగరంకాదు. చూడ డానికి భవనాలు, రోడ్లు, ట్రాఫిక్ న్యూయార్క్ నగరం తలపించినా ఇక్కడ నిరుద్యోగం, పేదరికం,మురికివాడల సమస్య ఉంది. పాలకులు పునరాలోచించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ధరలను తగ్గించండి!

ఆహారోత్పత్తుల ధరలు దేశంలో 2014నుండి2022 సంవత్సరాల మధ్యకాలంలో 80 శాతం పెరిగిందన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ సంస్థ వార్షిక నివేదికలో వెల్లడికావడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. మరొక పక్క సదరు నివేదిక దేశంలో ఏకంగా 71 శాతం మందికి ఆరోగ్యకర ఆహారం అందుబాటులో లేదని, ఫలితంగా అత్యధికంగా గ్రామీణ భారతీయం పౌష్టికాహార లోపంతో పలు అనారోగ్యసమస్యలకు గురవుతున్నారని తెలియచేయడం ఆందోళనకర అంశం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

# ఇక భారత్ 'సూపర్ స్మార్ట్ చిప్'

**వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది.ఆ మరుసటి రోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం.బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉప గ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు.**



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత సంతతికి చెందిన రిషిసునాక్ బ్రిటన్ ప్రధాని అయ్యారు.వందల ఏళ్ల భారత్‌ను వలసదేశంగా మార్చుకుని పాలించిన బ్రిటన్‌కు ఆయన ప్రధాని కావడం ఓ చారిత్రాత్మక సందర్భం. భారత వైభవానికి, విశిష్టతకు, విద్వత్‌కు చిహ్నం. మన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ దిగ్గజసంస్థ 'ఇన్ఫోసిస్' వ్యవస్థాపకుల్లో ఒకరైనా నారాయణ మూర్తి కూతురు అక్షిత రిషిసునాక్ భార్య కావడం గర్వకారణం. ఆ విధంగా ఆ ఆనందం ద్విగుణీకతమైంది. రిషి హిందువు. గతంలో భగవద్గీతపై ప్రమాణం చేసి పదవి పగ్గాలు చేపట్టాడు. ఎవరైనా చురుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తే వారిని స్మార్ట్ అని, స్మార్ట్ చిప్ అని విశేషణ పదంతో ప్రశంసించడం సహజం, సర్వసాధారణం. ఆ రకంగా వారు 'స్మార్ట్ చిప్స్' అని శ్లాఘిస్తే ఎంత మాత్రం పొరపాటు అవదు. బ్రిటన్ పరిణామం తాజా గుబాళింపు అయితే అగ్రరాజ్యం అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం భారత మూలాలున్న అమెరికా మహిళ అని మరచిపోరాదు. అలాగే ప్రపంచంలో మరో ఐదు దేశాల్లో భారత సంతతికి చెందినవారు అత్యంత కీలక స్థానాల్లో, పదవుల్లో సేవలుఅందిస్తూ గొప్ప గుబాళింపును వెదజల్లుతున్నారు. అక్కడి ప్రజలవిశ్వాసాన్ని, ప్రమానురాగాల్ని అందుకుంటున్నారు. ఇదంతా దేన్ని తెలియ చేస్తోంది? అని ప్రశ్నించుకుంటే మన వర్తమాన వైభవం,వైభోగం, వికసన, విశాలత్వం, విజ్ఞత-విజ్ఞానాన్ని వెల్లడిస్తోందన్న సమాధానం లభిస్తోంది. స్మార్ట్ చిప్ అనే విశేషణం వ్యక్తులకే కాదు, దేశానికి కూడా అన్వయమవుతుంది. ఆ రకంగా భారతదేశమిప్పుడు ఓ సూపర్‌స్మార్ట్ చిప్ అని, చిప్‌సెట్ అని సంబోధిస్తే పొరపాటు అవదు. ఆ లక్షణాలు, వాతావరణం, దేదీప్యమాన ఉత్సాహ, ఉత్సవంలా కెరటాలు కెరటాలుగా ఎగిసిపడటం కనిపిస్తుంటే కాదని ఎవరైనా ఎలా అనగలరు? ఇందుగలడందు లేదన్న చందంగా ఇప్పుడు సెమీకండక్టర్ల (చిప్‌సెట్స్) అంతటా దర్శనమవుతున్నాయి. ఈ భౌతిక ప్రపంచ చలనగతులకు ఇవి కనిపించని ఇరుసుగా, చోదకశక్తిగా పనిచేస్తున్నాయి. అత్యంత కీలకమైన వీటి డిజైన్, తయారీ, సరఫరాకు ఇకపై భారత్ కేంద్రంగా నిలవబోతోంది. ఇదో గొప్ప పరిణామం. ప్రభావశీల సందర్భం సన్నివేశం. ఇండియా ఇప్పుడు 'స్మార్ట్ చిప్'గా రూపాంతరం చెందుతోందన్నా అతిశయోక్తి అవదు. అమెరికా, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్‌లు భారత్‌పై దృష్టి సారించి సమకాలీన సమాజానికి అవసరమైన చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీ, పంపిణీకై తమ శక్తిసామర్థ్యాలను, సాంకేతిక నైపుణ్యాలను, పరపతిని పలు విధాలుగా బట్వాడా చేయనున్నాయి. నిజానికిదో అనూహ్యపరిణామం, ప్రపంచం నివ్వెరబోయే నిర్ణయం. ఇందుకు కారణం జియోపొలిటికల్ పరంగా జరుగుతున్న మార్పులు. ఓవైపు ఉక్రేయిన్, రష్యా యుద్ధం, మరోవైపు చైనా, తైవాన్‌పై దాడికి తెగబడేందుకు సిద్ధపడటం, ఇతర చోట్ల దూకుడుగా వ్యవహరించడం.ఈ నేపథ్యంలోనే సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమను, చైనా, తైవాన్ నుంచి భారత్‌కు మార్చాలని పెద్దఎత్తున కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు అప్పుడేఅమెరికా తన సెమీకండక్టర్ల విధానంలో కీలక మార్పును ప్రకటించడం గమనార్హం. సెమీకండక్టర్లను, వాటిని తయారు చేసే నిపుణులు చైనా వెళ్లకుండా అమెరికా ఆంక్షలు విధించింది. ఇది సాధారణ విషయం ఎంత మాత్రం కాదు.నాలుగు ప్రధాన దేశాల స్వప్నం పూర్తిగా సాకారమవుతే భారతదేశ భవిష్యత్ సమూలంగా మారిపోవడం ఖాయం. దేశ ఆర్థిక దశ, దిశ అమాంతం కొత్త మలుపు తీసుకుంటుంది. సానుకూల పరిస్థితులు వారిని విపరీతంగా ఆకర్షిస్తుండటం ఇక్కడ కీలకాంశం. ఇప్పటికే తైవాన్‌కు చెందిన ప్రముఖ సెమీకండక్టర్



(చిప్) తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ భారత మూలాలున్న వేదాంత గ్రూపుతో కలిసి సంయుక్తంగా గుజరాత్‌లో భారీ పెట్టుబడితో చిప్‌సెట్స్ తయారీ కంపెనీని ఏర్పాటు చేసేపనుల్లో నిమగ్నమైంది. ఈ ఒక్క చోటనే లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. ఈ ఒరవడిలో మరిన్ని చిప్స్ తయారీ సంస్థలు ముందుకొస్తున్నాయి. వాస్తవానికిదో గొప్ప విప్లవం, భారత బంగారుభవిష్యత్‌కు రహదారి వేయడం.స్మార్ట్‌ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు, గృహోపకరణాలు ఇలా ఒకటేమిటి సమస్త రంగాల సహస్రవస్తువులకు చోదకశక్తిగా నిలుస్తున్న వీటికిడిమాండ్ అపారం. ఇండియా ఆమార్కెట్‌కు వన్నె తేవాలని, తెస్తుందని, ఇతర దేశాలు సంకల్పించడం ఓ అద్భుతం. సువర్ణావకాశం.మేధ, కృత్రిమ మేధ, పరిజ్ఞానం, ఈ పరిశ్రమకు అవసరమైన, ఇక్కడ మౌలిక సౌకర్యాలు, వసతులు, పరిస్థితులు, వాతావరణందండిగా ఉన్నాయి.అందుకే భారత్ సెమీకండక్టర్ల (చిప్స్) తయారీ హబ్‌గా ఇంద్రధనస్సులా వర్ధిల్లనున్నది.ఈ రంగంలో ప్రపంచ ప్రముఖులు ఈ అవగాహనకు వచ్చేశారు.అందుకే వేగంగా పావులు కదులుతున్నాయి. బెంగళూరులో ఇప్పటికే తైవాన్‌కు చెందిన తైవాన్ సెమీకండక్టర్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (టిఎస్ఎంసి) కార్యాలయం పనిచేస్తోంది.ఆసియా, ఉత్తర అమెరికా,యూరప్ మార్కెట్ల వ్యవహారాలను ఆ ఆఫీసు పర్యవేక్షిస్తోంది. అంతేగాక చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీకి చెందిన వివిధ దశలపై అవగాహనను పెంచే పనులో పూర్తిగా నిమగ్నమైంది. దాని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి.ఇక ఎఎండి,ఇంటెల్, ఫుజిట్సు, యునైటెడ్ ఎలక్ట్రానిక్స్ కార్ప్ (యుఎంసి) లాంటి దిగ్గజ సంస్థలు సైతం భారత్‌లో తమ సెమీకండక్టర్ చిప్ తయారీ కర్మాగారాలను ప్రారంభించే పనుల్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం సెమీకండక్టర్ల పాలసీని ఇప్పటికే ప్రకటించడంతో జోష్-జోరు పెరిగింది. కేంద్రం కూడా భారీ మొత్తాన్ని ఈ రంగంలో ఖర్చు చేస్తోంది. ఈ రంగానికి చెందిన 'ఎకోసిస్టమ్' వికసనకు కృషి చేస్తోంది. ఈ దృశ్యం సైతం పలు సంస్థల్ని ప్రభావితం చేస్తోంది. అందుకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తమ అనుకూల, సానుకూల పరిస్థితులను ఆయా కంపెనీలు అధ్యయనం చేశాయి. చేస్తూఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చిప్ తయారీ సంస్థలు భారీ పెట్టుబడులతో పాదం మోపినా,విస్మయం చెందనవసరం లేదు. తైవాన్‌కుచెందిన మరో దిగ్గజ సంస్థ పవర్ చిప్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (పిఎస్ఎంసి) సైతం భారత్‌లో పాదం మోపేందుకు ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తోంది. ఇది ఇలాఉంటే ఇటీవల గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో డిఫెన్స్ఎక్స్‌పో-22ను ప్రధాని ప్రారంభించారు.ఇందులో పూర్తిగా స్వదేశీ సంస్థలు, కంపెనీలు పాల్గొంచుకున్నాయి. ఆత్మనిర్భర్ భారత్, స్వావలంబనకు చిహ్నంగా ఈ ప్రదర్శన నిలిచింది. రక్షణరంగం ఉత్పత్తులోనూ విరివిగా సెమీకండక్టర్ల వినియోగం జరుగుతోంది. ఈ ప్రదర్శన సందర్భంగా రూ.1.53 లక్షల కోట్ల విలువ గల రక్షణరంగ ఉత్పత్తుల అమ్మకాలకై 451 ఎంఒయులు కుదరడం శుభసూచకం.ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ రక్షణ రంగంలో భారత్ దిగుమతిదారు నుంచి ఎగుమతి దారుగా ఎదగడం ఇందుకు నిదర్శనం. క్షిపణులు, హెలికాఫర్లు, తేలికపాటి యుద్ధవిమానాలు, డ్రోన్లు, డిఆర్‌డిఓ రూపొందించిన ఇతర ఉత్పత్తులకు ఆగ్నేయాసియా, ఈజిప్టు తదితర దేశాల్లో మంచి గిరాకి ఉండటం, ఇప్పటికే వేల కోట్ల విలువ గల ఒప్పందాలు జరగడం ఓ అద్భుతం. ఇది కేవలం రేఖామాత్రపు చిత్రపటం మాత్రమే. సంపూర్ణచిత్రం గూర్చి తెలుసుకుంటే సంభ్రమాశ్చర్యానికి గురికావడం ఖాయం. ఏవిధంగా చూసినా నూతన శకం ఆరంభమైంది.ఇది సగర్వంగా నడిచేందుకు ఏర్పడినరహదారి (పాథటుప్రైడ్'గా నిపుణులు భావిస్తున్నారు. కొసమెరుపుఏమిటంటే తాజాగా 'ఇస్రో' ఏకంగా 36 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి విజయవంతంగా పంపింది. ఇదో ప్రపంచరికార్డు. తెలుగు నేల నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించడం తెలుగువారికెంతో గర్వ కారణం. విచిత్రమేమిటంటే ఇవన్నీ బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలు. వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది.ఆ మరుసటిరోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం.బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉపగ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు.ఇస్రో త్వరలో చంద్రయాన్, మంగళ్‌యాన్, గగన్‌యాన్ శుక్రయాన్ ప్రాజెక్టులతోపాటు అంతరిక్షంలో స్వతహాగా (రష్యా సహకారంతో) స్పేస్ స్టేషన్‌ను సిద్ధం చేయనున్నది. ●

# పాల ఉత్పత్తులపై జిఎస్టీ భారం సరికాదు!

సి.ప్రతాప్

పాలు, పాల ఉత్పత్తులపై ఇటీవల పాలకమండలి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ విధించడం ఎంతమాత్రం సమర్థనీయంకాదు. దేశంలో 45 శాతం మంది అంటే సుమారుగా 30 కోట్ల కుటుంబాలు పాలు, పాల ఉత్పత్తుల విక్రయాల్లో ఆధారపడి బతుకుతుండగా, వీటిపై కొత్తగా 5-12 శాతం జిఎస్టీ విధించడం, పాల ఉత్పత్తిలో ఉపయోగించే యంత్రాలపై 12 నుండి 18 శాతానికి పెంపు పాడి పరిశ్రమ అభివృద్ధికి విఘాతం కలిగించే అంశం. గత బడ్జెట్‌లో పాల ఉత్పత్తి రంగంలో కార్పొరేట్ సంస్థలకు ప్రవేశం కల్పించే దిశగా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. ఆ ఉద్దేశ్యాన్ని తాత్కాలికంగా విరమించుకున్నట్లు కనిపించినా తాజా జిఎస్టీ పెంపు నిర్ణయంతో తిరిగి పాలఉత్పత్తి రంగంలో కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచీ పరిచే ఆలోచన తిరిగి కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే జిఎస్టీ పెంపు వలన స్వదేశీ పాల ఉత్పత్తులపై అదనపు ఆర్థికభారం కారణంగా ప్రియం అవుతాయి.కాగా కార్పొరేట్‌సంస్థలు పొరుగు దేశాల నుండి నేరుగా పాల ఉత్పత్తులను పెద్ద సంఖ్యలోదిగుమతి చేసుకొని ఆకర్షణీయమైన బ్రాండింగ్, ప్యాకింగ్ ద్వారా సింహభాగం భారతీయ మార్కెట్లో చౌకధరలకు సరఫరా చేసే అవకాశం ఉంది. 2020-21 నాటికి 21.5 కోట్ల టన్నుల ఉత్పత్తిలో



భారతదేశం పాలఉత్పత్తి రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. ఒక దశాబ్దం క్రితమే దేశీయ పాలఉత్పత్తి, సరఫరా రంగంలో విదేశీ సంస్థలకు అవకాశం ఇవ్వాలన్న విజ్ఞప్తులు అగ్ర రాజ్యాల నుండి వచ్చాయి.అయితే విపక్షంలో ఉన్న ప్రస్తుత అధికార పార్టీ అప్పుడు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించి, పాల పరిశ్రమ పూర్తిస్థాయి కుటీర పరిశ్రమగా 100 శాతం స్వదేశీగా ఉండాలని ప్రతిపాదించింది. అప్పుడు విపక్షంలో ఉన్న పార్టీ ఇప్పుడు అధికార పక్షంలోకి వచ్చాక ఈ పరిశ్రమలో అనా లోచిత సంస్కరణలను తీసుకువచ్చే ప్రయత్నాలను చేయడం దురదృష్టకరం. మరొకవైపు నీతి ఆయోగ్ 2017వ సంవత్సరం లో దేశీయ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటున్న వెన్న, ఐస్‌క్రీం, పాలపొడి ఇత్యాది పాల ఉత్పత్తులను దేశీయంగా తయారు చేసుకోగలిగినట్లయితే యేటా 95 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోవచ్చునని సూచించింది. దేశీయంగా పాల ఉత్పత్తి రంగం అభివృద్ధికి ఇంకా ఎంత అవకాశం ఉందో పై సూచన బట్టి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకపక్క పౌష్టికాహార లోపంతో దేశంలో యేటా ప్రతి వెయ్యికి 55 మంది అయిదేళ్లలోపు చిన్నారులు మరణిస్తుండగా దేశీయ పాల ఉత్పత్తిరంగంలో పన్నుల భారం మోపి పౌష్టికాహారాన్ని వారికి మరింత దూరం చేయ ప్రయత్నిస్తుండడం మంచి చర్యకాదు. కేంద్ర ప్రభుత్వం తక్షణం పాలు, పాల ఉత్పత్తులు, పాల ఉత్పత్తికి వినియోగించే యంత్రాలపై ప్రవేశపెట్టిన జిఎస్టీని ఉపసంహరించుకోవాలి. ●

# దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం



లాకవత్ చిరంజీవి నాయక్

భారతదేశానికి కెసిఆర్ లాంటి సమర్థుడైన నాయకుడు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరమే. ఆయన చేపట్టబోయే మార్గంలో మనమందరం తోడైతే దేశాభివృద్ధికి భాగస్వాములైన చరిత్ర మనమందరికి ఎప్పటికీ దక్కుతుంది. దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం ప్రజలు కోరుతున్నారు. భారతదేశ వాసులందరికీ ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందో లెక్కల ద్వారా విడమర్చి చెప్పిన అందరి అభిమానుడు కెసిఆర్ మాటలకు యావత్ భారతదేశం నివ్వెరపోయింది. సముద్ర గర్భంలో వృధాగా కలిసిపోతున్న నీటి జలాలతో దేశాన్ని ఏ విధంగా సస్యశ్యామలం చేయగలమో ఇప్పటికే కెసిఆర్ విడమర్చి చెప్పారు. అందుకే తరచుగా గుణాత్మకమైన మార్పు కోసం ఒకటవుదామని కెసిఆర్ అంటున్నారు. దీనికోసం రాజకీయ సంకల్పం కావాలి. సంకల్పం సాధన కోసం చిత్తశుద్ధితో కూడిన నేటి యువశక్తి, యుక్తులు ముందు అడుగు వేయాలి. దేశంలో రాజకీయ శూన్యత ఉన్నది. అందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలే సాక్ష్యం. దేశాన్ని నడపడంలో జాతీయ, రాజకీయ పక్షాలు విఫలమవుతున్నాయి. బిజెపి, బిజినెస్ జనతా పార్టీగా మారిపోయింది. బిజెపి చేపట్టిన డిమినిటేషన్ నోట్ల రద్దు దేశ చరిత్రలోనే అత్యంత పెద్ద కుంభకోణం లాంటిది. బిజెపి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ, రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇతర పార్టీలను నిర్మూలించడానికి చూస్తుంది. బిజెపి ప్రభుత్వం పనితీరుకు అద్దం పడుతున్నాయి. ఇక మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ కనుమరుగయ్యే దశలో ఉన్నది. దేశాన్ని అతి ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ, భారత జాతి నిర్మాణంలో బలహీన పునాదులున్నాయన్న కఠోర సత్యాన్ని అంగీకరిస్తుంది. ఏ సామాజిక ఆర్థిక నినాదం ఇవ్వకుండా బిజెపిని విమర్శించడంలో ఒకింత అబాసుపాలైనట్లనని అనుకోవచ్చు. దేశానికి దిశానిర్దేశంలో రాజకీయ పార్టీలు విఫలమయ్యాయనేది స్పష్టం అయింది. జాతీయ రాజకీయ పక్షాలు వైఫల్యాలు నేపథ్యంలోనే కెసిఆర్ బిఆర్ఎస్ ఆలోచన చేయవలసి వచ్చింది. తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు కెసిఆర్ జాతీయ రాజకీయ ప్రక్షాళనకు మనమందరం చేయూతనిద్దాం. రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఉచిత విద్యుత్ లాంటి తెలంగాణ మాడల్ అభివృద్ధితో సత్యాలతో నిర్మాణమైన గుజరాత్ అభివృద్ధి నమూనా డొల్లతనాన్ని ఢీకొట్టి భారతీయ అభివృద్ధి నమూనా తయారు చేద్దాం. ఆశావాహ దృక్పథంలో ముందుకు వెళితే రేపటి భవిష్యత్తులో ఏదో ఒకదారి లభిస్తుంది. నిజానికి భారతదేశం నుంచి గత 75 సంవత్సరాలలో జాతీయపార్టీ అంటూలేదు.



దేశాన్ని శాసిస్తున్న రెండు జాతీయపార్టీలు ఉత్తరాదివే. దక్షిణ పదం నుంచి ఒక్క జాతీయ పార్టీ కూడా లేకపోవడంతో ఉత్తరాది వారితో పోల్చినప్పుడు మన నాయకులకు విలువ తక్కువే. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు మాత్రమే కేంద్రమంత్రిగా ఉన్నా రంటే మనకున్న గౌరవం ఏమిటో తెలుసుకోవచ్చు. ప్రాంతీయ పార్టీని స్థాపించినంత మాత్రాన దానితోనే రాజకీయ జీవితం మొత్తాన్ని గడిపేయాలని నిబంధన లేదు. టిఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీని స్థాపించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. రాష్ట్రాన్ని ముందు అభివృద్ధి పథంలో నడిపించారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో రాణించాలనుకుంటున్నారు. దేశం మొత్తంతెలంగాణ పథకాలను అమలు చేయాలని అనుకుంటున్నారు. అందుకోసమే జాతీయ పార్టీని పెట్టారు. తప్పేముంది కలలు కనాలి. వాటిని సహకారం చేసుకోవడం కోసం కష్టపడాలని అన్నారు మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దోపిడీకి గురి అయిన అన్ని వర్గాల తెలంగాణ ప్రజలని చైతన్యం చేసి ఆంధ్ర నాయకుల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అన్ని వర్గాలకు అనేకమైన సంక్షేమ పథకాలతోపాటు ఐటి రంగంలో భారత దేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకునేలా ముందు వరుసలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదని,ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా 2001లో ఉద్యమపార్టీ స్థాపించిన కెసిఆర్ 14 ఏళ్లపాటు పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించి, అధికారంలోకి వచ్చి 8ఏళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచారని ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ వాసులు, సబ్బండ వర్గాల ఐక్యత కోసం, జనం కోసం, జగత్తు గర్వపడే దేశ నిర్మాణం కోసం ఒక్క అడుగు విచ్చిన్నం శక్తుల గుండెల్లో పిడుగై వచ్చింది. ఇలాంటి తరుణంలో భారతదేశం రోజురోజుకు నిత్యావసర ధరల పెరుగుదల, పెట్రోల్, గ్యాస్, జిఎస్టీ, వంటి ఇలా అనేక రంగాలలో పేదల నడ్డివిరిచే విధంగా కేంద్ర బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజల చిన్నచూపు చూస్తుంది. ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయాలపై ప్రాంతీయ పార్టీలకు తప్పమిగతా రాష్ట్రాల నేతలకు అవగాహన ఉండదు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రగతి సాధించాలంటే దేశం సమైక్యంగా ఉండాల్సిందే. కేంద్రీకృత అధికారం కుదరని పని. దేశంలోని ప్రాంతీయ పార్టీల నేతలు తమ దృష్టిని విశాలం చేసుకొని కెసిఆర్ లాంటి మేధావి సలహాలు పాటించి వారి వారి రాష్ట్రాలకు కావాల్సిన విధానాలు రూపొందించుకొని, భారత రాష్ట్ర సమితిలో భాగస్వామ్యం పొంది, దేశాన్ని ప్రగతి పథంలో నడపాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన జరిగిన డిసెంబర్ 9వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో బహిరంగ సభ ఏర్పాటు చేసి జాతీయ నాయకులను ఆహ్వానించాలని కెసిఆర్ నిర్ణయించారు. అలాగే జాతీయస్థాయిలో ప్రచారం కోసం ఇప్పటికే కొన్ని ప్రముఖ మీడియా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని సమాచారం. వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడంలో విలీనం చేసుకోవడం చేస్తూ హిందీ భాషపై పట్టున్న వ్యక్తులను ఎన్నుకొని పార్టీ ప్రచారం కోసం వినియోగించాలని కెసిఆర్ ఆలోచిస్తున్నారు. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 829
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,45,768

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 829 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,45,768కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,95,180 మంది కోలుకోగా 21,607మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,981కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,261కి చేరింది.అందులో 67,45,275మంది కోలుకున్నారు.71,357మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,111కి చేరింది.అందులో 40,25,673మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,043కి చేరింది.



# ఆర్థిక మంత్రిని తొలగించేందుకు సీఎం విజయన్ నో
### గవర్నర్, సర్కారు మధ్య నలుగుతున్న వివాదం

**తిరువనంతపురం, అక్టోబరు 26:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య అభిప్రాయబేధాలు తారస్థాయికి చేరాయి. కేరళ గవర్నర్ ఆర్థికమంత్రి కెఎన్ బాల గోపాల్‌ను మంత్రిపదవినుంచి తప్పించాలని ఒత్తిడి తెస్తుంటే సిఎం విజయన్ మాత్రం రాజ్యాంగపరమైన హక్కులను వదులుకోనని, మంత్రులను నియమించడం, తొలగించడం అనేది రాష్ట్ర ముఖ్యమంత్రికి రాజ్యాంగపరంగా లభించిన హక్కు లని వాదిస్తున్నారు. అంతేకాకుండా సిఎం విజయన్ గవర్నర్ సలహాలను పదేపదే తిరస్కరించారు. రాజ్యాంగంపరంగా సిఎంకు ఉన్న హక్కులను తెలియజేయడంతో గవర్నర్ అసంతృప్తిని పక్కనపెట్టాల్సి వచ్చిందని విజయన్ మంత్రివర్గ సభ్యులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి అభిప్రాయం లేకుండా గవర్నర్ ఎవ్వరినీ తొలగించేందుకు అధికారం లేదని, అలాగేసూచించినా తిరస్కరించే హక్కు ముఖ్యమంత్రికి ఉందన్నారు. కేరళలో యూనివర్సిటీలు అనుసరిస్తున్న విధానాలు తప్పితే ఇతర ప్రాంతాల్లోని ప్రజలు కొన్ని ఆచారాలు సాంప్రదాయాలకు అలవాటుపడి పోయారని, ఉత్తంప్రదేశ్ వంతి వాటిలో మరింతగా ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమని వ్యాఖ్యలుచేసారు. అయితే గవర్నర్ పరంగా చూస్తే బాలగోపాల్ కేరళ యూనివర్సిటీ కర్తవ్యవత్తొమ్ క్యాంపస్‌లోజరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించే ఈ పరోక్ష వ్యాఖ్యలుచేసారన్నారు. బాలగోపాల్ వ్యాఖ్యలపైనే గవర్నర్ సమీక్షించి వెంటనే తొలగించాలనికూడా సూచించారు. ఇలాంటి వ్యాఖ్యలవల్ల జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లుతుందన్నారు. బాలగోపాల్‌చేసినవ్యాఖ్యలు రాజ్యాంగపరంగా సవాల్‌చేసేవిధంగా ఉన్నాయని అంతేకాకుండా ప్రతిరాష్ట్ర గవర్నర్‌ను బయటి రాష్ట్ర వ్యక్తులనే నియమించాలన్న రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా గవర్నర్ తన వ్యాఖ్యల్లో కేరళ విద్యామంత్రి, న్యాయమంత్రులు తనపై వ్యక్తిగత వ్యాఖ్యలతో దాడికి దిగారని, వ్యక్తిగతంగా ఎంతో బాధించాయన్నారు. బాలగోపాల్‌చేసిన వ్యాఖ్యలపై స్పందించకపోతే తన విధులపట్ల తానునిర్లక్ష్యం వహించినట్లేనని పేర్కొన్నారు. అంతేకాకుండా కేరళ గవర్నర్ కేరళ యూనివర్సిటీల చట్టాలసవరణ బిల్లు,కేరళ లోకాయుక్త సవరణ బిల్లులపై సంతకం చేసేందుకు కూడా తిరస్కరించారు. కేరళ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను కూడా గవర్నర్ అభ్యంతరం తెలిపారు. పౌరసత్వ సవరణ చట్టం, కేంద్ర వ్యవసాయ చట్టాలపై కేంద్రానికి వ్యతిరేకంగాచేసిన చట్టాలపైనా గవర్నర్ అభ్యంతరం వ్యక్తంచేసారు.

# ఉక్రెయిన్ డర్టీబాంబ్ ప్రయోగంపై రష్యా కలవరం

**మాస్కో, అక్టోబరు 26:** అత్యంత ప్రమాదకరమైన డర్టీబాంబ్‌ప్రయోగంపై ఉక్రెయిన్ కసరత్తులుచేస్తోందన్న వ్యూహాలపై రష్యా రక్షణ మంత్రి సెర్గేయి షోయిగు స్పందించారు. మాస్కోరక్షణ మంత్రిత్వశాఖకు అందిన సమాచారం మేరకు చైనా రక్షణమంత్రి వేయిఫెంగీతో చర్చల్లో డర్టీబాంబ్ ప్రస్తావించిందని వాదిస్తోంది. ఆర్మీజనరల్ షోయిగుఇందుకు సంబంధించి రష్యా ఆందోళనను చైనాకు తెలియజేసినట్లు తెలిపారు. డర్టీబాంబు వినియోగిస్తే సంభవించే పరిణామాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయని తెల్లడించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లోజరిపిన టెలిఫోన్ సంభాషణలో కూడా షోయిగు ఇదే అంశం ప్రస్తావించారు. రేడియోధార్మిక ప్రకంపనలతోకూడిన బయోలాజికల్, రసాయనిక ముడి వనరులు ఉపయోగించి తయారుచేసిన ఈ బాంబు అత్యంతప్రమాదకరమని తెలుస్తోంది. ఉక్రెయిన్ తనకున్న నాటో సహకారంతోనే ఈ బాంబు వినియోగించాలని ప్రయత్నిస్తోందని వాదించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉక్రెయిన్‌నుంచి డర్టీబాంబ్ ముప్పు ఉందని ఉక్రెయిన్ రష్యాపై పైచేయి సాధించేందుకు ఇలాంటి విద్రోహక, ఉగ్రవాదచర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచదేశాలకు ఉక్రెయిన్ వైఖరిని మరింత వివరంగా తెలియజెప్పే లక్ష్యంతో మాస్కో ఉందని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్య వైఖరిని బాహ్యప్రపంచం కూడా తెలుసుకోవాల్సి ఉందని పెస్కోవ్ తెలిపారు.

# ప్రధానిగా రిషి తొలి కేబినెట్ సమావేశం



**లండన్, అక్టోబరు 26:** ప్రధానిగా బాధ్యతలుస్వీకరించిన బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్ తన మొట్టమొదటికేబినెట్‌సమావేశం నిర్వహించారు. బాధ్యతలుస్వీకరించిన తొలిరోజు తన కేబినెట్ సభ్యులందరినీ కలుసుకున్న సునక్ విపక్ష నాయకుడు కైర్ స్టార్మర్‌నుంచి పార్లమెంటులో ప్రశ్నలను ఎదుర్కోనున్నారు. ప్రధానమంత్రి ప్రశ్నలు(పిఎంక్యూ) అనేది యుకె రాజకీయాల్లో వారంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా నిలుస్తుంది. పార్లమెంటు హౌసాఫ్ కామన్స్ సమావేశంలోనే ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతుంది.ఎంపిలు ఏ అంశానికి సంబంధించి ప్రశ్నలు సంధించినా రిషిసునక్ ప్రధాని హోదాలో సమాధాలనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతిపక్ష నేత ఈసందర్భంగా పిఎంక్యూలో ఆరు ప్రశ్నలుసంధిస్తారు. ఆర్థిక మంత్రిగా జెరేమీ హంట్‌నే కొనసాగించిన రిషిసునక్ తన కీలక కేబినెట్ నియామకాలన్నింటినీ ముందురోజే పూర్తిచేసారు.

అలాగే భారతీయ సంతతికే చెందిన స్యూయెల్లా బ్రేవర్‌మాన్‌ను మళ్లీ హోంమంత్రిగానే నియమించారు. విదేశాంగమంత్రిగా జేమ్స్ క్లెవర్లీని కూడా యధాతథంగా కొనసాగించారు. తన కేబినెట్‌లో విబిన్న వర్గాలకు చెందిన అందరినీ చేర్చుకోవడంద్వారా కన్సర్వేటివ్‌పార్టీని మరింత సమైక్యంగా ఉంచేందుకు కృషిచేస్తామని సునక్ హామీ ఇచ్చారు. అయితే బ్రేవర్‌మాన్ పునర్నియామకాన్ని విపక్ష లేబర్‌పార్టీ విమర్శించింది. అయితే సునక్ కేబినెట్‌సభ్యులు మాత్రం బ్రేవర్‌మాన్ నియామకాన్ని సమర్థించారు. అంతేకాకుండా లిజ్‌ట్రస్ తాను తప్పుచేసానని క్షమాపణలుకూడా కోరిన అంశాన్ని సునక్‌కేబినెట్ సభ్యులు గుర్తుచేసారు. బ్రేవర్‌మాన్ సరిహద్దులను పటిష్టంచేసి నేరాలను కట్టడిచేయడం శాంతిభద్రతలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిగా సునక్ ఎంపికయ్యే డీల్‌లోభాగంగానే బ్రేవర్‌మాన్‌కు తిరిగి పదవిని కట్టబెట్టారని లేబర్‌పార్టీ విమర్శించింది. 42 ఏళ్ల సునక్ భారతీయ సంతతికి చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. బ్రిటన్ 210ఏళ్ల చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతేకాకుండా బ్రిటన్‌లో మొట్టమొదటి హిందూ ప్రధానమంత్రిగా పగ్గాలుచేపట్టారు.

# 27,28 తేదీల్లో రాష్ట్రాల హోంమంత్రుల సదస్సు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోడీ వచ్చే శుక్రవారం రాష్ట్రాల డిజిపిలు, హోంమంత్రుల చింతన్‌శివిర్‌లో ప్రసంగిస్తారు. 27,28 తేదీల్లో హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో ఈసదస్సు జరుగతుందని పిఎంఒ వెల్లడించింది రాష్ట్రాల హోం కార్యదర్శులు, సిపిఎఫ్, సిపిఒలు, డైరెక్టర్ జనరల్లు కూడా దీనికి హాజరవుతారని పిఎంఒ తెలిపింది. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో మోడీ ప్రకటించిన ఐదు ప్రతిజ్ఞల ప్రకారం అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై విధాన రూపకల్పనకు జాతీయ ధృక్పథాన్ని అందించేందుకు ఈకసరత్తుచేస్తున్నట్లు పిఎంఒ ఒక ప్రకటన జారీ చేసింది. సహకార సమాఖ్య స్ఫూర్తితోకూడిన శివిర్ కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలలో వివిధ వాటాదారులమధ్య ప్రణాళిక సమన్వయంతో మరింత సమన్వయాన్ని తెస్తోంది. పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్, క్రిమినల్ న్యాయవ్యవస్థలో ఐటి వినియోగం పెరుగుదల భూ సరి హద్దు నిర్వహణ, తీరప్రాంతభద్రత, మహిళల భద్రత ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఇతర అంశాలపై ఉన్నతాధి కారులంతా చర్చలు జరుపుతారు. 2047 నాటికి నవీనభారతావని సృష్టి ప్రధాన లక్ష్యంగా ఈ ఐదు ప్రతిజ్ఞలు అమలవుతాయని మోడీ తెలిపారు. దాస్య శృంఖలాలకు చెందిన అన్ని జాడలను చెరిపివేసి భారత దేశ వార సత్వంపై ప్రతిష్టను పెంపొందించి ఐక్యతను కాపాడుకోవడం ఒకరివిధులను మరొకరు పరస్పరం చర్చించి అవగాహన పెంచుకోవడమే లక్ష్యంగా రాష్ట్రాలహోంమంత్రుల సదస్సు జరుగుతుందని అంచనా.

# పీఠాధిపతి ఆత్మహత్య వెనుక మహిళ హనీట్రాప్

**బెంగళూరు, అక్టోబరు 26:** కర్ణాటకలో 45 ఏళ్ల లింగాయత్ పీఠాధిపతి గత సోమవారం జరిగిన ఆత్మహత్యవెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు గుర్తించారు. ఒక మహిళ తన విడియోకాల్స్‌తో ఆయనను బ్లాక్‌మెయిల్‌చేసిందని చెప్పారు. ఒక మహిళతో పీఠాధిపతి ప్రైవేటు కదలికలను మరో మహిళ తన ఫోన్‌లో రికార్డుచేసిందనితెలిపారు. ఇదే అంశాన్ని సదరు పీఠాధిపతి తన సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారని వెల్లడించారు. ఒక గుర్తుతెలియని మహిళ ఈ దారుణానికి పాల్పడిందని సూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. దీని వెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు తెలిపారు. కర్ణాటకలోని రామనగర జిల్లాలోని కంచుగల్ బండే మఠంలో తన ప్రార్థనా గదిలో పీఠాధిపతి బసవలింగస్వామి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తనను పీఠాధిపాతి స్థానంనుంచి తొలగించేందుకు కొందరు కుట్రలుచేస్తున్నారని స్యూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. ఇదే విషయం కూడా పోలీసులు ధృవీకరించారు. నాలుగు అసభ్యకర విడియోలను విడుదలచేయడం ద్వారా ఒక మహిళతోపాటు మరికొందరు ఆయన్ను వేధించారని తెలిపారు. ఆ వ్యక్తులకు సంబంధించిన వివరాలు తమకు తెలుసునని తెలిపారు. ఆయన ఆత్మహత్యవెనుక మఠంలోని, మఠం వెలుపలి రాజకీయాలు కారణం అని పోలీసులు వెల్లడించారు. కొందరు పీఠాధిపతులకు రాజకీయ నాయకులతో బలమైన పరిచయాలున్నాయని, వీరు ఇతర పీఠాధి పతులను దెబ్బతీసేలా వ్యవహరిస్తుంటారన్నారు. అయితే ఈ స్వామి హత్యవెనుక రాజకీయ కారణాలు లేవన్నారు. ఈ ఆత్మహత్యను అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. 400 ఏళ్లక్రితం స్థాపించిన మఠంలో ఆత్మహత్యకు పాల్పడిన పీఠాధిపతి 20 ఏళ్ల వయసులోనే మఠాధిపతిగా బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించి వజ్రోత్సవాలు కూడా నిర్వహించుకున్నారు.



# కరెన్సీనోట్లపై దేవుళ్ల చిత్రాలతో ఆర్థిక వృద్ధి
### ప్రధానిమోడీకి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సూచన

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోడీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరుదైన విజ్ఞప్తి చేశారు. కొత్త కరెన్సీ నోట్లపై మహాత్ముడి చిత్రంతో పాటు లక్ష్మి, విఘ్నేశ్వరుడి దేవతా రూపాలను ఉంచాలని కోరారు. కొత్త కరెన్సీ నోట్లపై ఒకవైపు మహాత్మాగాంధీ చిత్రాన్ని, మరోవైపు దేవతా మూర్తులు లక్ష్మి గణేశుడి రూపాలను ఉంచవచ్చు. దేవతల చిత్రాలు ఉంచడం వల్ల దేశం అభివృద్ధిమార్గంలో పయనించేందుకు ఉపయోగపడుతుంది. మనం శ్రమించినా దైవం ఆశీస్సులు లేకపోతే మన ప్రయత్నాలు ఫలించవు. అందుకే నోట్లపై వారి రూపాలు చిత్రించాలని ప్రధాని మోడీని అభ్యర్థిస్తున్నాను. ఇండోనేషియాలో ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఆ దేశ నోట్లపై గణేశుడి చిత్రం ఉంటుంది. ఇండోనేషియానే చేయగలిగినప్పుడు మన వల్ల ఎందుకు కాదు? డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తుండటంతో దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కుంటోంది.

దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు మన ప్రయత్నాలతో పాటు దేవుడి ఆశీస్సులు కూడా అవసరం అని వ్యాఖ్యానించారు. దీనిపై త్వరలో ప్రధాని మోడీకి లేఖ రాస్తానని వెల్లడించారు. దేవుళ్ల గురించి ఆప్ నేతల మాటతీరు వేరేగా ఉండేది. వారు ఇంకా పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎన్నికల వేళ ఇప్పుడు కొత్త యత్నాలు చేస్తున్నారు.

రామ మందిరాన్ని వ్యతిరేకించిన వారు, కశ్మీరీ పండిట్ల వలసలు అబద్ధమని వ్యాఖ్యానించినవారు ఇప్పుడు కొత్త ముసుగు ధరించారు. ప్రస్తుతం కేజ్రీవాల్ రాజకీయాలు యూ టర్న్‌తీసుకుంటున్నాయి అని బిజెపి నేతలు కేజ్రీవాల్‌సూచనను తీవ్రంగా విమర్శించారు.

# ప్రపంచదేశాల్లో 63.39 కోట్లకు పెరిగిన కేసులు
## 65.86 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విజృంభిస్తూనే ఉంది. బుధవారం నాటికి 63.39 కోట్లమందిక ఇకరోనాసోకి 65.86 లక్షలమందిచ నిపోయారు. మరో 36,204 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.29 కోట్లవరకూ ఉంటే మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.37 కోట్లకు కేసులుపెరిగి 19.38 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.73 లక్షలమంది వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.75 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7788 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.30 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 14.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా 3,14,031 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,57,786 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకగా మరో 4,08,022 మందిపరిస్థితిసీరియస్‌గా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా రోగులుంటే వారిలో 21,489 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగామరో 2,16,756 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

# కుప్వారాలో మిలిటెంట్ హతం



**శ్రీనగర్, అక్టోబరు 26:** టెర్రిస్టుల ఏరివేత కార్యాచరణలోభాగంగా భద్రతా బలగాలు బుధవారం ఒక మిలిటెంట్‌ను మట్టుబెట్టారు. కుప్వారా జిల్లాలోని వాస్తవాధీన రేఖవద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మిలిటెంట్‌ను లొంగిపోవాలని హెచ్చరికలుచేయగా కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులుజరిపాయి. సరిహద్దురేఖవద్ద కర్ణాహ్ సెక్టార్‌లోని సుద్‌పోరా ప్రాంతంలో ఈ కాల్పులుజరిగాయి ఒక విదేశీ ఉగ్రవాది ఈ ఎదురుకాల్పుల్లోచనిపోయినట్లు తెలిపారు. ఏవిధంగా సరిహద్దుల్లోకి చొరబడింది ముందు స్థానికంగా ఆరాతీస్తున్నారు. అలాగే ఈ విదేశీ టెర్రిస్టు ఏప్రాంతంనుంచి భారత్‌లోకి చొరబడిందీ అన్న వివరాలను కూడా భద్రతా బలగాలు రాబడుతున్నాయి.

# నోబెల్ వేడుకలకు రష్యా, బెలారస్ రాయబారులకు నో

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** నోబెల్ ఫౌండేషన్ ఈసారి వేడుకలకు ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యా, బెలారస్ రాయబారులు స్టాక్‌హోంలో నిర్వహించే వేడుకలకు ఆంక్షలు విధించారు. స్వీడన్ డెమొక్రాట్లను మినహాయించాలన్న గత నిర్ణయంలో కూడా మార్పులేదని నోబెల్‌ఫౌండేషన్‌ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా నోబెల్ ఫౌండేషన్ అత్యుత్తమ పరిశోధనలు జరిపిన వారికి ఈ బహుమతులను ప్రధానంచేస్తుంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా నోబెల్ ఫౌండేషన్ ఈసారి రష్యా, బెలారస్ రాయబారులను ఆహ్వానించకూడదని నిర్ణయించింది. స్టాక్‌హోంలో జరిగే ఈ వేడుకలకు ఈ రెండుదేశాల రాయబారులకు ఆంక్షలు ఉన్నాయి. అలాగే స్వీడన్‌పార్లమెంటులో అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని, అయితే యాంటి ఇమిగ్రేషన్ స్వీడన్ డెమొక్రాట్లు మినహా అందరినీ ఆహ్వానించనున్నట్లు కమిటీ ప్రకటించింది. అలాగే అతివాద సిద్ధాంతాలున్న వాటికి దూరంగా ఉండాలనినిర్ణయించింది. గతసెప్టెంబరు 11వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎన్నికయిన అతిపెద్ద పార్టీ ఈసారి అతివాద భావజాలం ఉన్న పార్టీని కూడా కూటమిలోకి ఆహ్వానించింది. ఈసారి ఆ పార్టీలు 20శాతానికిపైగా ఓట్లు సాధించాయి. నోబెల్ బహుమతులు అనేవి సైన్స్, సంస్కృతి, మానవత్వం, అంతర్జాతీయతత్వం ఆధారంగా ఎంపికచేయబడతాయని అందువల్ల యాంటి ఇమ్మిగ్రేషన్ డెమొక్రాట్ వంటి వారికి మినహాయింపు ఉండదని వెల్లడించారు నోబెల్ బహుమతులు ప్రతి ఏటా డిసెంబరు 10వ తేదీ ప్రధానంచేస్తారు. నోబెల్ వ్యవస్థాపకుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1896నాటి వర్ధంతిని పురస్కరించుకుని ఆరోజేనే ఈ వేడుకలునిర్వహిస్తారు.

# ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు పూర్తిగా సహకరిస్తా సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రత్యర్థి సీనియర్ నాయకుడు శశిథరూర్ పేర్కొన్నారు. బుధవారం ఎఐసిసి కార్యాలయంలో పార్టీ అధ్యక్షబాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఆయన వివిధ సీనియర్లతో కలిసి చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ఖర్గేకు పూర్తి సహకారం అందిస్తామని మాజీ అద్యక్షురాలుసోనియా సమక్షంలోనే థరూర్ స్పష్టంచేసారు. కాంగ్రెస్‌పార్టీని మరింతముందుకు తీసుకెళ్లే క్రమంలో ఖర్గేకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఖర్గే,సోనియాలతో కలిసి కూర్చుని ఉన్న ఫోటోను ఆయన పోస్టుచేసారు. అంతకుముందు బాధ్యతల స్వీకరణపై ఆయన మల్లిఖార్జున్ ఖర్గేకు అభినందనలు తెలిపారు. 80ఏళ్ల ఖర్గే ఎన్నికల్లో 66 ఏళ్ల థరూర్‌పై విజయం సాధించారు. అధ్యక్ష ఎన్నికల్లో 84శాతం ఓట్లను ఆయన సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా థరూర్‌కు కేవలం 1072 ఓట్లు మాత్రమే వచ్చాయి.

# నా జీవితంలో ముఖ్యమైన రోజు ఇది: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు26:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఈ రోజు తనకు ఎంతో ముఖ్యమైనదని మల్లిఖార్జున ఖర్గే వెల్లడించారు. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మల్లిఖార్జునఖర్గే పార్టీ 98వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకా రం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఖర్గే మాట్లా డారు. తనమీద విశ్వాసం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా గెలిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలతో పాటు సోనియాగాంధీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ఒక కార్మికుడి కొడుకు, పార్టీ సాధారణ కార్యకర్త ఈ రోజు ఇలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం కలలో కూడా ఊహించలేమని ఖర్గే భావోద్వేగానికి లోనయ్యారు. తన అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను కాపాడుకోవడం, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం మనందరి ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం గర్వించదగ్గ విషయమని ఖర్గే పేర్కొన్నారు. సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమన్నారు. దేశ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌తో లక్షలాది మంది కలిసి నడుస్తున్నారని తెలిపారు.

రాహుల్ భారత్ జోడో యాత్ర లక్ష్యాన్ని వృధా కానివ్వబోమని ఖర్గే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా పెద్ద బాధ్యతని పేర్కొన్నారు. ఇంతకాలం తాను చిత్తశుద్ధితో తన విధులను నిర్వర్తించానని, ఇప్పుడు ఖర్గే కూడా అదేవిధంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.




# కారుంబాబుపేలుడు కేసు ఎన్ఐఎకు అప్పగింత
## సిఎం స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

**చెన్నైఅక్టోబరు 26:** కోయంబత్తూరులో జరిగిన కారు బాంబు పేలుడు కేసును జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షతన ఉన్న ఉన్నతస్థాయి కమిటీ ఇలాంటికేసుల్లో అంతర్‌రాష్ట్ర దర్యాప్తులు, అంతర్జాతీయ లింకులు కూడా ఉండటంతో ఈకేసును ఎన్ఐఎకు అప్పగించాలని సమావేశంలోనిర్ణయించారు. అంతేకాకుండా ఇలాంటిసంఘటనలు పునరావృతం కాకుండా మరింత కఠినమైన భద్రతా ఏర్పాట్లుచేయాలని సిఎం స్టాలిన్ ఆదేశించారు. కరుంబుకడై, సుందరాపురం, కవుందంపలయంప్రాంతాల్లో కొత్త పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేసి భద్రతను మరింత కట్టుదిట్టంచేయాలనినిర్ణయించారు. జనరద్దీ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని సిసి కెమేరాలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించారు. కోయంబత్తూరులో మరింతగా దృష్టిపెట్టాలని ఇంటెలిజెన్స్ విభాగాన్ని మరింత పటిష్టంచేయాలని ఆదేశాలు జారీచేసారు. రాష్ట్రంలోని శాంతిభద్రతలపరిస్థితిపైనా సమావేశంలో చర్చించారు. ఈనెల 23 వతేదీ కోయంబత్తూరులోని ఉక్కడంలో జరిగి ఈ పేలుడు సంఘటనపై స్థానిక పోలీస్ దర్యాప్తును కూడా సమీక్షించారు. ప్రధాన కార్యదర్శి వి.ఇరై అంబు, హోం కార్యదర్శి కె.ఫణీందర్‌రెడ్డి, డైరెక్టర్‌ఘనరల్ సి.సైలేంద్రబాబు, అదనపు డిజిపి ఇంటిలిజెన్స్ ఎస్ దేవిడ్సన్ దేవాసీర్వాదం, ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

## రూ.50 లక్షలు విలువైన 40 ద్విచక్రవాహనాలు స్వాధీనం - ఏడుగురు నిందితులు అరెస్టు - నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి



ద్విచక్రవాహనాల దొంగల ముఠా అరెస్టు చూపుతున్న చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసులు

**చిత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చిత్తూరు పరిసరాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే ఓ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం పోలీసులు పట్టుకొన్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు 50 లక్షల రూపాయల విలువైన 40 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని ఏడు మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ అంతర్‌రాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగల ముఠా పాల్పడిన నేరాలను వెల్లడించారు. చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడిపాల ఎస్ఐ కె.రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బంది గుడిపాల మండల పరిధిలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో ఎంసిఆర్ క్రాస్ వద్ద ఉదయం 6 గంటలకు వాహనాల తనిఖీ చేస్తుండగా చిత్తూరు

వైపు నుండి మూడు ద్విచక్రవాహనాల్లో ఏడు మంది వ్యక్తులు తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తమ మోటర్ సైకిళ్ళను ఆపకుండా వెళ్ళిపోవడానికి ప్రయత్నించగా గుడిపాల ఎస్ఐ కె.రాజశేఖర్, సిబ్బంది వెంబడించి వారిని పట్టుకొన్నారు. ఈ మేరకు పట్టుబడిన వ్యక్తులను విచారిస్తే వీరు ద్విచక్రవాహనాల దొంగతనాలు చేసే ముఠా సభ్యులుగా వెలుగు చూసింది.

ఈ మేరకు వారి వద్ద లభ్యమైన మూడు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు వివిధ ప్రాంతాల్లో దొంగలించి వుంచిన 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో తమిళనాడు రాష్ట్రం వేలూరు కాట్పాడి తాలుకా కాళియమ్మన్‌వీధికి చెందిన డి.సతీష్(27), వళ్ళత్తూరుకు చెందిన రాజీవ్‌గాంధీ(36), గుడియాత్తం కాట్పాడి రోడ్డుకు చెందిన డి.గోకులకన్నన్(22), కాట్పాడి కంగైనెల్లూరుకు చెందిన పి.యువరాజ్(23), రాణిపేట జిల్లా వాలజా తాలుకా, సత్యనగర్‌కు చెందిన వి.హరి(20), బి.అకాష్(20), బాల(20)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ద్విచక్రవాహనాల దొంగల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన గుడిపాల ఎస్ఐ రాజశేఖర్, ఐడి పార్జీ సిబ్బందిని చిత్తూరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు సుశిక్షితులు కావాలి

## - మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే అర్హత సాధించేందుకు విద్యార్థులు సుశిక్షితులు కావాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని పతకాలు సాధించి జగ్గయ్యపేటకు ఖ్యాతి సమపార్జించాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఉత్సాహ పూర్వకంగా యువతకు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు ఆటపాటలకు దూరమయ్యారన్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రో బాల్, లాంగ్ జంప్, హై జంప్, షటిల్ తదితర క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్ర-జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు కూడా జగ్గయ్యపేట నుండి క్రీడాకారులు తమ ప్రతిభతో ముందుకు రావాలని కోరుతున్నారన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఫిజికల్ డైరెక్టర్ గంటా వెంకటేశ్వర్లు, మండల క్రీడల కన్వీనర్ శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితర పిఇటిలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణ వాసులకోసం గతంలో అసంపూర్తిగా, అసమగ్రంగా నిర్మాణమైవున్న ఈత కొలనును రూ.30 లక్షలతో పరిపుష్టంచేసి ఈనెల 31వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధంచేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఈత కొలను ముగింపు పనులను ఆయన పరిశీలించారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రాష్ట్ర శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలతో ఈప్రాజెక్టును ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రారంభింపజేయనున్నట్లు వెల్లడించారు. ఈత కొలను చుట్టూ ప్రహారీ గోడ, యంత్రాలు, స్విమ్మింగ్ ఫూల్‌లో నీటిని తొలగించేందుకు మినీ మోటార్, ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంటు ప్రత్యేక ట్రాన్స్‌ఫారం, ప్రత్యేక పైపులైన్లు, కావల్సినంత నీటిని ఏర్పాటుచేయటం వంటి పనులను పూర్తిచేసి ప్రారంభానికి



జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు.

సిద్ధం చేస్తున్నామన్నారు.

కాగా ఈకార్యక్రమంలో ఛైర్మన్‌తోపాటు వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పంచాయితీరాజ్ ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగం అధికారి ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఒకటి, ఐదు వార్డుల సరిహద్దులోగల ద్వారకా అపార్ట్‌మెంట్ ముందున్న గ్రావెల్ రోడ్డును అభివృద్ధిపర్చాలని నివాశిత ప్రాంతవాసులు కోరటంతో సమస్యను బుధవారం పరిశీలించిన ఛైర్మన్ వెంటనే మట్టి రోడ్డుకు ఇరువైపులాగల ముండ్ల కంపలను తొలగించటంతోపాటు రోడ్డును అభివృద్ధిపర్చాలని ఇంజనీరింగ్ విభాగాధికారులకు సూచనలిచ్చారు.

# దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

## - దుర్గమ్మకు స్నపనాభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం దర్శనానికి అనుమతి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 26, ప్రభాతువార్త" :** దుర్గమ్మ ఆలయంలో బుధవారం పాక్షిక సూర్యగ్రహణం కారణంగా నిలిపివేసిన దర్శనాన్ని బుధవారం పునరుద్ధరించారు. దుర్గమ్మ ఆలయంలో స్నపనాభిషేకం, గ్రహణానంతర పూజలను ఆగమశాస్త్ర నియమానుసారం అర్చక స్వాములు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతించడంతో భక్తులు పెద్దఎత్తున దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ డి భ్రమరాంబ చర్యలు తీసుకున్నారు.

- ప్రారంభమైన కార్తీకమాస పూజలు:

దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రదోషకాల పూజలను నిర్వహించారు. ఆకాశదీపం ఏర్పాటు కార్యక్రమంలో ఇఓ డి భ్రమరాంబ స్వయంగా పాల్గొన్నారు. కార్తీకమాసం సందర్భంగా సాయం సంధ్యా కాలం నిర్వహించిన సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. సంధ్యాకాంతి దీపాల వెలుగుల్లో దేదీప్యమానంగా స్వామి అమ్మవార్లు భక్తుల సేవలందుకున్నారు.

- కార్తీకమాసం ప్రత్యేక పూజలు:

కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో సాయంకాలం సహస్రదీపాలంకరణ, తదితర పూజలను మాసాంతం వరకు నిర్వహిస్తామని ఇఓ పేర్కొన్నారు.

- దుర్గమ్మ సేవలో తిరువన్నామ్మలై స్వామిజి:

దుర్గమ్మను బుధవారం తమిళనాడు లోని తిరువన్నామ్మలైకు చెందిన శ్రీశ్రీశ్రీ నందాల్‌మఠం మరియు అఖిల భారత తిరునెల్లాయ్ చలివాది పురాతీన శ్రీమత్ పరసమయం కొలరినాథర్ మఠంయొక్క 39వ తరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివరాజ జ్ఞానాచార్య



సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

గురు స్వామిగల్‌వారు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేసిన ఇఓ అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.

- గాజుల అలంకరణ

ఈనెల 27న జరిగే గాజుల అలంకరణకు సంబంధించిన ఏర్పాట్లను ఇఓ డి భ్రమరాంబ పర్యవేక్షించి తగు సూచనలు చేశారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని విశాఖపట్నానికి చెందిన డబ్బీరు నారాయణ, సావిత్రమ్మల పేరిట డా డి గణపతి పట్నాయక్ అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



ఇఓ కు విరాళమందిస్తున్న దాతలు

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

## - సోమవారాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



విద్యుత్‌వెలుగుల్లో బిక్షాల గోపురం దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. ఈ నేపధ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు. కార్తీక మాసం సోమవారాల్లో అత్యధిక రద్దీ ఉంటుంది. సాధారణంగానే రద్దీ ఉంటుంది. ఇక కార్తీక మాసం కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చిన మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వివరించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం విశేష రోజుల గురించి తెలిపారు. కార్తీక మాసం ఈ నెల 26నుంచి వచ్చే నెల 23 వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 31న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపలచిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పారోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రో జూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. ఈనెల 30న స్కందషష్టి, 31న మొదటి కార్తిక సోమవారం వస్తుందన్నారు. నవంబర్ 1న కోటి సోమవారాల వ్రతాలు ప్రారంభం అవుతాయని ఈ మేరకు నిర్ణయించినట్లు వివరించారు. ఈ నెల 7న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 13న లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 14న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు. 8న ప్రధాన ఉత్సవాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రధాన ఉత్సవాలు ఉన్నాయన్నారు. నవంబర్ మాసం 8న పలు కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 8న కార్తీక పౌర్ణమి వచ్చిందన్నారు. అదే రోజు సాయంత్రంచంద్రగ్రహణం వస్తుందన్నారు. మంగళవారం సాయంత్రం 5.45 గంటల నుంచి సాయంత్రం 6.19 గంటల వరకు ఉంటుందన్నారు. మోక్ష కాలంలో శ్రీజ్ఞాన ప్రసూనాంబసేమత శ్రీకాళహస్తీశ్వరునికి శాంతి అభిషేకం నిర్వహిస్తామన్నారు. తరువాత అభిషేకం, నైవేద్యం, దీపారాధన, శైవాగం ఆచారం ప్రకారం నిర్వహించబడుతుందన్నారు. ఆర్థిక సేవలు, రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం 4వ కాలంలో అభిషేకాలు మాత్రమే నిర్వహిస్తామన్నారు. నవంబర్ 9న బుధవారం కృత్తికా నక్షత్రం రోజున సద్యోముక్తి చిన్న నందిసేవ నిర్వహిస్తామన్నారు. నవంబర్ 23న 108కలశాలతో కలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. కుంభం, తిరుప్పావడ బిల్వములు, కుంకుమ నదిలో నిమజ్జనం చేస్తామన్నారు.

# 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** విజయవాడలోని మూలపాడు క్రికెట్ స్టేడియంలో 28 నుండి 30వరకు 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏపి అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ పి.సురేష్‌కుమార్ వెల్లడించారు. బుదవారం ఏపి అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు పాల్గొంటున్నాయని తెలిపారు. జస్టిస్ ఎవి శేషసాయి, న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి, జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ డివిస్ సోమయాజులు, ఇతర ప్రముఖులు ఏపి హైకోర్టు అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఏపి బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, ఏపి బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ రాజేంద్రరెడ్డి, సంతానకృష్ణన్ ఇండియన్ అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఈ వేడుకకు రానున్నారని, 30న ముగింపు సభకు ముఖ్య అతిథిగా జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, గౌరవ అతిథిగా జస్టిస్ డి.రమేష్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ రవి చమలపాటి, చలసాని ఆంజనేయులు, ఏపి అడ్వకేట్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

# శివయ్య సన్నిధిలో కార్తీక మాసం దీపాల శోభ



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లుచేపట్టినట్లు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు బుధవారం తెలిపారు. ఈ మేరకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టామన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి పడమర వైపు ఉన్న నాగాల పుట్టల వద్ద దీపాలు వెలిగించుటకు అలాగే బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు. గతానుభవాలతో ఏర్పాట్లును ఇంజనీరిగ్ విభాగం చేపట్టారని సాగర్‌బాబు వివరించారు. 29న నాగుల చవితి: కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 29న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు.

# విద్యార్థులకు ఆయుధాల గురించి వివరించిన నగర పోలీసులు

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమం




**విజయవాడ క్రైం,అక్టోబరు 26,ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పరిధి లోని పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఈ నెల 21 నుండి 10 రోజుల పాటు ఓపెన్‌హౌస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసు కార్యాలయం వద్ద ఓపెన్‌హౌస్ కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, వైర్‌లెస్ సెట్, యల్‌హ హెచ్‌ఎంఎస్, కెమేరాలు, డయల్ 112, 14400, 14500, 1930, దిశ యాప్ తదితరాల గురించి వివరించారు. కళాశాల యాజమాన్యాలు, స్కూలు యాజమాన్యాలు, తప్పని సరిగా విద్యార్థిని, విద్యార్థులు ఓపెన్‌హౌస్ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా కోరారు.

# రూ.29,011 కోట్లతో రైలు మార్గాల నిర్మాణానికి సర్వే

## మిషన్ 3వేల మిలియన్ టన్నుల సరుకు రవాణే లక్ష్యం

## ప్రణాళిక సిద్ధం చేసిన రైల్వే శాఖ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త:** . రైల్వే బోర్డు సరుకు రవాణా లక్ష్యాలను సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ 3వేల టన్నుల సరుకు రవాణా లక్ష్య సాధనలో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రూ.29.011 కోట్ల రూపాయలతో మూడవ రైల్వే లైన్, బైపాస్ రైల్వే లైన్‌ల తోపాటు తాజా ప్రతిపాదనలను ఆమోదిస్తూ, రైల్ ఓవర్ రైల్ తదితర పను లను చేపట్టేందుకు వీలుగా తుది స్థితి సర్వే పనులను చేపట్టాలని రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**మూడవ రైల్వే లైన్ :** రైల్వేజోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో సికిం ద్రాబాద్-ఖాజీపేట సెక్షన్ 85.48 కిలోమీటర్ల మూడవ రైల్వే లైన్ సర్వే పను లకై రూ.01, 70, 96,000లు సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లో 183 కి.మీల సర్వేకై రూ.03.66 కోట్లు, విజయవాడ డివిజన్‌లో, విజయవాడ-దువ్వాడల మధ్య 335 కి.మీ.ల సర్వేకు గాను రూ.06.70 కోట్లు, గుంతకల్లురైల్వే డివిజన్ పరిధిలో రేణిగుట-గూడూరు సెక్షన్‌లో 83 కిలోమీటర్ల సర్వే పనులకై రూ.01.66కోట్లు కీలకమైన చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలోని ఓబుళవారిపల్లె-గుంతకల్లు మధ్య 254 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గం పనులకై రూ.05.8 కోట్లు వెరసి మూడు డివిజన్‌ల పరిధిలో 940.48 కిలోమీటర్ల మూడవ రైలు మార్గం పనులను చేపట్టేందుకు సంబంధించిన సర్వేనులకై రూ.18,80,96,000లను రైల్వే బోర్డు మంజూరు చేసింది. **రైల్వే బైపాస్ లైన్లు :** సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని వికారాబాద్‌లోనిర్మించ తలపెట్టిన 2.6 కిలోమీటర్ల బైపాస్ రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.05.20 లక్షలు, విష్ణుపురం-1.37 కిలోమీటర్లకై రూ.02.74 లక్షలు, విజయవాడ (గూడూరు రైలు మార్గంనుంచి గుడిబండ రైలు మార్గానికి అనుసంధానం)-49 కి.మీలకు రూ.98 లక్షలు, నాందేడ్ డివిజన్ పరిధిలోని పర్లివైద్యనాథ్‌లో 1.67 కిలోమీటర్లకు గాను రూ.03.34 లక్షలు, లాతూరు రోడ్డులో 4.56 కి.మీల బైపాస్ రైలు మార్గానికి రూ.09.12 లక్షల చొప్పున మొత్తం 59.2కి లోమీటర్ల బైపాస్ రైలు మార్గాలు నిర్మాణాల సర్వేలకు రూ.01,18,40,000లను రైల్వే శాఖ మంజూరు చేసింది. **తాజా ప్రతిపాదనలు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిదిలోని, పుడి-ఏర్చేడుల మధ్య 23 కిలోమీటర్ల తాజాగాబైపాస్ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.46 లక్షలు, ఎర్రగుంట్లలో 5.5 కిలోమీటర్ల బైపాస్‌రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.11లక్షలు, సికింద్రాబాద్ డివిజన్‌లోని, పిండియల్-హసన్ పర్తిల మధ్య 35 కిలోమీటర్ల బైపాస్ రైల్వే, లైన్ సర్వేకై రూ.70 లక్షలు, వెరసి మొత్తం 63.5 కి.మీలు గలమూడు బైపాస్ రైల్వే సర్వే పనులకై రూ.01.27 లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది.



తారులేచి గోతులు రాళ్లతో జడ్పీ రహదారి, సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా పాలవాగు వంతెన

# ఎంపి కేశినేని గారు! మీరైనా మా తండా రహదారిని అభివృద్ధి చేయండి

**ఎ కొండూరు, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశాతండా గిరిజన ఎస్టీ మహిళ నూతన పంచాయతీ గ్రామం నుండి జాతీయ రహదారి-30 వరకు సుమారు 2.5 కి.మీ జిల్లా పరిషత్ రహదారికి సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించిన తారురోడ్డు తారులేచి, రాళ్లు బైటపడి, గోతుల మయంగా మారడంతో సుమారు 5 సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం సరిగా లేక కేశా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిని సౌకర్యం సక్రమంగా లేని వైనం గురించి తిరువూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివెళ్లి 5 సంవత్సరాలు దాటినా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఈ 2.5 కి.మీ రహదారిపై రాత్రిపూట ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నామని, దీనివల్ల గర్భిణీలు, వికలాంగులు వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని (లంబాడాలు) ఆరోపించారు. ఈ రహదారిపై పాలవాగుపై ఉన్న వంతెనకు సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా వుంది. సైడ్ రెయిలింగ్స్ ఏర్పాటు చేయాలి.

-- ఎంపిగారు.. మీరైనా పట్టించుకోండి..

విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎ కొండూరు మండలం కేశాతండా గ్రామానికి వెళ్లే జడ్పీ రహదారి (ఎన్‌హెచ్-30) నుండి సుమారు 2.5 కి.మీ గత 5 సంవత్సరాలుగా తారులేచి గుంటలతో అధ్వాన్నంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, అందువల్ల తమరైన ఎంపినిధుల నుండి ఈ రహదారిని అభివృద్ధి పర్చి తమ కష్టాలను గట్టెంక్కించాలని కేశా తండా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరిలో డిగ్రీ, పిజి మొదటి సెమిస్టర్ పరీక్షలు

## ఈ యేడాది రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి పరీక్షలు, ఫలితాలు

### అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం (2022-23) నుంచి డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఒకేసారి సెమిస్టర్ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షల అనంతరం ఫలితాలను సైతం ఒకేసారి విడుదల చేసేలా తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి కొద్ది రోజుల క్రితం జరిగిన యూనివర్సిటీల ఉప కులపతుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో డిగ్రీ, పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న 6 యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షలను వేర్వేరుగా నిర్వహించి.. ఫలితాలను సైతం వేర్వేరు సమయాల్లో విడుదల చేసేవారు. ఇలా చేయడం వల్ల కొన్ని అడ్మిషన్లలో ఆలస్యం అవుతూ వస్తోంది. దీనిని గమనించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఈ ఏడాది నుంచి ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంది. వీసీలతో జరిగిన సమావేశంలో కామన్ ఎకడమిక్ క్యాలెండర్‌ను ఇప్పటి వరకు ఉన్న సాంప్రదాయక కోర్సులను అందిస్తున్న 6 యూనివర్సిటీలతో పాటు కొత్తగా ఏర్పాటైన తెలంగాణ మహిళా యూనివర్సిటీ కూడా అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా కామన్ ఎకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 10 నుంచి క్లాసులను ప్రారంభించారు. పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు నెలాఖరు(అక్టోబర్31) నుంచి ప్రారంభించనున్నట్టు నిర్ణయించారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి ఇంటర్నల్ అసెస్‌మెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదిల్లో నిర్వహించనున్నారు. సెకండ్ ఇంటర్నల్ అసెస్‌మెంట్‌ను జనవరి 23, 24, 2023న నిర్వహిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. మొదటి సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 9, 2023 నుంచి ప్రారంభిస్తారు.

**పీజీ విద్యార్థులకు అకడమిక్ క్యాలెండర్**

ఇక పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి ఇంటర్నల్ అసెస్‌మెంట్‌ను డిసెంబర్ 22, 23 తేదిల్లో నిర్వహిస్తారు. సెకండ్ ఇంటర్నల్ అసెస్ మెంట్‌ను ఫిబ్రవరి 9,10..2023 తేదీల్లో నిర్వ హిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు నిర్వహిస్తారు. పీజీ మొదటి సం వత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 27, 2023 నుంచి ప్రారంభించనున్నారు.

# వారంలో డిఎవి స్కూల్ రీ ఓపెన్!

- పాఠశాల విద్య డైరెక్టర్‌తో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు భేటీ
- కండిషన్లతో పాఠశాలను కొనసాగించాలన్న తల్లిదండ్రులు
- గుర్తింపును కొనసాగించాలని కోరిన యాజమాన్యం
- ఇరు వర్గాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించనున్న పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** చిన్నారిపై లైగింకదాడి ఘటన నేపథ్యంలో గుర్తింపు రద్దు చేసిన డీఏవీ స్కూల్‌ను మరో వారం రోజుల్లో రీ ఓపెన్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బుధ వారం పాఠశాల విద్య డైరెక్టర్‌తో స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిశారు. పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని.. కొందరు సిబ్బందిని మార్చి స్కూల్‌ను యధావిధిగా కొనసాగించేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు డైరెక్టర్‌కు విన్నవించారు.. తల్లిదండ్రులు కోరినట్టుగా వ్యవహరించడానికి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉండటంతో వారం రోజుల్లో స్కూల్ రీ ఓపెన్ అయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

ఇటు తల్లిదండ్రుల డిమాం డ్స్‌తోపాటు, యాజమాన్యం తరపున వివరణలను తీసుకున్న పాఠశాల విద్య డైరెక్టర్ నిర్ణయం కోసం ప్రభుత్వానికి నివేదిను ఒకటి, రెండు రోజుల్లో సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రిపోర్టును పరిశీలించిన అనంతరం ప్రభుత్వం డీఏవీ స్కూల్ గుర్తింపు రద్దుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బంజారాహిల్స్‌లోని డీఏవీ పబ్లిక్ స్కూల్ నాలుగేళ్ల చిన్నారిపై స్కూల్ ప్రిన్సిపాల్ డ్రైవర్ లైగింక వేధింపులకు పాల్పడిన ఘటనలో ఆ పాఠశాలకు ఉన్న గుర్తింపును రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అక్కడ చదువుతున్న విద్యార్థులను దగ్గరలోని ఇతర ప్రైవేటు స్కూల్స్‌లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం గుర్తింపు రద్దు చేయడంతో ఆందోళన చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకొని పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే విషయాన్ని పాఠశాల విద్య డైరెక్టర్‌తో బుధవారం జరిగిన భేటీలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు కూడా డైరెక్టర్‌తో సమావేశంలో పాల్గొన్నారు. డైరెక్టర్‌ను కలిసిన అనంతరం పేరెంట్స్ మీడియాతో మాట్లాడారు. కమిషనర్‌కు అన్ని విషయాలు తెలియజేశామని, కమిషనర్ సానుకూలంగా స్పందించారని స్కూల్ అనుమతులపై పునరాలోచించేందుకు అంగీకరించారని పేరెంట్స్ మీడియాకు చెప్పారు. పాఠశాల విద్య డైరెక్టర్‌ను కలిసిన యాజమాన్యం ప్రతినిధులు కమిషనర్ లేవనెత్తిన అంశాలపై వివరణ ఇచ్చినట్టు స్కూల్ యాజమాన్యం తెలిపింది. జరిగిన ఘటనపై విచారం వ్యక్తంచేసి లోపాలను సరిదిద్దుకుంటామని తెలిపారు.

పేరెంట్స్ స్టేట్ మెంట్‌తోపాటు తమ వినతిని కూడా అందిం చినట్టు యాజమా న్యం ప్రతినిధులు మీడియాకు చెప్పారు. పాఠశాల గుర్తింపు రద్దు తొలగించాలని కోరినట్టు యాజమాన్యం తెలిపింది. తమ రిక్వే స్టును ప్రభుత్వం దృష్టికి తీసకెళ్తామని కమిషనర్ చెప్పారని యాజమాన్యం ప్రకటించింది.సానుకూలనిర్ణయం వస్తుందని భావిస్తున్నట్టు యాజ మాన్యం ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాకు చెప్పారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన జూదగాళ్లు



**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** జూదం, పేకాటలు సర్కారు ఎనిమిదేళ్ల క్రితం నిషేధించినా ఎక్కడో ఒకచోట ఇది ఇంకా కొనసాగుతూనే వుంది. ఇందులో వ్య సనపరులుగా మారిన వారు ఇప్పటికీ జూద క్రీడ నుంచి బయటపడలేక పోతున్నారు. ఈ క్రమంలో తాజాగా పుత్లిబౌలిలో ఓ వ్యక్తి సెల్లార్‌లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి మొత్తం 14 మందిని కటకటాల్లో నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 80,135 రూపాయల నగదును, పె ద్ద సంఖ్యలో పేక ముక్కలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. అఫ్జల్‌గంజ్ ప రిధిలోని పుత్లిబౌలిలో గల ఓ సెల్లార్‌లో చంటి శేఖర్ (32) అనే వ్యక్తి ఈ డెన్‌ను కొంతకాలంగా నిర్వహిస్తున్నాడు. తనకు తెలిసిన జూదగాళ్లను ఇక్కడకు రప్పించి వారి చేత పేకాట ఆడించసాగాడు. ఈ క్రమంలో ప్రతీ ఆటకు 500 రూపాయల కమీషన్ తీసుకునేవాడు. అయితే శేఖర్ డెన్ గురించి పక్కా సమాచారం అందుకున్న సెంట్ర ల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం మంగళవారం రాత్రి దాడిచేసింది.ఈసందర్భంగా డెన్ నిర్వాహకుడు శేఖర్‌తోపాటు పుత్లి బౌలికి చెందిన బాజ సాయిబాబా (37), కోఠికి చెందిన ఉపాధ్యాయ రాజారాం (37), మల్లేపల్లి రాజు (36), కరుణాల మల్లేష్ (39),ఉస్మాన్‌షాహికిచెందిన సుశీల్ యాదవ్ (26),గోవింద్ యాదవ్ (27), బేగంబజార్‌కు చెందిన మొగిలగణేష్ (38) మహమ్మద్ హుస్సేన్ (39), కీర్తి ప్రవీణ్ (23), వినోద్ కుమార్ (40), జాంబాగ్‌కు చెందిన బుస్సా సంతోష్ (25), గౌలి గూడకు చెందిన కాబ్లె విషాల్ (23), సిల్వర్ రఘు (32)లుపేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోగా, వీరి వద్ద నుంచి 80,135 రూపాయల నగదును, పేక ముక్కలను జప్తు చేశారు. పట్టు బడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

# కులవృత్తులకు పూర్వవైభవం : మంత్రి కెటిఆర్

## ఘనంగా ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ (తుర్కయంజాల్), అక్టోబరు 26 ప్రభాతవార్త :** కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చే కార్యక్రమం ముదిరాజులతో మొదలైందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం తుర్కయంజల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ వేదా కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసినా ముదిరాజ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ముందు కరెంటు సమస్య, త్రాగు, సాగు నీటి సమస్య, తాంబాలాలుగా మారిన చెరువులు కానీ నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయిన విషయం ప్రజలు గుర్తించాలన్నారు. 67 ఏళ్లలో పరిష్కారం కానీ అనేక సమస్యలు ఈ 8 ఏళ్లలో తీరిపోయాయని, విషతుల్యం లాంటి ఫ్లోరోసిస్ సమస్యకు మిషన్ భగీరథ ద్వారా చెక్ పెట్టిన ఘనత కేసీఆర్‌కు



ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

దక్కుతుందన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చే కార్యక్రమం మత్స్యకారులు, ముదిరాజ్‌లతోనే రాష్ట్రంలో ప్రారంభమైందని, 63వేల మందికి లూనాలను, మోపెడ్ వాహనాలను అందించడంతో పాటు, ఏటా రూ. 110 కోట్లతో రాష్ట్రంలోని 46వేల చెరువుల్లో 28 కోట్లకు పై చిలుకు చేప పిల్లలను ఉచితంగా పంపిణి చేస్తున్నామని పేర్కొన్నారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో మీరే లబ్ది పొందుతున్నారని గుర్తుచేశారు. ప్రతి పేదవాడి మొఖంలో చిరునవ్వు చూడాలననదే కేసీఆర్ లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మునుగోడు జడ్పిటిసినారబోయిన స్వరూపరాణి, చండూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తోకలచంద్రకళ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



నిసా డిఐజి నుంచి కేంద్ర హోం శాఖ అందించిన ట్రోఫితో పాటు అవార్డును అందుకుంటున్న కొత్వాల్ ఆనంద్

# సిటీ కొత్వాల్‌కు హోం శాఖ అవార్డు

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్‌కు మరో ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించింది. కేంద్ర సర్వీసులో భాగంగా 2020-021లో నగర శివార్లలోని హాకింపేట్‌లో గల జాతీయ పారిశ్రామిక భద్రత దళం (నిసా) కు డిజిగా ఆనంద్ పనిచేయడం తెలిసిందే. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా కేంద్ర హోం శాఖ ఆ ధ్వర్యంలో పనిచేసే పారా మిలటరీ బలగాల శిక్షణా సంస్థల పనితీరుపై కేంద్రం అంతర్గతంగా అధ్యయనం చేసింది. ఇందులో నిసాలో గెజిటెడ్ అధికారులకు ఇచ్చే శిక్షణ అత్యుత్తమంగా వుందని కేంద్ర హోం శాఖ నిర్ణయించింది. పారా మిలటరీ బలగాల శిక్షణా సంస్థలు తమ వద్ద శిక్షణకు వచ్చే అధికారులను తీర్చిదిద్దుతున్న తీరును కేం ద్ర హోం శాఖ అన్ని కోణాల్లో పరిశీలించి నిసాకు ఈ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా ఈ అవార్డు ఇటీవల ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మం త్రి అమిత్ షా నిసా ఉన్నతాధికారులకు అందించారు. వాస్తవానికి ఈ అవార్డు అప్పటి నిసా డిజి ఆనంద్ అందుకోవాల్సి వుంది. నగరంలో జరిగిన దసరా వేడుకలు, ఇ తర ఉత్స వాల నేపథ్యంలో ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. దీంతో ఆయన తరపున నిసా ఉన్నతాధికారులు ఈ అవార్డును అందుకున్నారు. కాగా ఈ అవార్డును నిసా డిఐజి శ్రీనివాసబాబు బుధవారం సిటీ కొత్వాల్ ఆనంద్‌కు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల ఆయన కార్యాలయంలో అందజేశారు. అవార్డు సందర్భంగా కేంద్ర హోంశాఖ బహుకరించిన ట్రోఫిని, ప్రశంసా పత్రాన్ని కూడా ఆనంద్‌కు నిసా డిఐజి అందించారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ఒకరు మృతి, ముగ్గురి పరిస్థితి విషమం

## ఏడుగురికి గాయాలు

## పేలుడు ధాటికి ఇళ్లు ధ్వంసం





మృతి చెందిన నారాయణ స్వామి (ఫైల్),ఘటనా స్థలంలో బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

**హైదరాబాద్ (మెట్టుగూడ), అక్టోబరు 26 ప్రభాతవార్త:** మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చిలుకలగూడ దూద్‌బావి ప్రాంతంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో 7మందికి తీవ్రంగా గాయాలకు గురయ్యారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. పేలుడు ధాటికి ఇంటిలోని ఒక భాగం కూలిపోగా, పక్కనే ఉన్న ఇళ్లుకూడా దెబ్బతిన్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పరిసరాల్లోని ఎనిమిది ఇళ్లు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయి. బుధవారం ఉదయం గ్యాస్ లీకవ్వడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఖలిమా బేగం, జాఫర్ నర్సింగరావుల పరిస్థితి క్రిటికల్‌గా ఉండటంతో వారికి మెరుగైన చికిత్స నిమిత్తం యశోద ఆసుపత్రికి తరలించడం జరిగిందని పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. మృతి చెందిన నారాయణస్వామి కుటుంబానికి అండగా ఉంటామని పద్మారావుగౌడ్ హామినిచ్చారు. నార్త్ జోన్ డీసీపీ చందనా దీప్తి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ చందనా దీప్తి మాట్లాడుతూ ఉదయం 8.30 గంటలకు కుటుంబ సభ్యులు స్టవ్ ఆన్ చేయగానే ఈ ప్రమాదంజరిగిందన్నారు. గాయపడ్డవారిలో పేలుడు జరిగిన ఇంట్లోనివశిస్తున్న హాలిమా బేగం(33) ఆమె భర్త జాఫర్(35) వీరితో పాటు పక్క ఇంట్లో ఉన్న నర్సింగ్‌రావు (50) మరో ఇంట్లో శ్రీనివాస్ (40) శైలజ(35), సంజన(14) ఊర్మిళ ఉన్నారని డీసీపీ చెప్పారు. ఈ ఘటన పట్ల ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. సిటీ పోలీస్, క్లూస్ టీం, స్పెషల్‌టీంల ఆధారంగా ఈ ఘటన సిలిండర్ లీకేజీ కారణంగా సంభవించి ఉంటుందని తెలిపారు. ఇంట్లో నివశిస్తున్న హాలీమా బేగంకు రాత్రి మూడు గంటల ప్రాంతంలో గ్యాస్ వాసన వచ్చిందని చెప్పడం జరిగిందన్నారు. స్థానిక కార్పొరేటర్ రాసూరి సునిత, బిజెపి సీనియర్ నాయకులు బండపల్లి సతీష్ వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

# గత వానాకాలం లెవీ గడువు పెంచిన కేంద్రం

## యాసంగిలోనూ మరో 4 లక్షల టన్నులకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 2021-22 వానాకాలం సీజనుకు సంబంధించి లెవీ బియ్యం గడువును నవంబర్ నెలాఖరు వరకూ పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా గత యాసంగి సీజనువిషంలోను మరో 4లక్షల టన్నుల బియ్యాన్ని లెవీగా తీసుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో యాసంగి సీజన్‌కు సంబంధించి మొత్తం 12 లక్షల టన్నుల ఫోర్టిఫైడ్ బాయిల్‌డ రైస్ సేకరణకు మార్గం సుగమమైంది. ఈ మేరకు ఈ విషయాన్నితెలంగాణ ప్రభుత్వానికి తెలియచేసింది. కాగా గతవానాకాలం సీజను లెవీ బియ్యం సేకరణ గడువు పొడిగింపుపై ఇప్పటి వరకూ సందిగ్ధం నెలకొంది. 2021-22 సంవత్సరంలోని వానాకాలం మిల్లింగ్ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగిసింది. ఈ గడువు ముగిసి 25 రోజులు అవుతున్నా దాన్ని పొడిగిస్తుందా లేదా అనేది ఇంత వరకూ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో గత వానాకాలం కస్టమ్ మిల్లింగ్ రైస్ సేకరణ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో గత వానాకాలం లెవీ గడువును పెంచడంతోపాటు, యాసంగి బియ్యం సేకరణలక్ష్యాన్ని పెంచుతూ నిర్ణయించడంతో దీనిపై సందిగ్ధతవీడింది. గత ఏడాది వానాకాలంలో ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 47.04 లక్షల టన్నుల మేర బియ్యాన్ని సేకరించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈగడువు ఈఏడాది ఏప్రిల్ నెలాఖరుతో ముగిసింది. అయితే ఇంకా 19.20 లక్షల టన్నుల బియ్యంపెండింగ్‌లోఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వఅభ్యర్థన మేరకు ఈగడువును పలుదఫాలుగా కేంద్రంపొడిగించింది. ఇందులోభాగంగా సెప్టెంబరు నెలా ఖరువరకూ గడువును పొడిగించినా లెవీ బియ్యాన్ని సరఫరా చేయకపోవడంతో కేంద్రం అసంతృప్తితో ఉంది.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రత్నాకర్‌రావు, సాయిబాబు, బిసిరెడ్డి, సదానందం తదితరులు

## విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

# రేపు 'చలో హైదరాబాద్'

### పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సాయిబాబు ,కన్వీనర్ రత్నాకర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 28న (రేపు) ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలిండియా పవర్ ఇంజనీర్స్ జేఏసీ పిలుపుమేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28న ఉదయం మింట్‌కాంపౌండ్‌లోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్పొరేటర్ కార్యాలయం నుంచి లక్డీకపూల్ మీదుగా ర్యాలీ నిర్వహించిన అనంతరం ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్‌లో సదస్సు జనరపనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి గౌరవ వక్తలుగా ఆల్‌ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ చైర్మన్ శేలేంద్ర దూబే, ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్రిసిటీ ఎంప్లాయిస్ సెక్రటరీ జనరల్ మోహన్‌శర్మ, ఆల్‌ఇండియా ఫెడరేషన్ ఆఫ్ పవర్ డిప్లమా ఇంజనీర్స్ సెక్రటరీ జనరల్ అభిమన్యు ధన్‌కర్, అలాగే ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ నుంచి కె.అశోక్‌రావులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యుత్ సరవణ బిల్లు వల్ల జరిగే అనర్థాలు, వినయోగదారులకు, రైతులకు జరిగే నష్టాలను వివరించడంతోపాటు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో కోచైర్మన్ ఇ.శ్రీధర్, కోకన్వీనర్ పి.బిసి రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులుకుమారస్వామి,వెంకన్నగౌడ్, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతపై జీఎస్టీని తక్షణమే ఎత్తివేయాలి

### తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల జెఎసి

**హైదరాబాద్, అక్టోబరు 26,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం చేనేత రంగంపై విధించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర చేనేత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహకార సంఘాల నాయకులు అవ్వారి భాస్కర్, బాలరాజులు చేనేతరంగంపై కేంద్ర ప్రభుత్వం వైఖరిని



నినాదాలు చేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు అవ్వారి భాస్కర్, బాలరాజు తదితరులు

తీవ్రంగా ఖండించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీకల భూమిక పోషించిన చేనేత రంగాన్ని మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర్యం అనంతరం కేవలం మోదీ ప్రభుత్వం మాత్రమే చేనేతపై పన్ను విధించిందని విమర్శించారు. దీనికి తోడు గత ప్రభుత్వాలు కల్పించిన అనేక సంక్షేమపథకాలను రద్దు చేయడంతో దేశంలో చేనేతరంగం కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మగ్గం మ్యూజియంలో పెట్టే వస్తువులా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం అనంతరం అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 5శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం తోపాటు గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వానివి జూటా హామీలు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రైతుల విషయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వానివి జూటా హామీలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి విమర్శిం చారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలను కేంద్రం మానుకోవాలని ఉద్బోధించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, ఉపాధి హామీని వ్యవసాయనికి లింక్, 60 ఏళ్ల పైబడిన రైతులకు పెన్షన్ వంటి హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ఉద్యాన సాగులో తెలంగాణ టాప్‌లో ఉందన్నారు. మామిడి 3.21 లక్షల ఎకరాలతో దేశంలో రాష్ట్రం 8వ, ఉత్పత్తిలో 4వ స్థానంలో ఉన్నాయని తెలిపారు. మామిడి ఉత్పాదకతలో జాతీయ సగటు హెక్టారుకు 8.17 టన్నులు ఉండగా, రాష్ట్రం 9.24 టన్నులు, కూరగాయల ఉత్పాదకతలో 18.79 టన్నులు ఉండగా, రాష్ట్ర సగటు 24.77 టన్నులు ఉందని వివరించారు. అలాగే మిరప సాగులో 3.88 లక్షల ఎకరాలతో 6.51 లక్షల టన్నుల ఉత్పత్తితో దేశంలో 2వ స్థానం, పసుపు 86 వేల ఎకరాలతో 2వ స్థానం, ఆయిల్‌పామ్ ఉత్పత్తిలో 3.61 లక్షల టన్నుల ఉత్పత్తితో 2వ స్థానంలో ఉందన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలతో రైతు బంధు, రైతు బీమా, సాగునీరు, ఉచిత విద్యుత్, బిందు సేద్యానికి సబ్సిడీ, ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహంతో రైతులు అద్భుతాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

# పప్పు ధాన్యాలు 40 శాతం సేకరణకు కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజనులో రాష్ట్రాల్లో దిగుబడి అయిన పప్పు ధాన్యాల్లో 40 శాతం సేకరించేందుకు కేంద్రం నిర్ణయించింది. గత ఏడాది కంటే ఈసారి 15 శాతం ఎక్కువగా సేకరించనుంది. గత ఏడాది రాష్ట్రాలు ఉత్పత్తి చేసిన పప్పు ధాన్యాల్లో 25 శాతం మేర కేంద్రం కొనుగోలు చేసింది. అయితే ఈ ఏడాది ఈ సేకరణను పెంచింది. ఇందుకు అనుగుణంగా తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో పప్పు ధాన్యాలు ఏమేరకు సాగు చేశారు, ఏ ఏ పంటలను పండించారు, ఎంత దిగుబడి వస్తుంది, అందులో 40 శాతం మేర తీసుకుంటే ఎంత అవుతుందనే వివరాలను సేకరించాలని కేంద్రం జాతీయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్)కు సూచించింది. కాగా తెలంగాణ వ్యాప్తంగా పప్పు ధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 10,36,198 ఎకరాలు కాగా వానాకాలం పంట సమయం ముగిసిన నాటికి 64 శాతం మేర 6,59,202 ఎకరాల్లో కంది, పెసర, మినుము, ఉలవలు తదితర పప్పు ధాన్యాలను రైతులు సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 9,12,785 ఎకరాల్లో పప్పుధాన్యాలు సాగయ్యాయి. ఈ సీజనులో కంది 5,62,007 ఎకరాల్లోను, పెసర 66,869 ఎకరాలు, మినుములు 29,578 ఎకరాల్లోను, ఉలవలు 376 ఎకరాల్లో, బొబ్బర్లు, అనుములు 362 ఎకరాల్లో సాగు చేశారు.

# టిఎస్ఎస్‌పిపై దుష్ప్రచారం చేసిన యూ ట్యూబ్ ఛానల్ నిర్వాహకుడి అరెస్టు

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగం (టిఎస్ఎస్‌పి) పోలీసులపై దుష్ప్రచారం చేసిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తిని సిటీ సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. యూ ట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు అయిన శ్రీనివాస్ రెడ్డి టిఎస్ఎస్‌పి పోలీసులు విధులు గాలికి వదిలి సిఎం కెసిఆర్ ఫాంహౌస్‌లో వ్యవసాయ పనులు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రసారం చేయడం కలకలం రేపింది. ఇదంతా అబద్ధమని టిఎస్ఎస్‌పి చీఫ్ అభిలాష్ బిస్త్ ఖండించడంతో పాటు దీనిపై చర్యలు తీసుకోవాలని ఆమె సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సిటీ సైబర్ పోలీసులు కేసు నమోదు చేసి యూ ట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డిని బుధవారం అరెస్టు చేశారు.

# తెలంగాణకు 60 శాతం ఇతర రాష్ట్రాల కూరగాయలే

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణకు అవసరమయ్యే కూరగాయల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. రాష్ట్రంలో ఏటా 41.75 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా, 23.46 లక్షల టన్నులను మాత్రమే పండిస్తున్నారు. మిగిలిన 18 లక్షల టన్నుల కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు.


ఉత్తరప్రదేశ్ నుండి బంగాళాదుంపలు, కర్నాటక నుండి క్యాప్సికం, క్యారెట్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల నుండి టమాటా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి ఉల్లిగడ్డ, మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేవ్ నుండి పశ్చిమిర్చి తెలంగాణకు దిగుమతి అవుతున్నాయి.

# సామాజిక బాధ్యత పనులు సకాలంలో పూర్తి చేయాలి : సింగరేణి డైరెక్టర్ బలరామ్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (కార్పొరేట్ సమాజిక బాధ్యత (సీఎస్ఆర్)) కింద సింగరేణి సంస్థ చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎస్ఆర్ కింద సింగరేణి సమీప గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి నిమిత్తం ప్రతీ ఏటా వివిధ పనులు చేపడుతోందన్నారు. సింగరేణి అభివృద్ధితో పాటు, అదే సమయంలో సమీపంలోని గ్రామాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. వీటికి సంబంధించి చేపట్టిన పనులను పూర్తి చేసే బాధ్యత జనరల్ మేనేజర్లపై ఉందని చెప్పారు. సింగరేణి సిఎండి శ్రీధర్ కార్మికుల సంక్షేమం, సమీప గ్రామాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల అత్యధిక శ్రద్ధ చూపుతున్నారని, దీనికి అనుగుణంగా ఆయా ఏరియాల్లో అధికారులు కూడా ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ పనుల పురోగతిని వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఎం సురేశ్, సిఎస్ఆర్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెన్‌కో తాడిచెర్ల బొగ్గు గనికి బెస్ట్ ప్రాక్టీస్ అవార్డు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలం గాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్‌కు చెందిన తాడిచెర్ల 1 బొగ్గు గనికి బెస్ట్ ప్రాక్టీస్ అవార్డు లభిం చింది. హైదరాబాద్ రీజియన్ వార్షిక భద్రతా వారోత్స వాల సందర్భంగా బొగ్గు మైనింగ్‌కు సంబంధించి అత్యుత్తమ ప్రాక్టీస్ కింద తాడిచెర్ల బొగ్గు గనిని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డైరక్టరేట్ ఆఫ్ మైన్స్ ఎంపిక చేసింది. 53వ వార్షిక భద్రతా వేడుకల సందర్భంగా ఈ అవార్డును తాడిచర్ల బొగ్గుగని చీఫ్ ఇంజనీర్ పి బాలరాజు,జనరల్ మేనేజర్ మోహన్‌రావులు అందుకున్నారు. దీన్ని పురష్కరించుకుని టిఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు బొగ్గుగని అధికారులను అభినందించారు.



# పవర్‌స్టార్ షూటింగ్‌లో జాయిన్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ చేస్తున్న తాజా ప్రాజెక్టుల్లో హరిహర వీరమల్లు ఉంది.. ఈచిత్రం షూటింగ్ తాజాగా రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభించారు.. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతోంది.. బుధవారం పవన్ కల్యాణ్‌పై కొన్నికీలకమైన సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో పవన్‌కు జోడీగా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీగా రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంలపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.




## తొలి ప్రొడక్షన్‌కు హీరో,హీరోయిన్స్ ఎంపిక




టీమిండియా క్రికెట్ మాజీ కెప్టెన్ ధోనీ ఎంటర్‌టైన్ మెంట్ రంగంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే, ధోనీ ఎంటర్‌టైన్ మెంట్‌గా ఆయన తన బ్యానర్‌కు ప్రకటించారు. తన తొలి ప్రొడ క్షన్‌కు సంబంధించిన సమా చారం ఇపుడు వైరల్ అవుతోది.. దర్శకుడు రమేష్ తమిళమణి ఈప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈసినిమాలో హరీష్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ హీరోహీరోయిన్లుగా నటించనున్నట్టు సమాచారం.. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.. తొలి ప్రాజెక్టును మన దేశంలోని ప్రధానభాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది.. ఈచిత్రంపై అంతటా ఆసక్తి నెలకొంది.

## 'ఆర్‌ఆర్‌ఆర్' కు ప్రతిష్టాత్మక పురస్కారం




టాలీవుడ్ ఫేమస్ దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్.. గ్లోబల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.. ఇందులో ఎన్టీఆర్, రామ్‌చరణ్ కలిసి నటించారు. మల్టీసారర్ మూవీగా అన్ని చోట్ల అద్భుతమైన స్పందన రాబట్టుకుంటోంది.. ఈచిత్రంలో విడుదలైన నాటించే భారీస్థాయిలో కలెక్షన్లు వచ్చిపడ్డాయి.. ఇదిలా ఉంటే ఈచిత్రం ఓటిటిలోకి వచ్చిన తర్వాత అంతర్జా తీయంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.. కాగా ఆర్‌ఆర్ ఆర్ సినిమా తాజాగా సాటర్న్ అవార్డు ను సొంతం చేసుకుంది.. ఉత్తమ అంతర్జాతీ యచిత్రం విభాగంలో ఆచార్యకు లభించినట్టు జ్యూరీ అధికారికంగా ప్రకటించింది.. ఈ ఏడాదితో 50ఏళ్లు పూర్తి చేసుకున్న సాటర్న్. ఈసారి ట్రిపుల్ ఆర్‌ను బెస్ట్ ఇంటర్నేషనల్ మూవీగా ఎంపకి చేసింది. ప్రతిష్టాత్మకగా అమెరికా అవార్డుల్లోతన చిత్రాన్ని విజేతగా ఎంపిక చేసినందుకు జ్యూరీకి రాజమౌళి సంగీతం అందించారు. ఈ అవార్డు గెలుచుకున్నపుడు చాలా సంతోషంగా ఉప్పొంగిపోయినారని, ,ఈ సందర్భంగా ఆర్‌ఆర్‌ఆర్ టీం తరపున ఇతర విజేతలను కూడ అభినందించారు.. తాజాగా ప్రమోషన్లు నిర్వహిస్తూనే మరోవైపు కాగా రామ్‌చరణ్, రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. ఈచిత్రం ఇపుడు జపాన్‌లోకూడ రిలీజ్ అయ్యింది..1920 బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఆర్‌ఆర్‌ఆర్‌లో ఒలివియా మోరీస్ కీలకపాత్రల్లో కన్పించారు.

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్. బాలీవుడ్‌కు పరిచయం చేయ నక్కర్లేని పేరది.. తాజాగా జాన్వీ ఓ పార్టీలో ఓ అందమైన యువకుడితో చనువుగా మెలి గిన ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.. ఆ కుర్రా చాలా స్మార్ట్‌గా కన్పించాడు.. అంతేకాదు పార్టీవేర్‌లో చాలా హుందాగా కన్పించాడు. కూడ.. ఇదే ఫొటో సెషన్‌లో తన స్నేహితురాళ్లు సారాఆలీ ఖాన్, నైసా దేవగన్ తోకూడ జాన్వీ ఫొటోలకు ఫోజులిచ్చింది.. అయితే ఆ అందమైన యువకుడి ఫొటో మాత్రమే వైరల్ అయ్యింది. ఇంతకీ అతనెవరో జాన్వీ చెప్పలేదు. కాగా మిలీకి దివాలీ అంటూ క్యాప్షన్‌తో ఆ ఫొటోలను షేర్‌చేసింది..

## ఫీల్‌గుడ్ ఫ్యామిలీ మూవీ 'ఉమాపతి'

విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ప్రేక్షకులకు ఓ వినూత్న అనుతి కల్గించేలా ఉమాపతి అనే సినిమా రూపొంది స్తున్నారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీని ఎంతో వినోదాత్మకంగా కామెడీకి పెద్దపీట వేస్తూ ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తమిళంలో సూపర్‌హిట్ అయిన కలవాని సినిమాను తెలుగు లో ఉమాపతి పేరుతో తెరకెక్కిస్తున్నారు. క్రిషి క్రియేషన్స్ , అవిక్ర స్క్రీన్ క్రియేషన్స్ సంయుక్త సమర్పణలో రూపొందు తున్న ఈ సినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తున్నారు. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సత్య ద్వారపూడి దర్శకత్వం వహిస్తున్నారు. కె.కోటేశ్వర రావు నిర్మాత.. ఫిదా మూవీకి సంగీతం అందించిన శక్తికాంత్ కార్తిక్ సంగీతం అందిస్తున్నారు.. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈ నేపథ్యం లో ప్రమోషన్లలో భాగంగా మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశ్వారు. హీరోహీరోయిన్ లుక్ ఆకట్టుకుంటోంది.. లవ్ , ఎమోషనల్ కంటెంట్‌కు తోడుగా కడుపుబ్బా నవ్వించే కామెడీ సన్నివేశాలు జోడిస్తూ ఈసినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.






## 28న ఓటిటిలో 'అందరూ బాగుండాలి అందులో నేనుండాలి'

మలయాళంలో బ్లాక్‌బస్టర్ మూవీగా నిలిచిన వికృతి సినిమాను తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా రీమేక్ చేసి తెరకెక్కించిన యూత్‌ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ 'అందరూ బాగుం డాలి..అందులో నేనుండాలి'.. ఆలీ సమర్పణలో ఆలీవుడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఆలీ, నరేష్ ప్రధానపాత్రలో శ్రీపురంకిరణ్ దర్శకత్వంలో ఆలీబాబ, కొణతాల మోహన్ కుమార్ , శ్రీచరణ్ ఆర్ సంయుక్తంగా నిర్మించారు. ఈచిత్రం అక్టోబర్ 28న 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగాయూనిట్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్రం ట్రైలర్, టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు. ముఖ్యఅతిథులుగా దర్శక, నిర్మాతలు ఎస్వీకృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, స్టార్ కమెడియన్ బ్రహ్మానందం చేతులమీదుగా ట్రైలర్,



టీజర్‌లను విడుదల చేశారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ,టైటిల్ వినటానికి చాలా ఆనందంగా ఉందన్నారు. ఎక్కడో మలయాళంలో చూసిన వికృతి సినిమా వచ్చి తెలుగు ప్రేక్షకులకు అందించాలనే తపనతో తనే నిర్మాతగా మారి సీనియర్ నటులందరినీ తీసుకుని ఈ సినిమాకు కొత్త దర్శకుడిని, సంగీత దర్శకుడిగా పరిచయం చేయటం గొప్ప విషయం అన్నారు. మేం ఆలీతో తీసిన బ్లాక్‌బస్టర్ యమలీల, నెక్ట్స్ ఇయర్‌కు 30 ఏళ్లు అవుతుందన్నారు. అయినా ఆలీ ఇప్పటికీ ఫ్రెష్‌గా ఉన్నాడని అన్నారు. నటుడిగా వేయి చిత్రాలకు పైగా నటించిన ఆలీ ఈచిత్రం ద్వారా సొంత బ్యానర్ పెట్టి సినిమా నిర్మించేస్థాయికి ఎదగటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి, డాక్టర్ బ్రహ్మానందం, నటుడు, నిర్మాత ఆలీ, చిత్ర నిర్మాత కొణతాల మోహనన్‌కుమార్, ఆహా తరపున బాలబొమ్మల శ్రీనివాస్ ప్రసంగించారు.

## 'ఫోకస్'...రిలీజ్‌కు రెడీ

యంగ్ హీరో విజయ్ శంకర్, బిగ్‌బాస్ ఫేం అషూరెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఫోకస్... సుహాసిని మణిరత్నం , భానుచందర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి టి.సూర్య తేజ దర్శకుడుగా కాగా, వీరభద్రరరావు పరిస నిర్మాత.. మర్డర్ మిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో ఆధ్యంతం ఉత్కంఠభరితమైన కథ,కథనాలతో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది..



ఇప్పటికే విడుదలై పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది.. ఈచిత్రంలో ఆషూరెడ్డి తొలిసారిగా పోలీసు అధికారిగా కన్పించనుంది.. అక్టోబర్ 28న ఈ మూవీ థియేటర్లలో విడుదల కానుంది.. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. దర్శకుడు మంచి కథను ఎంచకున్నారని అన్నారు. హీరో విజయ్ శంకర్ చాలా బాగా ఫెర్ఫార్మ్ చేశాడని అన్నారు. మంచి క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈమూవీ ఈనెల 28న విడుదల కానుంది.. ఈసినిమాతో నిర్మాతగా పరిచయం అవుతున్న వీరభద్రరావుగారికి, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో విజయ్ శంకర్, చిత్ర నిర్మాత వీరభద్రరరావు, చిత్ర దర్శకుడు జి.సూర్యతేజ మాట్లాడారు. స్కైరా క్రియేషన్స్ సమర్పణలో రిలాక్స్ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'షరతులు వర్తిస్తాయి' ఫస్ట్‌లుక్

స్టార్ లైట్ స్టూడియోస్ ప్రై.లి. నిర్మాణంలో చైతన్యరావ్, భూమిశెట్టి ప్రధాన పాత్రధారులుగా నాగార్జున్, శ్రీష్, కృష్ణకాంత్ నిర్మాతలుగా కుమారస్వామి (అక్షరకుమార్), రచన, దర్శకత్వంలో ఒక అర్బన్ టౌన్ సెటప్‌లో వాస్తవికతను అద్దం పడుతూ జరిగే ఒక కుటుంబ కథాచిత్రంగా



త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ చేతులమీదుగా పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్యాచీ టైటిల్, యూనివర్సల్ ఎలిమెంట్స్‌తో మంచి కథ,నైపుణ్యంతో కూడిన చిత్రీకరణ జరుగుతున్న ఈచిత్రం పక్కాగా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని పేర్కొంటూ దీపావళి కానుకగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి (అక్షర కుమార్) తదితురులు మాట్లాడారు.

## 'యర్రర్ 500' టీజర్



మైత్రేయ మోషన్ పిక్చర్స్ పతాకంపై యు బాలరెడ్డి నిర్మాగా యువ నటుడు జస్వంత్ పడాల , నక్షత్ర త్రినయని ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు సాందీప్ మైత్రేయ ఎన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం యర్రర్500.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. టీజర్‌ను లాంచ్ చేయటం చాలా ఆనందంగాఉందన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో యువత రావాల్సి న అవసరం ఉందన్నారు. యువతను ప్రేక్షకులకు గొప్పగా ఆదరిస్తారని అన్నారు. ఈచిత్రం యూనిట్ చాలా ప్యాషన్‌తో ఈసినిమాను తీశారన్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ అభినందనలు అని అన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈచిత్రాన్ని అందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జస్వంత్, దర్శకుడు సాందీప్ తదితరులు ప్రసంగించారు.

## 'సర్దార్ 2'...అధికారిక ప్రకటన



కోలీవుడ్ స్టార్‌హీరో కార్తీ ఇపుడు వరుసగా హిట్ చిత్రాలతో కెరీర్‌లో దూసుకుపోతున్నారు. కాగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన పొన్నియిన్ సెల్వన్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. దీపావళి కానుకగా ఈచిత్రం విడుదలైన మంచి సమీక్షలతో పాజిటివ్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. మంచి వసూళ్లు రాబడుతోంది.ఈ స్పై డ్రామాకు సంబంధించిన సీక్వెల్‌పై యూనిట్ ఇపుడు క్లారిటీ ఇచ్చింది. సర్దార్ 2పై అధికారిక ప్రకటన చేసింది.. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు ఓ మీడియా ద్వారా తెలిపింది.. ఈచిత్రంలో కార్తీ సర్దార్‌గా నటించిన సంగతి తెలిసిందే. అతని కుమారుడిగా కూడ రా ఏజెంట్‌గా చేశారాయన.. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించిన ఈచిత్రానికి జివి ప్రకాష్‌సంగీతం అందించారు.

## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

రుద్ర పిక్చర్స్ బ్యానర్‌పైమహేష్ దత్తా సోని శ్రీవాస్తవ, శ్రీహరి ఉదయగిరి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం మాటరాని మౌనమిది.. సుకు పూర్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టు 19న విడుదలై ప్రేక్షకుల ఆదరణ చూరగొంది.. ఇపుడు ఈచిత్రం డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు.. ఈచిత్రం ఒక థ్రజబూల్లర్ సైన్స్ బేస్డ్ మూవీ అన్నారు. ఆగస్టు లో విడుదలైందని, ఈచిత్రం చూసినవారంతా




చాలా బాగుందని అన్నారని అన్నారు. హారర్ కామెడీ అదిరిపోయేలా ఉందనే ప్రశంసలు దక్కాయన్నారు. ఇపుడు ఓటిటి ప్లాట్‌ఫామ్‌లో విడుదల కానుందని తెలిపారు. త్వరలో విడుదల తెలియజేస్తామన్నారు. సంజీవ్, అర్చన అనంత్, కేశవ్, కాశీ, ప్రమోద్, చందు సుమన్‌శెట్టి ఇతర పాత్రల్లో నటించారు.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే మహిళ



**తండ్రి ఓ పెద్ద ఐటి సంస్థ అధినేత. భర్త రాజకీయాల్లో రాణిస్తున్నారు. వీటినే అర్హతలుగా మార్చుకోవాలనుకోలేదు అక్షత. సొంత గుర్తింపు తెచ్చుకోవడానికి కష్టపడ్డారు. ఫ్యాషన్ రంగంలో అడుగు పెట్టినా, నూతన వ్యాపారాలకు పెట్టుబడిదారుగా అడుగులేసినా అన్నింట్లోనూ తనదైన ముద్రవేశారు. లేనిపోని వివాదాలు ముసురుకున్నా తొణకలేదు. అమ్మానాన్నల నుంచి అందుకున్న విలువలూ, భర్త రిషి సునాక్ సహచర్యమే తనలో ఆ ఆత్మవిశ్వాసానికి కారణమంటున్నారు అక్షతమూర్తి..**

బ్రిటన్ ప్రథమ మహిళగా మారనున్న అక్షత.. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సుధామూర్తి దంపతుల గారాల పట్టి. ఆమె ఉత్తర కర్ణాటకలోని య్యుబ్లిలో అమ్మమ్మ ఇంట్లో పుట్టి పెరిగింది. అందుకే అక్కడి స్థానికులు.. అక్షతను 'నమ్మ హుడుగి' అంటే ' మా అమ్మాయి' అని గర్వంగా చెప్పుకొంటున్నారు. చిన్నప్పుడు తమ దగ్గర పెరిగిన అమ్మాయి లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్‌కి మహారాణి కాగలదని ఎవరూ ఊహించలేదు మరి నారాయణమూర్తి, సుధామూర్తి దంపతులు.. తమ పిల్లలను విలాసవంతమైన వాతావరణంలో పెంచాలనుకోలేదు. విలువలతో కూడిన జీవితం అదితే చాలనుకున్నారు. అందుకు తగ్గట్లే అక్షత కూడా అమ్మానాన్నల ఆలోచనలనూ, అభిప్రాయాలనూ అందిపుచ్చుకుని అడుగులేసింది. చిన్నతనంలో ఏనాడూ పుట్టినరోజు వేడుకలు జరుపుకోలేకపోయినా, పాకెట్ మనీ ఎరుగకపోయినా కూడా ఎప్పుడూ పేచీలు పెట్టిన సందర్భాలు లేవు. మధ్యతరగతి జీవితంలోని ఎత్తుపల్లాలను దగ్గర్నుంచి చూసిన అక్షత సింపుల్‌గా ఉండటానికే ఎక్కువ ఇష్టపడుతుంది. అయితే ఫ్యాషన్ మీద ఇష్టం. రిషి సునాక్‌తో పెళ్లి వంటివి మాత్రం ఆమె జీవితంలో కొన్ని మార్పులను తెచ్చిపెట్టాయి.

**హంగూ, ఆర్భాటాలు లేకుండా..**

బెంగళూరులోని బాల్డ్‌విన్ గర్ల్స్ హైస్కూల్‌ల్లో చదివిన అక్షత ఉన్నత విద్యకోసం అమెరికా వెళ్లింది. మొదట క్లేర్‌మాంట్ మెక్‌కెన్నా కాలేజీలో బ్యాచిలర్స్ చేసింది. అదయ్యాక లాస్‌ఏంజిల్స్ లో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు చేసింది. కొన్నాళ్లు డెలాయిట్, యూనిలీవర్ కంపెనీల్లో పనిచేసింది. తిరిగి ఫ్యాషన్ ప్రపంచంలోకి అడుగుపెట్టడానికి అవసరమైన మార్కెటింగ్ మెలకువలూ, వివిధ ఆర్థిక అంశాలపై పట్టు తెచ్చుకోవాలనుకుంది.

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎలో చేరింది. అక్కడే రిషితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది రిషిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా అన్న విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పి వాళ్ల అంగీకారం కోరింది. ఇందుకు మొదట నారాయణమూర్తి ససేమిరా అన్నారట. కానీ, ఒక్కసారి కలిసి మాట్లాడమని అక్షత అభ్యరించడంతో రిషిని కలిశారాయన. ఆ తర్వాత నమ్మకం కలగడంతో పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. అలా 2009లో బెంగళూరులో వీరి వివాహం జరిగింది. ఇన్ఫోసిస్ ఛైర్మన్ కూతురు పెళ్లంటే మాటలా అనుకుంటారేమోకానీ.. ఏ హంగూ ఆర్భాటాలు లేకుండా చాలా నిరాడంబరంగా జరిగిందీ పెళ్లి.

ఈ ఆలోచన నారాయణ మూర్తీ, సుధలదే కాదు..అక్షత నిర్ణయం కూడా. పెళ్లి తర్వాత లండన్‌లో స్థిరపడ్డ అక్షత దంపతులకు కృష్ణ, అనౌష్క అనే ఇద్దరమ్మాయిలు పుట్టారు.

ఓ కూతురిగా, భార్యగా, తల్లిగా.. వ్యక్తిగత జీవితంలో సక్సైసైన అక్షత.. వ్యాపారవేత్తగానూ రాణిస్తున్నారు. తాను చేసే ప్రతి పనిలోనూ సింప్లిసిటీని ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వాన్ని చాటుతున్నారు.

**రాణీ కంటే ఎక్కువ...** స్టాన్‌ఫోర్ట్‌లో చదువయ్యాక 2006 'అక్షతా డిజైన్స్' పేరుతో సొంత వ్యాపారాన్ని ప్రారంభించింది. భారతీయ డిజైన్లను స్థానిక కళాకారుల సాయంతో తయారు చేయించి వాటికి బ్రాండ్ వాల్యూ కల్పించేది. వివిధ కారణాలవల్ల దాన్ని మూసేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి ఇన్ఫోసిస్ వ్యవహారాలతోపాటు తమ్ముడు రోహన్‌మూర్తి స్థాపించిన డిగ్‌మీ ఫిట్‌నెస్ సంస్థకు డైరెక్టర్‌గానూ బాధ్యతలు తీసుకుంది. ఒక, కొత్త వ్యాపారల్లో పెట్టుబడులు పెట్టడంలో ముందు చూపుతో వ్యవహరిస్తుంది. అక్షత. యుకెకి చెందిన జామీ ఆలివర్, పిజెరియా, న్యూ అండ్ లింగ్ ఫుడ్ వంటి సంస్థల్లో పెద్ద ఎత్తు పెట్టుబడులు పెట్టింది. ఇన్ఫోసిస్‌లో వాటాలు, ఇతర సంపద అంతా కలిపి బ్రిటన్‌రాణి క్వీన్ ఎలిజిబెత్-2 ఆస్తుల విలువ కన్నా అక్షత ఆదాయం ఎక్కువ కావడం విశేషం.

**సింప్లిసిటీకి మారుపేరు...** తల్లిదండ్రుల్లాగే తానూ ఎంతో సింపుల్‌గా, హుదాగా వ్యవహరిస్తుంటుంది. అక్షత, ప్రస్తుతం



తన భర్తతో కలిసి బ్రిటన్‌లో స్థిరపడ్డా భారతీయ ఫ్యాషన్ మూలాలు మరవలేదామె. అది ఎలాంటి సందర్భమైనా, ఇంట్లో ఉన్నా చీర, కుర్తీ.. వంటి సంప్రదాయ దుస్తులు ధరిస్తూ దేశంపై తనకున్న ప్రేమను చాటుకుంటుందీ ఫ్యాషన్ లవర్. ఇలా తన సింప్లిసిటీని చూసి ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులకు తగ్గ తనయ అంటూ ఓ వైపు అక్షతను, మరోవైపు మూర్తి దంపతుల్నీ ప్రశంసిస్తుంటారు. ❑

# ఈ వాతావరణం పిల్లలకు విషతుల్యం..



**పిల్లల అవసరాలను తీరుస్తూ.. సంరక్షిస్తే సరిపోదు. పెంపకం ప్రశాంతంగా ఉంటేనే వారు ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారని అంటున్నారు నిపుణులు. లేదంటే అది బాల్యాన్ని విషపూరితం చేసి ప్రతికూల వ్యక్తులుగా ఎదుగుతారని అంటున్నారు నిపుణులు. లేదంటే అది బాల్యాన్ని విషపూరితం చేసి ప్రతికూల వ్యక్తులుగా మార్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇది వారికీ, సమాజానికీ నష్టమే కలిగిస్తుందని హితవు పలుకుతున్నారు.**

పిల్లలకు తల్లిదండ్రులతో ఉండే బంధం వారి జీవితంలో అతి పెద్దపాత్ర వహిస్తుంది. వారి భవిష్యత్తుకు పునాదిగా మారుతుంది. త్యాగం, అంకిభావం. సహనం, దృఢత్వం, ప్రశాంతత, నమ్మకం వంటివి పెద్దవాళ్ల నుంచి చిన్నారులు నేర్చుకుంటారు. అవే వారికి జీవితపాఠాలు. అందుకే తల్లిదండ్రులు సత్ప్రవర్తనతో వ్యవహరించాలి. పిల్లలను ప్రతి చిన్నాదానికి కించపరచడం, చిన్నచిన్న తప్పులను ఎత్తి చూపుతూ రాద్ధాంతం చేయడం, తమకు అనుగుణంగా లేరంటూ విమర్శిస్తూ ఉంటే అది వారిపై చెడు ప్రభావాన్ని కలిగిస్తుంది. వారి మనసు గాయపడుతుంది. ఆత్మవిశ్వాసం తగ్గుతుంది. కమేపీ తల్లిదండ్రుల మాటలు పట్టించుకోరు. నిర్లక్ష్యధోరణితో ఉంటారు. అది ఇరువురి మధ్య దూరాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో ఒంటరితనాన్ని ఇష్టపడుతూ, తోటివారితో కలవని వ్యక్తులుగా మిగిలిపోతారు.

**అలవాటుగా...** చిన్నచిన్న విషయాలకు కూడా అతి కోపాన్ని ప్రదర్శించి అంతలోనే అలా దూషించినందుకు ఏడ్వడం లేదా నీ మంచికోసమే చెబుతున్నా అంటూ దుఃఖించడం వంటివన్నీ పిల్లలను అయోమయానికి గురిచేస్తాయి. ఈ రకమైన ప్రవర్తనతో మానసికంగా పిల్లలను బలహీనపరుస్తారు. నిత్యం పెద్దవాళ్ల కోపాన్ని చూసి పిల్లలకు అది అలవాటవుతుంది. తర్వాత ఎంత కోప్పడ్డా తేలికగా తీసుకుంటారు. భావోద్వేగాలు లేని వ్యక్తిగా ఎదుగుతారు. సమాజం ఈ తరహా వ్యక్తులను అంగీకరించకపోవడంతో ఎటు అడుగువేయాలో తెలియక కుంగుబాటుకు గురవుతారు.

**నమ్మకం..** పెద్దవాళ్లు తమ కలలను పిల్లలకు ఆపాదించి, వాటిని బలవంతగా రుద్దడానికి ప్రయత్నిస్తారు. వారికీ కలలు, లక్ష్యాలుం ఆనుకోరు. తల్లిదండ్రులు ఆజ్ఞలను శిరసావహించలేక, తమ కలలను నెరవేర్చుకోలేక ఒత్తిడికి గురువుతారు. ఇది వారిని చదువులో వెనెకబడేలా చేస్తుంది. ఇతరులతో పోల్చడం, డబ్బు ఖర్చు పెట్టామంటూ విమర్శించడం పిల్లల మనసును గాయపరుస్తాయి. ఆత్మన్యూనతా భావానికి లోనై, తోటివాళ్లపై అసూయాద్వేషాలు పెంచుకుంటారు. తల్లిదండ్రులు తమపై నిఘా ఉంచారని తెలిసి తమపై తాము నమ్మకాన్ని కోల్పోతారు. ఇవన్నీ వారి మెదడును విషపూరితం చేసి, వారి వ్యక్తిత్వం ఇతరులను బాధపెట్టేలా మారుతుంది. ❑

# అందమైన ఆధునిక వంకీ








సంప్రదాయ వేడుక ఏదైనా పట్టుచీరకి వడ్డాణం, వంకీ ఉంటేగానీ ముస్తాబు పూర్తయినట్లు ఉండదు. మరీ అవసరమైతేగానీ చీర కట్టని ఈతరం అమ్మాయిలకు వంకీ పెట్టే సందర్భం అరుదేగా మరి! అందుకే వాళ్ల మెచ్చేలా ఇలా చెయిన్లు, కుందన్లు, రాళ్లతో తీసుకొచ్చేశారు. బాజూబంద్‌పేరుతో తయారుచేసిన ఇవి ఏ వస్త్రాల మీదకైనా ఇట్టే నప్పేస్తున్నాయి. మీకూ నచ్చాయా మరి..













# వయసు తగ్గించే పసుపు..



వంటింట్లో దొరికే అద్భుతమైన సౌందర్య సాధనం పసుపు. ఇది వయసు ప్రభావాన్నీ కనిపించకుండా చేస్తుంది. ఎలాగంటే..

- పసుపూ, సెనగపిండీ, పచ్చిపాలూ సమపాళ్లలో కలపాలి. ఈ మిశ్రాన్ని ముఖానికి రాసి ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఇది యాటీ ఏజింగ్‌గానూ పనిచేస్తుంది. తక్కువ మోతాదులో పసుపు వాడి వేసుకునే ఈ ప్యాక్ చర్మ ఛాయనీ మెరుగుపరుస్తుంది.
- ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు వయసు కారణంగా వచ్చే ముడతలు రాకుండా నివారిస్తాయి. కొత్త కణాలనూ వృద్ధిచేస్తాయి. చర్మాన్ని బిగుతుగా మారుస్తాయి. ఆ ఫలితం రావాలంటే. పసుపుని ముఖానికి రాసి, పది నిమిషాల తర్వాత నీళ్లతో కడగాలి.
- సమపాళ్లలో పసుపూ, బియ్యప్పిండి, చెంచా చొప్పున పచ్చిపాలూ, టొమాటో రసం చేర్చి మెత్తగా చేయాలి. ఈ మిశ్రాన్ని ముఖం, మెడకు రాసి అరగంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. దీంతో కళ్ళకింద నల్లటి వలయాలూ, ముడతలూపోతాయి. ❑


# మీ భర్తకు చికిత్స తప్పనిసరి !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

నాభర్తకు సమాజంలో ఎవరిపైనా నమ్మకంలేదు. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను కూడా అనుమానిస్తుంటారు. నా ప్రతి చర్యను అనుమానపు దృష్టితో చూస్తుంటారు. ప్రతిదానికీ మాటలతో వేధిస్తుంటారు. మాకు పెళ్లయి రెండేళ్లు అవుతున్నా, దాంపత్య జీవితానికి నోచుకోలేదు. నాకు నేనుగా ఆయనను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తే, వ్యంగ్యంగా విమర్శలు చేస్తారు. పెళ్లికాకముందు ఇలాగే ఎందరిపై వలపు బాణాలు సందించావంటూ వెకిలిగా నవ్వుతారు. ఇక అతన్ని మార్చలేమని నిర్ణయించుకున్నాను. సుఖ, సంతోషాలకు ఆశపడటం మానేశాను. నేను చేస్తున్న లెక్చరర్ ఉద్యోగంపై ఎక్కువ దృష్టి నిలిపి మనసును స్వాంతనపరచుకుంటున్నాను. నెలక్రితం అతనికి ముక్కులో నుంచి రక్తం కారింది. అది చూసి ఆందోళన చెంది డాక్టరు వద్దకు వెళ్దామంటే ససేమిరా అన్నారు. డాక్టర్లను నమ్మడానికి లేదు, చిన్న సమస్య కోసం వెళ్లితే దానినే పెద్దగా చూపి డబ్బు గుంజేస్తారని అన్నారు. నీళ్ళు తాగి వెల్లెలికిలాపడుకున్నారు. కొంత సేపడి తరువాత తగ్గింది. ఈ విషయం మా అత్తకు చెపితే ఆమె తేలికగా తీసుకున్నది. అతనికి చిన్నప్పటి నుంచీ అప్పుడప్పుడు ముక్కులో రక్తం వస్తుందని, దానికదే తగ్గిపోతుందని చెప్పింది. దానికోసం పెద్దగా ఆందోళన చెందవద్దని సూచించింది. గత వారం నుంచి చెవిలో రక్తం, చీములాంటి ద్రవం కారుతున్నా ఆయన పట్టించుకోవడం లేదు. మాకు తెలియకూడదని చెవిలో దూదిపెట్టుకుని తిరుగుతున్నారు. ఈసారి డాక్టర్ వద్దకు వెళదామని కొంతగట్టిగా చెప్పాను. అయినా వినిపించుకోలేదు. పైగా తన మీదలేని పోని ప్రేమ నటించవలసిన అవసరం లేదన్నారు. తాను ఇంతవరకు మేం డాక్టరుకు చూపించుకోలేదని చెప్పారు. చావు, బ్రతుకులు దేవుని చేతిలో ఉంటాయని వేదాంత ధోరణిలో మాట్లాడతారు. దేవుడు తీసుకెళ్లాలనుకుంటే డాక్టర్లు కాపాడలేరని వితండం వాదం ప్రారంభించారు. ఆయన ఎంటెక్ చదివారు. ఒక కంపెనీలో పనిచేస్తున్నారు. ఇంత చదువుకున్న వ్యక్తి వివేకరహితంగా మాట్లాడటం ఏమిటో అర్థం కాకుండా ఉంది. మనం సాధారణంగా విద్య లేనివాడు వింత పశువు అంటుంటాం. మా వారి ప్రవర్తన చూసిన తరువాత చదువుకున్న వారిలోను మూర్ఖులు ఉంటారని అర్థమయ్యింది. నా పరిస్థితి తెలిసిన నా స్నేహితురాళ్ళు కొందరు మావారొక మానసిక రోగి అంటున్నారు. అతనిని మానసిక వైద్యునికి చూపమని సలహా ఇచ్చారు. అసలు సాధారణ డాక్టర్ వద్దకే రాని మావారిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్ళడం ఎలాగో అర్థం కావడం లేదు. మా అత్త, మామలకు కొంత చాదస్తం ఉంది. తమ కొడుకుకు మానసిక సమస్య అంటే ఒప్పుకోరు. పెళ్ళయి రెండేళ్లయినా మా వారు నాతో శారీరకంగా కలవలేదని మా అత్తకు చెపితే నవ్వి ఊరుకున్నది. పదే పదే అడిగితే ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది. అప్పటి వరకు ఆగమన్నది. మా మామ అసలు ఏదీ పట్టించుకోరు. ఇలాంటి వారిని మార్చడం నా తరం కాదనిపిస్తోంది. ఒక్కోసారి విడాకులు తీసుకుని కొత్త జీవితం ప్రారంభిస్తే మంచిదని అనిపిస్తోంది. నాకు అత్యంత సన్నిహితురాలు కూడా విడాకులు తీసుకోవడమే మంచిదన్నది. ఈ నేపథ్యంలో చదువుకున్న అవివేకి అయిన నా భర్తను మార్చుకోవడం వీలౌతుందా? లేక విడాకులు తీసుకోవడమే మంచిదంటారా? **- ప్రసూన, విశాఖపట్నం.**

అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీవారు సంక్లిష్టమైన మానసిక, శారీరక రుగ్మతలతో బాధ పడుతున్నారని భావించాల్సి వస్తుంది. ఒక్కోసారి మూర్ఖపు ఆలోచనలు, మూఢనమ్మకాలు కూడా మనిషి ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. కొన్ని నమ్మకాలు విశ్వాసాలను గూర్చి చర్చించడం అంతమంచిదికాదు. అయితే జబ్బులు, రోగాలు, రుగ్మతలకు చికిత్స తప్పనిసరి. ఆదిమానవులు కూడా ఆకులు, ఆకు పసరు, వేర్లు, బెరడులను మందులుగా వాడేవారు. పరిణామ క్రమంలో శాస్త్రీయత పెరిగి ఎన్నో రకాల మందులు తయారు చేస్తున్నారు. అలాగే పలు వైద్య విధానాలు అభివృద్ధి చెందాయి. ఈ



నేపథ్యంలో శారీరక మానసిక సమస్యలకు తగిన చికిత్స చేయించుకోవడం జరుగుతున్నది. అయితే డాక్టర్లను, మందులను నమ్మక పోవడాన్ని ఒక రుగ్మతగానే భావించాలి. ప్యారనాయిడ్ సైకోసిస్ ఉన్నవారిలో రకరకాలు అనుమానాలు ఉంటాయి. వారు దేనినీ ఒక పట్టాన నమ్మరు. మీ వారిలో కూడ తీవ్రమైన అనుమానపు రుగ్మత ఉన్నట్టు భావించాలి. సహజంగా భయం, ఆందోళన, అతి జాగ్రత్త పరులకు ఈ సమస్య వచ్చే అవకాశాలు ఎక్కువ. మీ వారు పెళ్ళయి రెండేళ్ళయినా మీతో సఖ్యతగా లేక పోవడానికి భయం, ఆందోళన, అనుమానం లాంటివి కారణం కావచ్చు. కాబట్టి అతన్ని తప్పకుండా సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లండి. మీ అత్త, మామలకు అన్ని విషయాలు వివరించి అనునయంతో మీ దారికి తెచ్చుకోండి. అవసరమైతే వారి సన్నిహితుల సహాయం పొందండి. బలవంతంగా అయినా చికిత్స చేయించండి. మానసిక చికిత్సతోపాటు తప్పకుండా చెవి, ముక్కు గొంతు డాక్టరుకు చూపండి. ఆయనకు ఏదో ఒక విధంగా చికిత్స చేయించి బాగు చేయండి. మార్పు అన్నది ప్రకృతి ధర్మం కాబట్టి ప్రతిమనిషి మార్చవచ్చని నమ్మండి. ఒక వేళ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం కనిపించక పోతే మీ నిర్ణయం మీరు తీసుకోండి. ❑

వ్యథ

# తీరని కోర్కెలు

ఆధ్యాత్మికం

**సాయిబాబా కల్పతరువు,** కోరిన వరముల నిచ్చెడి వేల్పు. కానిఒకొక్కసారి కోరికలను తీర్చనే తీర్చడు. సాయిబాబా అంకిత భక్తుడు కాకా సాహెబ్ దీక్షిత్ షిరిడీలో ఉన్నాడు. అప్పుడు ఎండలు మండిపోతున్నాయి. ఒక బాలుడు వడదెబ్బ తగిలి మృతి చెందాడు. ఆ బాలుని బాబా బ్రతికించాడు. మరి కొంత కాలానికి ఒక పిల్లవాడు సర్పదుష్టడైనాడు. ఆ బిడ్డని బ్రతికించమని అతని తల్లి పరిపరి విధముల సాయిని ప్రార్థించింది. సాయి అంగీకరించలేదు. కొంచెం ఊది ఇవ్వటానికి కూడ ఆ సాయి నమ్మతించలేదు. చివరకు ఆ బాలుడు మరణించాడు. ఆ తల్లి హతాశురాలయినది. ఇదంతయూ చూచుచున్న కాకా సాహెబ్ దీక్షిత్ 'బాబా'! ఆ తల్లి విలాపము హృదయ విదారకముగా నున్నది. నన్ను చూచియైనను, నా కొరకైనను ఆ మృతుడైన బిడ్డను బ్రతికింపుము' అనగా కూడా సాయి అంగీకరించలేదు. అందుకు కారణం చెప్పాడు 'భావ్'! ఏమి జరిగినదో అది అతని మంచి కొరకే. అతడిని నీవు చూచు తనువున చేయలేని గొప్ప పనులు నూతన తనువున చేయ గలడు. ఇప్పుడు అతడు నూతన తనవు నందుకున్నాడు. నే నిపుడీ తనువునకు లాగిన ఎడల ఆ తనువు మృతినొందును. ఈ తనవు జీవంచును. నీ కొరకా పని చేయను. కాని పర్యవసాన మాలోంచించుము. దాని బాధ్యతను నీవు వహింప సిద్ధ పడుదువా'?





ఎన్.బి. మొహాలే అనే వ్యక్తి తన పుత్రికకు చీలిన పెదవి కలదని, దానిని డాక్టర్లు బాగు చేయలేక పోయినారని ఆమెను సాయి వద్దకు 1913లో తీసుకు వచ్చాడు. సాయి అతనిని చూచి' నీవు ఎందుకు వచ్చావో నాకు తెలుసు నేను ఈ బిడ్డను చక్కపరచగలను. కాని ఆమె రాబోవు మాఘ శుద్ధ చతుర్దశినాడు తనవు చాలించును. నీవు ఆ రోజున ఇంట్లో ఉండకుండా పనికి వెళితే నీవు తిరిగి వచ్చి ఆమెను సజీవంగా చూడలేవు' అన్నాడు. సాయి మాటలను అతడు విశ్వసించలేదు. 1914 మాఘ శుద్ధ చదుర్ధశి ఫిబ్రవరి 9 వచ్చింది. మొహాలే ఆఫీసుకు వెళ్ళి తిరిగి వచ్చే సరికి బిడ్డ మృతురాలైంది. సాయి వద్దక వెళ్లినప్పుడు ఆయన సూచించిన దానిని అనుసరించవలెను. సాయి ఏ కోరిక తీర్చుకున్నను, ఆయన చెప్పినట్లు చేయుటే మంచిది-ఎందుకంటే సాయికి ముందు చూపున్నది, కల్పవృక్షము, కామధేనువులు కోర్కెలు తీరుస్తాయి. కాని సాయి కల్పవృక్షము, కామధేనువు ఎల్లప్పుడు మనకు శ్రేయస్సు చేకూర్చుతాడు.

- యం.పి.సాయినాథ్






# ఇంగ్లండ్‌పై ఐర్లాండ్ గెలుపు

## వర్షంతో ఐదు పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 మ్యాచ్‌ల్లో టాప్ జట్లకు వరుణుడి షాక్ ఎక్కువ తగులుతోంది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సులువుగా గెలిచే స్థితిలో ఉన్నా వర్షం కారణంగా మ్యాచ్ రద్దుచేసారు. ఇరుజట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు. ఇపుడు ఇంగ్లండ్ ఐర్లాండ్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనలప్రకారం ఐదు పరుగుల తేడాతో ఐర్లాండ్ జట్టు గెలిచినట్లుప్రకటించారు. క్వాలిఫయర్ తొలి మ్యాచ్‌లోనే శ్రీలంకపై నమీబియా 55 పరుగుల తేడాతో విజయం సాధించగా స్కాట్లాండ్, ఐర్లాండ్‌జట్లు వెస్టిండీస్‌ను ఓడించాయి. కరీబియన్‌టీమ్ సూపర్12కు అర్హత సాధించకుండానే టోర్నీనుంచి నిష్క్రమించింది. ఇపుడు ఐదుపరుగుల లేడాతో ఇంగ్లండ్‌జట్టును ఐర్లాండ్ ఓడించింది. ప్రపంచకప్‌లో ఇంగ్లీష్‌జట్టును ఐర్లాండ్ ఓడించడం ఇది రెండోసారి. ఐర్లాండ్‌జట్టు తొలిసారి 2011 వన్డే వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌ను ఓడించింది. బెంగళూరు వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 327 పరుగులుచేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో కెవిన్‌పీటర్సన్ 59, జోనాథన్ ట్రాట్ 92, ఇయాన్‌బెల్ 81 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ కెవిన్‌ఓబ్రెయిన్ 63 బంతుల్లో 113పరుగులతో దూకుడుగా ఆడటంతో 49.1 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. భారీ స్కోరుచేసినా ఇంగ్లండ్ ఓడిపోవడం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఆ ఏడాది టీమిండియా ప్రపంచకప్ విజేతగా నిలిచింది.మళ్లీ 11 ఏళ్ల తర్వాత టి20 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ ఇంగ్లీష్‌జట్టుపై గెలిచింది. ఈసారి ఫ్యాన్స్ ఓరియో సెంటిమెంట్‌ను కూడా తెరపైకి తెస్తున్నారు. 2011లో ఓరియో బిస్కెట్లను లాంచ్‌చేయగా ఈ ఏడాది ధోనీచేతులమీదుగా మళ్లీఓరియో బిస్కెట్లను విడుదలచేసారు. ఈ యాడ్‌కోసం ధోనీ 2011 ప్రపంచకప్ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. ఈ రరెండు సెంటిమెంట్లు టీమిండియాకు కలిసొస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. భారత కప్ కొట్టడం సంగతి పక్కనపెడితే నెదర్లాండ్స్, జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను ఓడిస్తే సెమీస్‌చేరడం ఖాయం. ఇక ప్రస్తుత మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ 19.2 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా ఇంగ్లండ్ 14.3 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింగది. వర్షం రావడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబందనలప్రకారం ఐర్లాండ్ ఐదుపరుగుల తేడాతో విజయం సాధించినట్లుప్రకటించారు. మొయిన్ ఆలీ దూకుడుగా ఆడుతుండటంతో వర్షం లేకుంటే ఇంగ్లండ్ గెలిచేదని నిపుణుల అంచనా.

# కింగ్ ఈజ్ బ్యాక్

**టాప్‌టెన్ ఐసిసి ర్యాంకుల్లో విరాట్ కోహ్లి**




**దుబాయి:** పాకిస్థాన్‌పై ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన విరాట్‌కోహ్లి ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి రీఎంట్రీ ఇచ్చాడు. సూపర్12లో పాక్‌పై 53 బంతుల్లో 82 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఆరుస్థానాలు ఎగబాకి టి20 బ్యాటర్లజాబితాలో తొమ్మిదోస్థానంలోకి వచ్చాడు. గతంలో అగ్రస్థానంలో ఉన్న విరాట్ తర్వాతఫామ్‌కోల్పోయి ఇబ్బందులుపడ్డాడు. 2021 ప్రపంచకప్‌లో ఆకట్టుకోలేకపోయిన కోహ్లి తర్వాత ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడ్డాడు. గత నవంబరులో టాప్10లో చోటులేదు. తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో టాప్‌పదిలోకి వచ్చాడు. కానీ పేలవమైన ఆటతీరుతో ఐసిసిర్యాంకింగ్స్‌లో మళ్లీ ఆతడిస్థానం దిగజారింది. ఓదశలో 2022 ఆగస్టులో కోహ్లి ఐసిసి టి20 బ్యాటింగ్ రాంకుల్లో 35వ స్థానానికి పడిపోయాడు. ఆసియాకప్‌ముందు నాలుగు అంతర్జాతీయ టి20ల్లో విరాట్ 81 పరుగులుమాత్రమేచేసాడు. ఆసియాకప్‌లో తిరిగిఫామ్‌లోకి వచ్చిన విరాట్ ఆఫ్ఘన్‌తో మ్యాచ్‌లోశతకం బాదాడు. వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో నభూతో నభవిష్యత్ అన్నట్లుగా బ్యాటింగ్‌చేసాడు. మెల్‌బోర్న్ వైదికగా జరిగిన మ్యాచ్‌లో నాలుగు సిక్స్‌లు బాదిన విరాట్ హ్యారిస్‌రవూఫ్ బౌలింగ్‌లో నమ్మశక్యంకానీ రీతిలో బ్యాక్ ఫూట్‌తీసుకని సిక్స్ బాదాడు. భారత బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్ 828 పాయింట్లతో మూడోస్థానంలో ఉండగా ఆస్ట్రేలియాపై ఆకట్టుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ కాన్వే 831 పాయింట్లతోరెండోస్థానంలోకి వెళ్లాడు. పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్ 849 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా బాబర్ ఆజమ్ 799పాయింట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. వన్డేలపరంగా పాక్ కెప్టెన్ బాబర్ నంబర్‌వన్‌స్థానంలో ఉండగా కోహ్లి 7వ స్థానంలో ఉన్నాడు. రోహిత్‌శర్మ ఎనిమిదోస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున టి20 వన్డేల్లో రెండింటాకూడా టాప్‌పది బ్యాటర్ల జాబితాలో ఉన్న ఏకైక ఆటగాడు విరాట్‌కోహ్లి కావడం విశేషం. ఇక బౌలర్లపరంగాచూస్తే రషీద్‌ఖాన్ అగ్రస్థానంలో ఉంటే భారత పేసర్ భువనేశ్వర్‌కుమార్ పదోస్థానంలోనిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబుల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే హార్దిక్ పాండ్య మూడోస్థానంలో ఉన్నాడు.




# భారత్ వర్సెస్ నెదర్లాండ్స్ మ్యాచ్‌కు వరుణుడి గండం

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లో పాకిస్థాన్‌పై చివరి బంతికి విజయాన్ని సాధించిన భారత్ గురువారం నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. నెదర్లాండ్స్ బౌలింగ్ బలంగా ఉన్నా బ్యాటింగ్ బలహీనంగా ఉంది. విజయంపై భారత్ ధీమాగా ఉన్నా వర్షం అంతరాయం కలిగించవచ్చని అంచనా. చిన్న జట్టు కావడంతో ఈమ్యాచ్‌లో టీమిండియా అలవోకగా గెలుస్తుందని ఫ్యాన్స్ అంచనా. డచ్‌టీమ్‌తోపాటు జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను గెలిస్తే దక్షిణాఫ్రికాచేతిలో ఓడినా రోహిత్‌సేన సెమిఫైనల్‌కు చేరుతుంది. దీనితో నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌ను టీమిండియా సీరియస్‌గా తీసుకుంటోంది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు విశ్రాంతినిస్తారని ప్రచారం జరగ్గా అలాంటిదేమీ లేదని బౌలింగ్‌కోచ్ స్పష్టంచేసారు. కాగా సిడ్నీ వేదికగా జరిగే ఈమ్యాచ్‌కు వరుణుడి గండం ఉంది. సిడ్నీలో గురువారం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. సిడ్నీలో ఉదయం దక్షిణాఫ్రికా, జింబాబ్వే మ్యాచ్ జరగనుండగా ఈ మ్యాచ్‌కే వరుణుడి ముప్పు ఎక్కువ ఉందని తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు భారత్ నెదర్లాండ్స్ మ్యాచ్ మొదలుకానుంది. దీనితో ఈసమయంలో వర్షం కురిసే అవకాశం తక్కువే ఉంది. ఒకవేళ వర్షం కురిసినా మ్యాచ్‌రద్దయ్యేపరిస్థితి రాకపోతేనే టీమిండియాకు బెటర్. బుధవారం మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఐర్లాండ్ ఇంగ్లండ్‌లమధ్య మ్యాచ్ సమయంలోనూ వర్షం కురిసింది. మ్యాచ్‌ను నిలిపివేయగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో ఐర్లాండ్ ఐదు పరుగుల తేడాతో గెలిచినట్లుప్రకటించారు. ఇదే వేదికగా న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య మ్యాచ్ టాస్‌కూడా పడకుండానే వర్షంతో రద్దయింది. హోబర్ట్ వేదికగా జింబాబ్వే,దక్షిణాఫ్రికా మ్యాచ్ కూడా అలాగే ముగిసింది.

## టి20 మెనూపై భారత్ ఆటగాళ్ల అసంతృప్తి

**సిడ్నీ:** టి20 ప్రపంచకప్ పోటీలకోసం భారత జట్టు ఆస్ట్రేలియాలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రాక్టీస్ సెషన్ తర్వాత వడ్డించే భోజనంపై భారత ఆట గాళ్లు అసంతృప్తితో ఉన్నారు. కోల్డ్ సాండ్‌విచ్‌లతోపాటు ఫలాబెల్(బీన్స్‌తో ఫ్రైచేసిన వంటకం) వడ్డిస్తుండటంతో కొంతమంది టీమిండియా ఆటగాళ్లు ఆభోజనం తినేందుకు ఇష్టపడటంలేదని తెలుస్తోంది. ముందురోజు ప్రాక్టీస్ తర్వాతగ్రౌండ్ సిబ్బంది ఆభోజనాన్ని తీసుకురాగా పలువురు ప్లేయర్లు తినకుండా తిరిగి పంపించినట్లు బిసిసిఐ అధికారి తెలిపారు. వేడి భోజనం ఇష్టపడే భారత ఆటగాళ్లు చల్లటి వంటకాలను తినేందుకు ఇష్టపడటంలేదని తెలిపారు.ప్రాక్టీస్ తర్వాత వేడి పదార్థాలు రావడంలేదు. సుదీర్ఘ ప్రాక్టీస్ తర్వాతకోల్డ్ శాండ్‌విచ్ తినలేకపోతున్నారు. అయితే ఐసిసి నిబంధనలప్రకారమే వారు అందరికీ ఒకేరకమైన భోజనం అందిస్తున్నారన్న అంశం తెలుసు. కానీ భారతీయల భోజన అలవాట్లకు తగినట్లు వేడిగా ఏదైనా వడ్డించాలని బిసిసిఐ అధికారి సూచించారు. ఐసిసి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లారు. సమస్యను పరిశీలిస్తున్నామని, త్వరలోనే పరిష్కరిస్తామని ఐసిసి అదికారి తెలిపారు.



## వర్షంతో కివీస్ ఆఫ్ఘాన్ మ్యాచ్ రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ టోర్నీని వర్షం వెంటాడుతోంది. బుధవారం మెల్‌బోర్న్‌లోజరగాల్సిన న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య మ్యాచ్ ఒక్క బంతికూడా పడకుండానే రద్దయింది. భారీగా వర్షంకురుస్తూ ఆగిపోకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. దీనితో ఈ ఇరుజట్లకు ఒక్కోపాయింట్ దక్కింది. వర్షం కారణంగా సోమవారం దక్షిణాఫ్రికా, జింబాబ్వేమధ్య మ్యాచ్‌ఫలితం తేలలేదు. ఓవల్‌మైదానంలోజరిగిన ఈమ్యాచ్‌ను వర్షం కారణంగా అంపైర్లు రద్దుచేసారు. వర్షం కారణంగా తొమ్మిది ఓవర్లకు మ్యాచ్‌ను కుదించగా మొదట ఐదు వికెట్ల నష్టానికి జింబాబ్వే 80 పరుగులుచేసింది. 81 పరుగుల లక్ష్యంతో దక్షిణాఫ్రికాఛేదనకు దిగి మూడు ఓవర్ల తర్వా తమళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు.

# వాణిజ్యం

# గూగుల్‌పై మళ్లీ రూ.936 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్లేస్టోర్ విదివిధానాలకు సంబంధించి ఆధిపత్య పోరును దుర్వినియోగం చేసినందుకుగాను గూగుల్ సర్చింజన్ దిగ్గజంపై కాంపిటీషన్ కమిషన్ రూ.936.44కోట్ల జరిమానా విధించింది. గడచిన ఏడురోజుల వ్యవధిలోనే ఈ జరిమానా రెండోదిగా చెప్పవచ్చు. రెగ్యులేటర్ తన ప్లే స్టోర్‌లో థర్డ్‌పార్టీ బిల్లింగ్ చెల్లింపు ప్రాసెసింగ్ వ్యవస్థలకు యాక్సెస్ అందించడంతో పాటుఎనిమిది దిద్దుబాటుచర్యలను సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను 30 రోజులు గడువు కూడా ఇచ్చింది. ఆండ్రాయిడ్‌పర్యావరణ వ్యవస్థయొక్క బహుళ మార్కెట్లలో గూగుల్ ఆధిపత్య స్థానం ఇదేవిధంగా దుర్వినియోగం అయిందని సిసిఐ గత వారంలోనే గూగుల్‌పై 1337 కోట్ల రూపాయలు జరిమానా విధించిన సంగతి తెలిసిందే. మరి కొన్ని కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీటిపైనా జరిమానా తప్పదని అంచనా. స్మార్ట్ టివి విభాగానికి చెందినది ఒకటి కాగా మరోటి న్యూస్ రిఫరల్ సేవలకు సంబంధించనది కావడం విశేషం. తాజా ఉత్తర్వుల్లో సందేహాస్పద విధానం ప్రకారం యాప్ డెలవపర్లు అన్ని కస్టమర్ బిల్లింగ్‌లకోసం ప్రత్యేకంగా గూగుల్‌ప్లే బిల్లింగ్‌సిస్టమ్(జిపిబిఎస్) ఉపయోగించాల్సి ఉంటుంది. జిబిపిఎస్ వినిఓగించని యాప్ డెలవపర్లు గూగుల్‌ప్లే స్టోర్లలోతమ ఉత్పత్తులను అనుమతించరు. పెయిడ్ యాప్‌లు, యాప్‌లో కొను గోళ్ల కోసం జిబిపిఎస్ యొక్క తప్పనిసరి వినియోగంపై ఆధారపడిన




యాప్‌ల దెవలపర్లకోసం ప్లేస్టోర్‌కు యాక్సెస్ చేయడం యాప్ దెవలపర్లపై అసంబంధమైన షరతులువిధించడంవంటివి సిసిఐ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించడ మేనని పేర్కొంది. గూగుల్ తన యాప్‌స్టోర్‌లో చెల్లింపు ఆఫర్ ను మాత్రమే అనుమతించడం ద్వారా యాప్ ప్రొవైడర్లు వినియోగదారుల ఐచ్ఛికఎంపికను కూడా పరిమితం చేసింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపును సులభతరంచేసే పోటీ మొబైల్ వ్యాలెట్లు, యాప్‌లకు మార్కెట్ యాక్సెస్‌నునిరాకరిస్తోంది. గూగుల్ వసూలు చేసిన కమిషన్ రుసుముపై వచ్చిన ఆరోపణలపరంగా చూస్తే సిసిఐ ధరల నియంత్రణ లేదా ధరల నిర్ణయాధికార వ్యవస్థకాదని సరైన వైఖరి తీసుకుందని ధరలు తప్పనిసరిగా మార్కెట్‌శక్తులే నిర్ణ యించాల్సి ఉంటుందని యాంటీ ట్రస్ట్ రెగ్యులేటర్ ద్వారా ధరల నియంత్రణ అనేది పోటీ చట్టం యొక్క వ్యతిరేక భావజాలం అవుతుందన్నారు.

## దూసుకెళుతున్న పేపర్ స్టాక్స్

**ముంబై, అక్టోబరు 26:** ప్రముఖ ఇన్వెస్టర్ల సచిన్ బన్సల్ తాజాగా ఒక పేపర్ కంపెనీని తన పెట్టుబడి కోసం ఎంచుకున్నారు. వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్‌లిమిటెడ్ కంపెనీకి చెందిన 18 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. దీంతో కంపెఈనలో ఆయనకు 2.73శాతం వాటా ఉంది. బన్సల్‌కు జెకె పేపర్ కంపెనీలో కూడా పెట్టుబడులు ఉన్నాయి. సచిన్ బన్సల్ మొత్తం నాలుగు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టగా, ఆయన పోర్ట్ ఫోలియోలో ఇది రెండవ పేపర్ స్టాక్‌గా మారింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బన్సల్ వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ షేర్లను కొనుగోలు చేసినట్లు స్పష్టమవుతోంది. అయితే ఇవి ఒకేసారి బల్క్‌గా కొన్నారా లేక వివిధ



దఫాలుగా కొన్నారా అనే విషయం తెలియరాలేదు. ఈ స్టాక్ యేడాది గరిష్టం ధర రూ.653.20గా ఉండగా, యేడాది కనిష్టం ధర రూ.215గా ఉంది. గడచిన రెండు సంవత్సరాల్లో ఈ పేపర్ స్టాక్ ఏకంగా 350 శాతం పెరిగి అద్భుతమైన రాబడిని అందించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు రూ.124 నుంచి రూ.572 స్థాయికి చేరుకున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు 149 శాతం రాబడిని అందించాయి. ప్రస్తుతం షేర్ తన యేడాది గరిష్టాలకు చాలా సమీపంలోకి చేరకుంది. కంపె నీ మార్కెట్ విలువ రూ.3,768.42 కోట్లుగా ఉంది. 1955లో స్థాపించబడిన వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ కంపెనీ కోల్‌కతా కేంద్రంగా వ్యాపారం చేస్తోంది. కంపెనీ తయారీ యూనిట్ కర్ణాటకలో ఉంది. కంపెనీ భారతదేశంలోని ప్రింటింగ్, రైటింగ్, పబ్లిషింగ్, స్టేషనరీ, నోట్‌బుక్స్, ప్యాకేజింగ్ అనేక పరిశ్రమల అవసరాలను తీర్చుతోంది.

## పన్నురాయితీలతో భారీగా పెరిగిన చైనా ఆర్థికలోటు

**బీజింగ్, అక్టోబరు 26:** భారీ పన్ను రాయితీలు, నిరంతర హౌసింగ్ మార్కెట్ సంక్షోభంతో చైనా సర్కారు ఆదాయం గణనీయంగా పడిపోయింది. దీనితో చైనా అధికారులు ఈ ఏడాది వార్షిక అవసరాలను తీర్చడానికిసైతం చాలా ఇబ్బందులు పడినట్లు చెపతున్నారు. బడ్జెట్‌లోటు రికార్డు స్థాయిలో లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంది. అన్నిస్థాయిల ప్రభుత్వ బడ్జెట్‌లలో లోటు 7.16 లక్షల యువాన్లు అంటే 980 మిలియన్ బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ ఏడాది జనవరి సెప్టెంబరు కాలంలో 2.6 లక్షల కోట్ల యువాన్‌ల కొరతకంటే సుమారు మూడు రెట్లు ఉంటుందని అంచనా. మూడవ త్రైమాసికంలో ఆర్థికవృద్ధి 3.9శాతానికి పుంజుకుంది. సంవత్సరం ప్రారంభంలో షాంఘై, ఇతర నగరాల లాక్‌డౌన్ రెండోత్రైమాసికంలో




జిడిపిని దాదాపు తటస్థ స్థాయికి నెట్టివేసింది. రిటైల్ అమ్మకాలు బలహీనంఅయి నిరుద్యోగం పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచడం కూడా కొంతమేర స్తబ్దత నెలకొంది. 2008 ఆర్థిక మాంద్యం నుంచి హాంకాంగ్ స్టాక్స్ అత్యంత దారుణంగా ఇప్పుడు చైనా బెంచ్ మార్క్ హ్యాంగ్‌సెంగ్ సూచి సోమ వారం 6.4శాతం క్షీణిం చింది. 2008తో పోలిస్తే అతిపెద్ద రోజు వారి పతనం అని చెప్పాలి. 2009 ఏప్రిల్ నుంచి కనిష్టస్థాయి వద్ద ముగిసింది. చైనా యువాన్ తీవ్రంగా బలహీనపడింది. 14 ఏళ్ల కనిస్థానికి చేఉకుంది. ఆన్‌షోర్ మార్కెట్‌లో యుఎస్ డాలర్, ఆఫ్‌షోర్ మార్కెట్‌లో మరింత స్వేచ్ఛగా ముందుకుపోతోంది. కరెనీ 0.8శాతం పడిపోయింది.

న్నట్లు తెలిపారు.

## బిఎస్‌ఇలో ఎలక్ట్రానిక్ గోల్డ్ షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** బంగారం ట్రేడింగ్‌లో పారదర్శకతను తెరతీస్తూ దిగ్గజ స్టాక్ ఎక్ఛేంజీ బిఎస్ఇ ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్స్ (ఇజిఆర్) ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది. దీపావళి సందర్భంగా నిర్వహించిన ముహూరత్ ట్రేడింగ్ ద్వారా 995, 999 స్వచ్ఛత పేరుతో రెండు ప్రొడక్టులను ప్రారంభించింది. వీటిని ఒక గ్రాము పరిమాణంతో ప్రారంభించడంతో పాటు 10 గ్రాములు, 100 గ్రాములలోనూ డెలివరీలకు వీలు కల్పించింది. ఇజిఆర్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి గత నెలలో బిఎస్ఇకి తుది అనుమతి లభించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలో సూచనప్రాయ అనుమతి లభించాక సభ్యులు ట్రేడింగ్ చేసేందుకు వీలుగా బిఎస్ఇ పరీక్షార్థం పలుమార్లు మాక్ ట్రేడింగ్‌ను నిర్వహించింది. కాగా ఇజిఆర్‌లో వ్యక్తిగత ఇన్వెస్టర్లతోపాటు బులియన్ ట్రేడర్లు, వాణిజ్య క్లయింట్లు తదితర సంస్థలు కూడా ట్రేడింగ్‌ను చేపట్టేందుకు వీలుంటుంది. దిగమతిదారులు,బ్యాంకులు, రిఫైనరీలు, ఆభరణ తయారీదారులు, రిటైలర్లు, ఈ



ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీంతో స్పాట్ ధరల్లో మరింత పారదర్శకత వస్తుందని బులియన్ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## స్టాక్ మార్కెట్లకు సెలవు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం సెలవు. బలిప్రతిపాద సందర్భంగా బిఎస్ఇ, ఎన్ఎస్ఇ మార్కెట్లు పనిచేయవు. బులియన్ సహా హోల్‌సేల్ కమోడిటీ మార్కెట్లు కూడా పనిచేయవు. ఫారెక్స్, కమోడిటీ ఫ్యూచర్స్ మార్కెట్లలో కూడా ఎలాంటి ట్రేడింగ్ కార్యకలాపాలు ఉండవు. బలి ప్రతిపాదను బలిపాద్యమి, పాద్వ, విరప్రతిపాద లేదా ద్యుతప్రతిపాద అని కూడా పిలుస్తారు. దీపావళికి నాలుగు రోజుల తర్వాత వచ్చే ఈ పండుగను దైత్య రాజు బలి చక్రవర్తి భూమిపైకి వచ్చే రోజుగా భావిస్తారు. కాగా అక్టోబరున సెన్సెక్స్ 287.70 పాయింట్లు క్షీణించి 59,544పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 74.50 పాయింట్లు పడిపోయి 17,656 పాయింట్ల వద్ద నిలిచిన విషయం విదితమే.



## రూ.500 కోట్లతో ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ

**ముంబయి, అక్టోబరు 26:** ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు రూ.500 కోట్ల ఐపిఒను తేవడానికి సెబి ముందుకు దరఖాస్తుచేసింది. ఐపిఒ ముందస్తు ప్లేస్‌మెంట్ రౌండ్‌లో సంస్థ రూ.100 కోట్ల వరకూ సెక్యూరిటీలను ఆఫర్ చేస్తోంది. కాగా ఈ ఐపిఒ ద్వారా రూ.500 కోట్ల నిధుల ను సమీకరించేందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసింది. కాశీ ప్రధానకేంద్రంగా ఉన్న స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ




మొత్తం ఆదాయం కంపెనీ రుణదాతలకు వెళుతుందని డిఆర్‌హెచ్‌పిలో వెల్లడించింది. సెక్యూరిటీల 100 కోట్లతో తాజా ఇష్యూ పరిమాణం కొంతమేర తగ్గవచ్చని అంచనా. ఎస్ఎఫ్‌బి ఈనెల 21న సెబీకి దరఖాస్తుచేసింది. ఐపిఒను ప్రారంభించేందుకు మార్కెట్‌ల వాచ్‌డాగ్ ఆమోదాన్ని సూచించేవిధంగా పరిశీలన లేఖను కూడా పొందింది. బ్యాంకింగ్‌రంగంలో చిన్న బ్యాంకులకు అనుమతులిచ్చిన ఆర్‌బిఐ పరిధిలోనే ఈ యుఎస్ఎఫ్‌బి పనిచేస్తుంది. బ్యాంకింగ్ నియమనిబంధనలన్నీ ఈ సంస్థకు కూడా అన్వయింపచేయబడతాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## తగ్గిన పసిడి, పెరిగిన వెండి ధరలు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయంగా బంగారం, వెండి ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. ఇక దీపావళి పండుగ సీజన్లనో పరుగులు పెట్టిన బంగారం ధర, తాజాగా తగ్గుముఖం పట్టింది. వెండి మాత్రం స్వల్పంగా పెరిగింది. బుధవారం 10 గ్రాముల బంగారంపై రూ.160 నుంచి రూ.180 వరకు దిగి వచ్చింది. ఇక వెండి మాత్రం కిలోపై రూ.300 వరకు పెరిగింది. అయితే ఈ ధరలు దేశంలోని ప్రధాన నగరాల్లో కొంత మార్పులు ఉండవచ్చు. ఎందుకంటే రాష్ట్రాల జిఎస్‌టిని బట్టి ధరల్లో స్వల్ప తేడా ఉంటుంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.151,720గా నమోద్దైంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,850, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,110గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాములధర రూ.47,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,310 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లధర రూ.46,900లుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.51,160 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110 లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.63,500లుగా, ముంబైలో రూ.58వేలు, కోల్‌కతాలో రూ.58వేలు, బెంగళూరులో రూ.58వేలు, హైదరాబాద్‌లో 63,500 రూపాయలుగా, విజయవాడలో 63,500 రూపాయలుగా, విశాఖపట్నంలో రూ.63,500లుగా నమోద్దైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.